Pubilshed from Tirupathi
PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




| తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 | సంచిక : 304 | బుధవారం | జూలై 22, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 01 | Issue No : 304 | Wednesday | 22 JULY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## కెనడా ఉత్పత్తులపై 50శాతం సుంకాలు

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్**

వాషింగ్టన్ : కెనడా ఉత్పత్తులపై 50శాతం సుంకాలు విధించే ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంతకం చేశారు. ఈ సుంకాలు నెలరోజుల్లో అమల్లోకి వస్తాయని, వీటి పరిధిలోకి వైన్, హాకీస్టిక్స్, సిమెంట్ వంటి ఉత్పత్తులు వస్తాయని వైట్ హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది. అమెరికా మద్యం, వాహనాలు, పాల ఉత్పత్తులపై కెనడా ప్రభుత్వం వివక్ష?పూరిత వైఖరిని అవలంబిస్తోందని మండిపడింది. 2025 నుండి అధ్యక్ష?్నడు ట్రంప్ విధించిన విస్తృతమైన సుంకాలకు ప్రతిచర్యగా చర్యలు చేపట్టిన రెండు దేశాల్లో (చైనా) కెనడా ఒకటని వైట్ హౌస్ పేర్కొంది.

- మిగతా 2లో..

## ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు నాంది

- ఏపీ ఈడీబీతో యూఏఈ అవగాహనా ఒప్పందం
- ఫుడ్ ప్రాసెసింగ్ లో యూఏఈ పెట్టుబడులకు మార్గం సుగమం
- వాణిజ్యం, ఎగుమతులు, పెట్టుబడులకు యూఏఈ క్లస్టర్ సహకారం
- తొలి పెట్టుబడిగా చిత్తూరులో యూఏఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్
- రూ.100 కోట్లతో పెట్టుబడితో ముందుకు వచ్చిన ఫ్లోర్ మాస్టర్స్ ఇంటర్నేషనల్
- సీఎం చంద్రబాబు, యూఏఈ మంత్రి అబ్దుల్లాబిన్ తౌక్ అల్ మర్రీ సమక్షంలో ఎంఓయూ

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ఈ ఏడాది దావోస్ లోని ప్రపంచ ఆర్థిక సదస్సులో కుదుర్చుకున్న మరో ఒప్పందం ఇవాళ సాకారమైంది. యూఏఈ ఫుడ్ క్లస్టర్ ద్వారా ఏపీలోని ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఎగుమతులు, వాణిజ్యం, పెట్టుబడులను పెట్టేలా ఏపీ ఈడీబీ-యూఏఈకి చెందిన ఫుడ్ క్లస్టర్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈమేరకు రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు, యూఏఈ ఆర్థిక, పర్యాటక విభాగం మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకున్నారు. ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్ ద్వారా పెద్ద ఎత్తున ఉద్యాన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతులు, విదేశీ వాణిజ్యం సహా యూఏఈకి చెందిన సంస్థలు పెట్టుబడులు పెట్టేలా ఈ ఒప్పందం కుదిరింది.

2 లో..





## రాహుల్ గాంధీ మాట మార్చారు

- కేంద్రమంత్రి జితేంద్ర సింగ్
- నీట్‌పై చర్చ విషయంలో రాహుల్ గాంధీ మాట మార్చారని కేంద్రం ఆరోపణ
- ప్రధాని నివాసం సమీపంలో కాంగ్రెస్ నిరసన.. పాల్గొన్న రాహుల్, ప్రియాంక
- ధర్నా వద్దకు వెళ్లి రాహుల్‌తో మాట్లాడిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్
- మంత్రుల రాజీనామాకు కాంగ్రెస్ డిమాండ్.. చర్చలు విఫలమయ్యాయని ప్రకటన

- మిగతా 2లో..

## సిక్కింలో ఘోర ప్రమాదం..

**సొరంగంలో చిక్కుకొని 8 మంది మృతి**

- నిర్మాణంలో ఉన్న సొరంగంపై విరిగిపడిన కొండచరియలు
- తీస్తా స్టేజ్-6 జలవిద్యుత్ ప్రాజెక్టులో భాగంగా సొరంగ నిర్మాణం
- సొరంగంలో ఇంకా 18 మందికిపైగా చిక్కుకున్నట్లు అనుమానం
- మీథేన్ వాయువు లీక్‌తో సహాయక చర్యలకు ఆటంకం
- ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాల సహాయక చర్యలు

సిక్కిం : సిక్కింలో నిర్మాణంలో ఉన్న జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగంలో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. కొండచరియలు విరిగిపడటంతో సొరంగం కూలిపోయి, మీథేన్ వాయువు లీకైంది. ఈ ఘటనలో ఇప్పటివరకు ఎనిమిది మంది మృతి చెందారు.



12 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. మరో 18 మందికిపైగా సొరంగంలో చిక్కుకుపోయినట్లు అధికారులు భావిస్తున్నారు. వారిని రక్షించేందుకు సహాయక బృందాలు శ్రమిస్తున్నాయి. దక్షిణ సిక్కింలోని సమర్‌డుంగ్‌లో తీస్తా స్టేజ్-6 జలవిద్యుత్ ప్రాజెక్టులో భాగంగా పటేల్ ఇంజినీరింగ్ సంస్థ ఈ సొరంగాన్ని నిర్మిస్తోంది. మీథేన్ వాయువు లీక్ వల్ల సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. వాయువు మోతాదు ఎక్కువగా ఉండటంతో చిక్కుకుపోయిన కార్మికులు ఉన్న ప్రాంతానికి

2 పేజీలో..



## గల్లా మాధవి ఏ దావా వేసినా ఎదుర్కొంటా

- అంబటి రాంబాబు
- గుంటూరులో మహిళపై దాడి చేసిన ఘటనపై తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానన్న అంబటి
- ఈ ఘటనను గల్లా మాధవి సెటిల్‌మెంట్ చేయడానికి యత్నించారని ఆరోపణ
- ఘటన జరిగిన వెంటనే పోలీసులు కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్న

ప్రజాభూమి ప్రతినిధి, గుంటూరు : గుంటూరులో మహిళను వివస్త్రను చేసి దాడి చేసిన ఘటనపై ఎమ్మెల్యే గల్లా మాధవిపై తాను చేసిన ఆరోపణలకు పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నానని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాధవి స్వయంగా ఈ వ్యవహారాన్ని సెటిల్‌మెంట్ చేయడానికి ప్రయత్నించారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై పరువునష్టం దావా వేస్తానని చెబుతున్న సోదరి మాధవికి, నిరభ్యంతరంగా దావా వేసుకోవచ్చని తాను సవాల్ విసురుతున్నానని, ఎలాంటి న్యాయపరమైన దావానైనా ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తేల్చిచెప్పారు.

2 పేజీలో..

## ముడి పొగాకుపై జీఎస్టీ 40 శాతం నుంచి 28 శాతానికి తగ్గించాలి

- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర మంత్రులు, ఎంపీల వినతి



న్యూఢిల్లీ: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, సహచర మంత్రులు, ఎంపీలతో కలసి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ని పార్లమెంట్ లో కలిసి ముడి పొగాకు

2 పేజీలో..


## 2021 నాటికే పూర్తి కావాల్సిన పోలవరాన్ని వైసీపీ నాశనం చేసింది

- నిమ్మల రామానాయుడు
- వైసీపీ పాలనలో పోలవరం ప్రాజెక్టు తీవ్రంగా నష్టపోయిందన్న నిమ్మల
- నిర్వాసితులను కూడా గత ప్రభుత్వం మోసం చేసిందని విమర్శ
- ఇప్పుడిప్పుడే రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు బాగుపడుతున్నాయని వ్యాఖ్య

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : 2019లో తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేదని... కానీ గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంస పాలన వల్ల ప్రాజెక్టు తీవ్రంగా నష్టపోయిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పుడిప్పుడే రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు గాడిన పడుతున్నాయని పేర్కొన్నారు. సచివాలయంలో జలవనరుల శాఖపై ఈరోజు ఆయన శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కీలకమైన ప్రాజెక్టులు, వాటి తాజా స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు వెల్లడించారు. 2014-19 మధ్యకాలంలో పోలవరం పనులు వేగంగా జరిగి 72 శాతం మేర పూర్తయ్యాయని, అయితే జగన్ 'ఒక్క ఛాన్స్' అంటూ వచ్చి రివర్స్ టెండరింగ్ పేరుతో తీవ్ర నష్టం చేశారని విమర్శించారు.

2 పేజీలో..






## పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఎఫ్‌సీఎన్ఆర్ డిపాజిట్లకు బ్రేక్

**ఆర్‌బీఐ ప్రోత్సాహకాలు ఉన్నా ఆశించిన మేర నిధుల సమీకరణ లేదు**

న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో మళ్లీ పెరుగుతున్న ఉద్రిక్తతలు భారత్ బ్యాంకుల్లోని విదేశీ కరెన్సీ నాన్-రెసిడెంట్ (ఎఫ్‌సీఎన్ఆర్-బి) డిపాజిట్ల సమీకరణపై ప్రభావం చూపుతున్నాయి. విదేశీ మూలధనాన్ని ఆకర్షించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) పలు ప్రోత్సాహకాలు ప్రకటించినప్పటికీ, పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ఆశించిన స్థాయిలో నిధులు సమకూరడం లేదు. డిపాజిట్లను పెంచేందుకు ఉద్దేశించిన లివరేజ్ పథకం అమలులో జాప్యం కూడా ఈ మందగమనానికి కారణమైందని బ్యాంకింగ్ వర్గాలు పేర్కొంటున్నాయి. పశ్చిమాసియా దేశాల్లో పనిచేస్తున్న ప్రవాస భారతీయులు అక్కడ నెలకొన్న భౌగోళిక-రాజకీయ అనిశ్చితి కారణంగా దీర్ఘకాలిక డిపాజిట్లపై నిర్ణయాలు వాయిదా వేస్తున్నారు. అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు, దాడులు, ఉద్యోగ భద్రతపై నెలకొన్న సందిగ్ధత కారణంగా ఎఫ్‌సీఎన్ఆర్ (బి) వంటి దీర్ఘకాలిక డిపాజిట్లలో పెట్టుబడులు పెట్టేందుకు వెనుకంజ వేస్తున్నారు.

2 లో



## విలీనం'పై శివసేన (యుబిటి) పిటిషన్ విచారణకు సుప్రీంకోర్టు ఆమోదం

న్యూఢిల్లీ : ఎంపిల 'ఏకపక్ష? విలీనానికి' స్పీకర్ ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ శివసేన (యుబిటి) దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణకు సుప్రీంకోర్టు మంగళవారం అంగీకరించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఎదుట శివసేన (యుబిటి) తరపున హాజరైన సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్ మౌఖికంగా వాదనలు వినిపించారు. ఎంపిలు మాతో లేనందున పార్లమెంటులో తమ రాజకీయ పార్టీ కార్యకలాపాలు నిలిచిపోయాయని, వేరే పార్టీతో విలీనాన్ని స్పీకర్ గుర్తించారని అన్నారు. ఇది పార్లమెంట్ సమావేశాల కోసం ఉద్దేశించినదని అన్నారు. దేశవ్యాప్తంగా ఇటువంటి విలీనాలు జరుగుతున్నాయని అన్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టం నుండి ఎమ్మెల్యేల భావప్రకటనా స్వేచ్ఛను, పార్టీ అంతర్గత అసమ్మతిని కాపాడటానికి ఉద్దేశించిన విలీనం అనే సాధనం, ఇప్పుడు బేరసారాలకు ఒక ముసుగుగా మారిపోయిందని అన్నారు. ఏ విలీనమైన రాజకీయ పార్టీ స్థాయిలో జరగాలి కానీ, ఎమ్మెల్యేల పార్టీ స్థాయిలో కాదనే నిబంధనను ఎమ్మెల్యేలు పక్కనపెట్టారని అన్నారు.

2 పేజీలో..

# ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు నాంది

## సంపాదకీయం

## ఉరుముతున్న యుద్ధమేఘాలు !

పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు మళ్లీ కమ్ముకోవడంతో ప్రపంచదేశాలు దిక్కుతోచని స్థితికి చేరాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కూడా మళ్లీ తీవ్రస్థాయికి చేరింది. నియంతల కారణంగా ప్రపంచానికి శాంతి లేకుండా పోతోంది. వాళ్లు,వాళ్లు కొట్టుకు చస్తున్నా ఫర్వాలేదు..ఇందులో మిగతా దేశాలు తల్లడిల్లి పోతున్నాయి. ముఖ్యంగా అమెరికా మళ్లీ ఇరాన్‌పై భీకరదాడులుకు దిగుతోంది. ట్రంప్‌ను అంతమొందిస్తాం అంటూ ఇరాన్‌లో పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. అలాగే ప్రపంచంలోని అమెరికన్లు జాగ్రత్తగా ఉండాలంటూ అమెరికా ప్రజలకు హెచ్చరికలు చేసింది. ఈ క్రమంలో యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చనుందన్న సంకేతాలు వస్తున్నాయి. దీంతో చమురు సమస్యలు మళ్లీ మొదటికి అన్నట్లుగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇరాన్‌ను సర్వనాశనం చేసే వరకు వదలనని ట్రంప్ భీష్మించుకున్నారు. ఇప్పుడు ఇజ్రాయిల్ వెనక్కి తగ్గగా అమెరికానే యుద్ధాన్ని ఎగదోస్తోంది. మరోవైపు అమెరికా భూతల దాడికి దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇరాన్ హెచ్చరించింది. అమెరికా-ఇరాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ వేడెక్కింది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశం ప్రస్తుతం అమెరికాతో పూర్తి స్థాయి యుద్ధం చేస్తోందని ప్రకటించారు. ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేసినా గట్టిగా బదులిస్తామని స్పష్టం చేసింది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి మాట్లాడుతూ అమెరికాతో కుదిరిన అవగాహన ఒప్పందం స్పష్టంగా ఉంది. అందులో ఎలాంటి సందిగ్ధత లేదు. ఒప్పందం చిన్నదే అయినా మొత్తం 14 క్లాజ్‌లు ఉన్నాయి. హర్మూజ్ జలసంధి భవిష్యత్ నిర్వహణ బాధ్యత ఇరాన్‌కే చెందుతుంది. ఈ అంశాన్ని ఒమన్‌తో పాటు ప్రాంతీయ దేశాలతో చర్చిస్తూ ముందుకు తీసుకెళ్తాం. ఒప్పందంలోని నిబంధనలు స్పష్టంగా ఉన్నందున, వాటిని ఉల్లంఘించడానికి అమెరికాకు ఎలాంటి అవకాశం లేదని తెలిపారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై సైనిక చర్యలు విస్తరించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునే సైనిక సామర్థ్యం అమెరికాకు ఉన్నప్పటికీ.. దాన్ని ఎక్కువ రోజులు అధీనంలో ఉంచుకోవడం అంత సులభం కాదని భద్రతా నిపుణులు చెబుతున్నారు. ఒక వేళ ఆక్రమణకు దిగితే ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. బుషెహర్ ప్రావిన్స్ తీరానికి 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖర్గ్ ద్వీపం ఇరాన్ చమురు ఎగుమతులకు ప్రధాన కేంద్రం. ఫిబ్రవరి 28న మొదలైన యుద్ధం దాదాపు ఐదు నెలలు కావస్తోంది. అయినా అగ్గి చల్లారడం లేదు. ఒప్పందం చేసుకున్న తరవాత కూడా ట్రంప్ మళ్లీమళ్లీ దాడులకు తెగిస్తున్నారు. తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునే వరకు ఆ దేశంతో శాంతి ఒప్పందం కుదరదని ఆయన తెలిపారు. బాంబు దాడి కంటే దిగ్బంధనమే ఎక్కువ ప్రభావవంతంగా ఉంది. వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండబోతోంది. వారు రాజీ పడాలనుకుంటున్నారు. నేను దిగ్బంధనాన్ని కొనసాగించడం వారికి ఇష్టం లేదు. ఎత్తివేయడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే వారు అణ్వాయుధాన్ని కలిగి ఉండడానికి వీల్లేదు' అని ట్రంప్ గతంలోనే స్పష్టం చేశారు.శాంతి ఒప్పందానికి చిల్లు పెట్టారని, ట్రంప్ చేస్తున్న బెదిరింపులపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది అమెరికా మోసపూరిత ప్రణాళిక ఓడిపోతుందని, దిగ్బంధనం ద్వారా దేశంలో అంతర్గత కలహాలను సృష్టించాలనే ట్రంప్ ప్రణాళిక ఎన్నటికీ సఫలం కాదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. ఏదేమైనా అమెరికా-ఇరాన్ మధ్య ప్రస్తుతానికి చర్చలు జరగడం లేదు. ఇకపై మంచివాడిగా ఉండను అని గతంలో ట్రంప్ చేసిన హెచ్చరికలు తాజా పరిస్థితికి అద్దం పడుతున్నాయి. అమెరికా-
ఇరాన్ మధ్య ఉన్న సున్నితమైన కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచదేశాలు కూడా పెద్దగా స్పందించడం లేదు. ఏ దేశం కూడా ఈ సుదీర్ఘ యుద్ధానికి అడ్డుపడడం లేదు. ఇరాన్ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ట్రంప్ భావిస్తున్నారు.
అయితే ఇరాన్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. తాడోపేడో తేల్చుకునేదాకా వదిలేది లేదని హెచ్చరికలు చేస్తోంది. అలాగే అమెరికా స్థావరాలపై భీకర దాడులు చేస్తోంది. ఈక్రమంలో ఈ యుద్ధం ఇప్పట్లో ముస్తుందని అనుకోవడానికి లేదు. ప్రపంచదేశాలు ఏకమైతే తప్ప యుద్ధ పరిస్థితులను అదుపు చేయడం అసాధ్యంగా కనిపిస్తోంది.



ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుపై ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబుతో యూఏఈ ప్రతినిధుల బృందం చర్చలు జరిపింది. ఈ ఏడాది జనవరిలో దావోస్ పర్యటనలో ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు సంబంధించి యూఏఈ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఆహారశుద్ధి రంగంలో ఏపీలో వ్యాల్యూ చైన్ ఏర్పాటు చేయాలని యూఏఈ నిర్ణయించింది. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం- యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటు చేస్తూ ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. మామిడి, అరటి, కోకో లాంటి వివిధ ఉద్యాన ఉత్పత్తులకు సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, విలువ జోడించిన ఉత్పత్తుల ఎగుమతులు, వాణిజ్యం లాంటి అంశాల్లో ఈ ఎంఓయూ సహకరించనుంది. ఈ ఒప్పందంలో తొలి అడుగుగా యూఏఈకి చెందిన ఫ్లోర్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ సంస్థ ఏపీలోని చిత్తూరులో రూ.100 కోట్లను పెట్టుబడిగా పెట్టేందుకు ముందుకు వచ్చింది. చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్న ఈ సంస్థ ప్రపంచ శ్రేణి ఉత్పత్తులను తయారు చేయనుంది. దుబాయ్, యూఏఈ కేంద్రంగా పనిచేస్తున్న ఫ్లోర్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ సంస్థ దాదాపు 25 దేశాలకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. ఏపీలో ఏర్పాటు చేయనున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నుంచి కూడా అంతర్జాతీయ మార్కెట్లకు ఉత్పత్తులను ఎగుమతి చేయనుంది.

**క్వాంటం స్పీడ్ తో అవకాశాలు అందుకోండి :** దావోస్ లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనపరిచిన యూఏఈ ఆరు నెలల్లోగా వాటిని సాకారం చేసే దిశగా ముందుకు వచ్చిందని సీఎం చంద్రబాబు అన్నారు. యూఏఈ ఫుడ్ క్లస్టర్ ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఎగుమతులు, వాణిజ్యం, పెట్టుబడులకు ఏపీ వేదిక కావటం సంతోషదాయకమని సీఎం వ్యాఖ్యానించారు. ఉద్యాన, ఆక్వా, ఐటీ రంగాల్లో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలోని వైవిధ్యమైన వాతావరణ పరిస్థితుల కారణంగా ఏడాది పొడవునా వివిధ రకాల ఉద్యాన ఉత్పత్తులు సాగు చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్ర స్థూల ఆదాయంలో 30 శాతం మేర ఉద్యాన, వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా వస్తోందని చెప్పారు. రూ. 1 లక్ష కోట్ల ప్రభుత్వం, ప్రైవేటు పెట్టుబడితో రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మారుస్తున్నామని తెలిపారు. రిలయన్స్ సంస్థ భాగస్వామ్యంతో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్-xూాను కూడా ఏర్పాటు చేయనున్నట్టు సీఎం వివరించారు. 200కు పైగా ఉద్యాన క్లస్టర్లతో అక్వా మిర్చి, పామాయిల్, కోకో, కాఫీ తదితర పంటల్లో ఏపీ ఎగుమతులు చేస్తోందని సీఎం యూఏఈ ప్రతినిధి బృందానికి వివరించారు. కృష్ణా-గోదావరి డెల్టాలో నిరంతర నీటి సరఫరా కారణంగా వ్యవసాయ ఉత్పత్తి సాధించగలుగుతున్నామని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఏపీకి ఓ విధానంగా మారిపోయిందని తెలిపారు. ప్రగతిశీల విధానాల వల్ల దేశంలోని పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వచ్చాయన్నారు. పోర్టులు, రైల్వే, రోడ్డు వ్యవస్థతో ఏపీ లాజిస్టిక్స్ కేంద్రంగా మారిందని అన్నారు. ఆగస్టు 1 తేదీ నుంచి ఏపీలో మరో అంతర్జాతీయ విమానాశ్రయం ఏపీలో అందుబాటులోకి వస్తోందని వివరించారు. విస్తృతమైన వనరులతో వివిధ రంగాల్లో విస్తృత వ్యాపార అవకాశాలను అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి యూఏఈ బృందానికి తెలిపారు. క్వాంటం స్పీడ్ తో అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు. పర్యావరణ అనుకూలంగా నిర్మిస్తున్న అమరావతిని మరో నివాసంగా మార్చుకోవాలని యూఏఈ ప్రతినిధులను సీఎం కోరారు.

**ఏపీ-యూఏఈ మధ్య ఫుడ్ కారిడార్ :** కృష్ణా-గోదావరి లాంటి నదులున్న ఆంధ్రప్రదేశ్ లో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని యూఏఈ ఎకానమీ, టూరిజం విభాగం మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విజనరీ నేత సీఎం చంద్రబాబు నాయుడు అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. భారత్- యూఏఈ వాణిజ్య బంధంలో భాగంగా ఏపీలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేలా పని చేస్తున్నామని తెలిపారు. ఏపీలోని రొయ్యలు, అరటి లాంటి ఉద్యాన ఉత్పత్తులు వాణిజ్యంలో కీలకంగా ఉన్నాయని అన్నారు. ఏపీలో ఫుడ్ పార్క్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్, కోల్డ్ చైన్ సహా వివిధ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నట్టు తెలిపారు. సీఎం చంద్రబాబు వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ 21 రోజుల్లోనే అనుమతులు ఇస్తూ వాణిజ్యాన్ని, పరిశ్రమల్ని ప్రోత్సహించటం సంతోషదాయకమని ఆయన ప్రశంసించారు. అమరావతి నుంచి న్యూయార్క్ మార్కెట్ వరకూ కు డెయిరీ, పౌల్ట్రీ, సీఫుడ్ , పప్పు దినుసులు తదితర రంగాల్లో ఎగుమతులపై దృష్టి పెడతామని అన్నారు. కృష్ణపట్నం, కాకినాడ నుంచి యూఏఈకి షిప్పింగ్ రూట్లోనూ వాణిజ్యం మరింత పెరిగేందుకు సహకరిస్తామని యూఏఈ మంత్రి తెలిపారు. ఏపీ-యూఏఈల మధ్య బంధం మరింత వేగంగా బలోపేతం కావాలని ఆకాంక్షిస్తున్నట్టు అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ స్పష్టం చేశారు. ఈ అవగాహనా ఒప్పందం కార్యక్రమంలో యూఏఈకి ఫుడ్ క్లస్టర్ చైర్మన్ సలేహ్, యూఏఈ సహాయ కార్యదర్శి మారియా అల్ ఖాసిమ్, స్పెషల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనూషా అల్ మర్జూఖీ, యూఏఈ ఎంబసీ నుంచి అహ్మద్ అల్ జ్నేబీ, ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సీఎస్ సాయి ప్రసాద్ , పరిశ్రమలు, ఈడీబీ, ఆర్థికశాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ముడి పొగాకుపై జీఎస్టీ 40 శాతం నుంచి 28 శాతానికి తగ్గించాలి

మొదటి పేజీ తరువాయి

(సూచీ 2401)పై ప్రస్తుతం అమలులో ఉన్న 40 శాతం జీఎస్టీని 28 శాతానికి తగ్గించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి, రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ముడి పొగాకు (సూచీ 2401)కు సంబంధించిన అంశమని, తయారైన పొగాకు ఉత్పత్తులకు దీనికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. జీఎస్టీ పెంపు కారణంగా రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న ఖీజఎ పొగాకు విలువపై తీవ్ర ప్రభావం పడుతున్న నేపథ్యంలో, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జీఎస్టీని 40 శాతం నుంచి 28 శాతానికి తగ్గించాలని కోరారు. ఈ నిర్ణయం ద్వారా పొగాకు రైతులు, డీలర్లు, ఎగుమతిదారులకు ఉపశమనం లభించడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లో భారత పొగాకు ఎగుమతుల పోటీతత్వం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన తగిన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు, ఎంపీలు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. ఈ కీలక సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస రాజు, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురంధేశ్వరి, లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, బస్తీపాటి నాగరాజు, బీద మస్తానీ రావు, తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఎఫ్‌సీఎన్‌ఆర్ డిపాజిట్లకు బ్రేక్

లాక్-ఇన్ వ్యవధి ఉండే ఎఫ్‌సీఎన్‌ఆర్ (బి) డిపాజిట్ల కంటే, అవసరమైనప్పుడు ఉపసంహరించుకునే వీలున్న సాధారణ ఫిక్స్‌డ్ డిపాజిట్లకే ఎన్‌ఆర్‌ఐలు మొగ్గు చూపుతున్నట్లు బ్యాంకింగ్ వర్గాలు చెబుతున్నాయి.నిధులను ఆకర్షించేందుకు బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచినప్పటికీ, విదేశీ శాఖల్లో తగిన మూలధనం లేకపోవడంతో ప్రభుత్వ రంగ బ్యాంకులు వినియోగదారులకు లివరేజ్ సదుపాయాన్ని పూర్తిస్థాయిలో అందించలేకపోతున్నాయి. మరోవైపు విదేశాల్లో నిధుల సమీకరణ వ్యయం కూడా పెరగడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. కొన్ని బ్యాంకులు మాత్రమే డాలర్ బాండ్ల ద్వారా నిధులను సమీకరించగా, మరికొన్ని బ్యాంకులు తమ ప్రణాళికలను వాయిదా వేసి చర్చల దశలోనే కొనసాగుతున్నాయి. అయితే నిధుల సమీకరణపై బ్యాంకర్లు ఆశావహంగా ఉన్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు కేంద్ర ఆర్థికమంత్రి, ఆర్‌బీఐ ఉన్నతాధికారులు బ్యాంకుల ప్రతినిధులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. సెప్టెంబరు 30తో ముగియనున్న గడువులోపు డిపాజిట్ల సమీకరణ గణనీయంగా పుంజుకుంటుందని వారు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.




2013లో అమలు చేసిన ఇదే తరహా పథకంలో కూడా చివరి నెలలోనే అత్యధిక నిధులు సమకూరిన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు.

## కెనడా ఉత్పత్తులపై 50శాతం సుంకాలు



కెనడాను అమెరికా "51వ రాష్ట్రం"గా విలీనం చేయాలన్న ట్రంప్ పదేపదే ఇస్తున్న హెచ్చరికలకు నిరసనగా, కెనడియన్ ప్రావిన్సులు అమెరికా మద్యం కొనుగోళ్లను నిలిపివేయడాన్ని కూడా ట్రంప్ లక్ష్యంగా చేసుకున్నారు. కెనడా, అమెరికా మద్యం ఉత్పత్తులను తమ దుకాణాల నుండి తొలగించిందని, యూరోపియన్ యూనియన్ నుండి వచ్చే పాల ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్‌ను కల్పించిందని అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్ ఆరోపించారు. తమ ఉత్పత్తులను అమెరికాకు తరలిస్తున్న కంపెనీల నుండి కెనడాకు వెళ్లే వాహనాల ఎగుమతులపై పరిమితి విధించిందని అన్నారు. కెనడా ప్రతీకార చర్యలకు, వివక్ష?కు ఆ దేశాన్ని జవాబుదారీగా ఉంచడమే ఈ సుంకాల లక్ష్యమని ఆయన ప్రకటించారు.ఈ ఏడాది పలు దేశాలపై ట్రంప్ విధించిన సుంకాలను సుప్రీంకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. దీంతో ఈ కొత్త సుంకాలను విధించేందుకు ఇప్పటివరకు అమలు చేయని టారిఫ్ చట్టం, 1930లోని సెక్ష?న్ 383ను ఎంచుకున్నారు. దీంతో ముఖ్యంగా అమెరికా-మెక్సికో-కెనడా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (యుఎస్‌ఎంసిఎ) పరిధిలోకి వచ్చే ఉత్పత్తులపై ప్రభావం చూపుతాయి. గతంలో ట్రంప్ అమెరికా వాణిజ్య భాగస్వామ్యులపై సుంకాలు విధించినప్పటికీ, యుఎస్‌ఎంసిఎ కింద ఆయా దేశాల వస్తువులకు మినహాయింపు ఉండేది. టారిఫ్‌లను విధించడానికి 'సెక్షన్ 338'ను ఉపయోగించడం ఇదే మొదటిసారని లిబర్టేరియన్ సంస్థ 'కాటో ఇన్‌స్టిట్యూట్'కు చెందిన స్కాట్ లిన్సికోమ్ మీడియాకు తెలిపారు. చట్టపరంగా అందుబాటులో ఉన్న ఏ చట్టాన్నైనా సరే, అవసరమైతే దుర్వినియోగం చేయడానికి కూడా వెనుకాడనని ట్రంప్ నిరూపించుకున్నారని అన్నారు.

**అమెరికాతో చర్చలకు సిద్ధం : కెనడా ప్రధాని**

అమెరికాతో చర్చలను వేగవంతం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని కెనడా ప్రధాని కార్నీ తెలిపారు. వివాదాలను పరిష్కరించుకోవడానికి, యుఎస్‌ఎంసిఎని ఆధునీకరించడానికి పలు ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. యుఎన్‌ఎంసిఎ ఒప్పందాన్ని ప్రత్యక్ష?ంగా ఉల్లంఘిస్తూ అమెరికా చేపడుతున్న ఏకపక్ష? వాణిజ్య చర్యల్లో ఇది ఒకటని అన్నారు. కెనడా, తమ హక్కు మేరకు, కేవలం ఆ చర్యలకు ప్రతిస్పందనగానే చర్యలు తీసుకుందని అన్నారు.ఈ ప్రకటనతో కొన్ని వ్యాపార సంస్థల్లో ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## విలీనం'పై శివసేన (యుబిటి) పిటిషన్ విచారణకు సుప్రీంకోర్టు ఆమోదం

అసలు రాజకీయ పార్టీలో విలీనం
కాకుండా ఆరుగురు ఎంపిలు ఏకపక్ష?ంగా విలీనం కావాలని నిర్ణయించుకున్నారు. "మేము ప్రత్యర్థి పార్టీలో విలీనమయ్యాము" అని ప్రకటించారని, ఎవరిపై అయితే పోటీ చేశారో ..
అదే పార్టీలో చేరారని దేవదత్ కామత్ కోర్టుకు తెలిపారు. ఇటీవల రాఘవ్ చద్దా సహా ఆరుగురు ఆప్ ఎంపిలు బిజెపిలో చేరిన సంగత తెలిసిందే. ఈ చర్యను కూడా 'విలీనం'గా ప్రకటించారు. శివసేన (యుబిటి) వాదన ప్రకారం, రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ (ఫిరాయింపుల నిరోధక చట్టం) ప్రకారం ఒక రాజకీయ పార్టీ మరో పార్టీలో విలీనం కావచ్చు గానీ, కేవలం కొంతమంది శాసనసభ్యులు లేదా ఎంపీలు స్వతంత్రంగా పార్టీని విలీనం చేసినట్లు ప్రకటించలేరు. అసలు రాజకీయ పార్టీ విలీనం కానప్పుడు, కేవలం శాసనసభా పక్షం విలీనం చట్టబద్ధం కాదని పిటిషన్‌లో పేర్కొన్నారు. సుభాష్ దేశాయ్ వర్సెస్ ప్రిన్సిపల్ సెక్రటరీ, గవర్నర్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో 2023లో రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును కూడా పిటిషన్‌లో ప్రస్తావించారు.
కాంగ్రెస్ నాయకుడు గిరీష్ చోడంకర్ దాఖలు చేసిన ఒక పిటిషన్‌ను సుప్రీంకోర్టు
ప్రస్తుతం పరిశీలిస్తోంది. చోడంకర్ తరపున న్యాయవాది ముహమ్మద్ అలీ ఖాన్ దాఖలు చేసిన ఈ పిటిషన్ .. బాంబే హైకోర్టు జనవరి 16, 2025 నాటి నిర్ణయాన్ని సవాలు చేస్తోంది. ఎమ్మెల్యేలు బిజెపిలో చేరడాన్ని హైకోర్టు ఒక చెల్లుబాటు అయ్యే 'విలీనం'గా పరిగణించింది. తక్కువ ప్రాధాన్యత కలిగిన ఎమ్మెల్యేల వర్గంలోని మెజారిటీ సభ్యుల అనాలోచిత నిర్ణయాలపై అసలు రాజకీయ పార్టీని వదిలేస్తే "అసాధారణ పరిస్థితులు" తలెత్తుతాయని చోడంకర్ వాదించారు. చోడంకర్ కేసును ప్రస్తావిస్తూ.. ఈ చట్టపరమైన అంశాన్ని త్వరితగతిన పరిష్కరించాలని న్యాయవాది దేవదత్ కామత్ కోరారు. వాదనలు విన్న సుప్రీంకోర్టు ఈ పిటిషన్‌ను విచారించేందుకు అంగీకరించింది.

## రాహుల్ గాంధీ మాట మార్చారు

**న్యూఢిల్లీ :** నీట్-యూజీ పరీక్ష వివాదంపై పార్లమెంటులో చర్చకు సిద్ధమని చెప్పినా, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చివరి నిమిషంలో మాట మార్చారని కేంద్ర ప్రభుత్వం ఆరోపించింది. దీంతోప్రతిష్టంభన ఏర్పడిందని కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. ఇచ్చిన మాటకు రాహుల్ కట్టుబడలేదని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వంటి కొత్త షరతులు పెట్టడంతో చర్చలు ముందుకు సాగలేదని ఆయన విమర్శించారు.నీట్ పరీక్షలో అవకతవకలు, విద్యార్థులపై పోలీసుల చర్యలకు నిరసనగా రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సహా పలువురు కాంగ్రెస్ ఎంపీలు ఢిల్లీలోని ప్రధాని నివాసం సమీపంలో ధర్నా చేపట్టారు. ఈ క్రమంలో ధర్నా ప్రారంభమైన గంట తర్వాత మంత్రి జితేంద్ర సింగ్ అక్కడికి చేరుకుని రాహుల్‌తో కొద్దిసేపు మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాకు వివరణ ఇచ్చారు. నీట్ అంశంపై చర్చ జరపాలన్న కాంగ్రెస్ డిమాండ్‌కు కేంద్రం అంగీకరించిందని, కానీ ఆ తర్వాత రాహుల్ గాంధీ మరో కొత్త డిమాండ్‌ను తెరపైకి తేవడంతో చర్చలు విఫలమయ్యాయని జితేంద్ర సింగ్ వివరించారు.మరోవైపు, ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలమయ్యాయని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. నీట్ వివాదానికి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తమ పదవులకు రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. చర్చలు కొలిక్కి రాకపోవడంతో తమ నిరసన కొనసాగుతుందని ఆ పార్టీ నేతలు ప్రకటించారు.

## సిక్కింలో ఘోరో ప్రమాదం..

సహాయక బృందాలు చేరుకోలేకపోతున్నాయి. జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్‌ఎఫ్), రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్‌డీఆర్‌ఎఫ్), సిక్కిం పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంయుక్తంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. సొరంగం లోపల పెద్ద పేలుడు లాంటి శబ్దం వినిపించడంతో బయటకు పరుగులు తీశామని బయటపడిన కార్మికులు చెప్పినట్లు అధికారులు వెల్లడించారు. అయితే కొండచరియలు ఎందుకు విరిగిపడ్డాయన్నది ఇంకా తెలియరాలేదని పేర్కొన్నారు. సొరంగంలో చిక్కుకుపోయిన వారి సంఖ్యపై కూడా ఇంకా అధికారిక స్పష్టత లేదని తెలిపారు.

## గల్లా మాధవి ఏ దావా వేసినా ఎదుర్కొంటా

మహిళపై దాడి జరిగిన వెంటనే పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయలేదని నిలదీశారు. ఎమ్మెల్యే మాధవి నేరుగా ఫోన్ చేసి చెప్పడం వల్లే పోలీసులు చర్యలు తీసుకోకుండా ఉపేక్షించారని ఆరోపించారు. గుంటూరు నడిరోడ్డుపై ఒక మహిళను వివస్త్రను చేయడానికి ప్రధాన కారణం ఎమ్మెల్యే మాధవినేనని, ఒక టీడీపీ నేత ఒక మహిళ బట్టలిప్పదీసి కూర్చోబెట్టడం అత్యంత దారుణమైన విషయమని మండిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ఒక మహిళకు రాగా, ఆమె వాటిని అందరికీ పంపించిందని, కానీ ఇప్పుడు ఆ మహిళనే టార్గెట్ చేస్తూ ఆమె సెల్ ఫోన్‌ను లాక్కున్నారని అంబటి తెలిపారు. ఆ వీడియోలు బయటకు రాకపోతే అసలు పోలీసులు కేసే నమోదు చేసేవారు కాదని దుయ్యబట్టారు. చట్టప్రకారం నడుచుకోకుండా ఎమ్మెల్యే చెప్పినట్లు వింటే భవిష్యత్తులో పోలీసులపైనే నిందలు పడతాయని హెచ్చరించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని... హోంశాఖ, పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించిన ఆయన, వచ్చే ఎన్నికల్లో ప్రజలే, ముఖ్యంగా మహిళలు ఈ ప్రభుత్వానికి పెద్ద దావా వేస్తారని వ్యాఖ్యానించారు.

## 2021 నాటికే పూర్తి కావాల్సిన పోలవరాన్ని వైసీపీ నాశనం చేసింది

కాంట్రాక్టు ఏజెన్సీలను రద్దు చేయవద్దని ఎంతమంది హెచ్చరించినా వినకుండా, 17 నెలల పాటు పనులను నిలిపివేశారని మండిపడ్డారు. దీని ఫలితంగానే 2020లో వచ్చిన వరదలకు డయాఫ్రమ్‌వాల్ పూర్తిగా దెబ్బతిన్నదని నిపుణులు స్పష్టం చేశారని తెలిపారు. ఆఖరికి పోలవరం నిర్వాసితులను కూడా గత ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు. ధ్వంసమైన జలవనరుల రంగాన్ని పునర్నిర్మించి పూర్వ స్థితికి తీసుకువస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. 2028 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో 36 ప్రధాన ప్రాజెక్టులను ఏ స్థాయిలో పూర్తి చేస్తామనే దానిపై స్పష్టమైన కార్యాచరణను వివరించారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి జిల్లాకు తాగు, సాగు నీటిని సరఫరా చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.



# పీఎం-ఉషా కింద కృష్ణా వర్సిటీకి రూ.20 కోట్లు

**మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ప్రశ్నకు కేంద్రం లిఖితపూర్వక సమాధానం**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ (PM-USHA) పథకం కింద మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్సిటీకి రూ.20 కోట్ల భారీ నిధులు మంజూరయ్యాయి. లోక్‌సభలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డా.సుకాంత మజుందార్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఈ నిధులను యూనివర్సిటీలో మౌలిక వసతుల కల్పన, భవనాల మరమ్మతులు, ఆధునిక ల్యాబ్ పరికరాల కొనుగోలుతో పాటు ఇతర విద్యాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.
కృష్ణా జిల్లాకు దక్కిన ప్రాజెక్టులు:జిల్లా నుంచి వచ్చిన ప్రతిపాదనల్లో మూడింటికి కేంద్రం ఆమోద ముద్ర వేసింది. వాటి వివరాలు:
కృష్ణా యూనివ ర్సిటీ (మచిలీపట్నం): రూ. 20 కోట్లుప్రభుత్వ డిగ్రీ కళాశాల (బంటుమిల్లి): రూ. 5 కోట్లుజెండర్ ఇన్‌క్లూజన్ అండ్ ఈక్విటీ ఇనిషియేటివ్స్ (కృష్ణా జిల్లా): రూ. 10 కోట్లుఏపీకి భారీగా నిధుల కేటాయింపు:రాష్ట్రవ్యాప్తంగా పీఎం-ఉషా పథకం కింద 33 యూనిట్లకు గాను మొత్తం రూ.378.75 కోట్లను కేంద్రం ఆమోదించింది. ఇందులో 7 విశ్వవిద్యాలయాలు, 21 కళాశాలలు, 5 జిల్లాల ప్రతిపాదనలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలన్నీ ఆమోదం పొందాయని, ప్రస్తుతం రాష్ట్రానికి సంబంధించి ఎలాంటి నిధుల ప్రతిపాదనలు పెండింగ్‌లో లేవని కేంద్రం తెలిపింది.ఉన్నత విద్యా రంగంలో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు, పరిశోధన అవకాశాల మెరుగుదలకు ఈ నిధులు ఎంతగానో దోహదపడతాయని ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు.
కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి ఇస్తున్న ప్రాధాన్యత వల్ల కృష్ణా జిల్లాకు గొప్ప ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# చలరాస్తాలో RTC 'టైమ్ టేబుల్' బోర్డులు ఏర్పాటు చేయాలి

**డిపో మేనేజర్ పెద్దిరాజుకు కృష్ణాజిల్లా బి.సి. సంక్షేమ సంఘం వినతి**

**చలరాస్తాలో విజయవాడ బస్సులను ఆపాలని విజ్ఞప్తి**

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నం నుంచి వివిధ గ్రామాలకు ప్రయాణించే పల్లె ప్రజలకు, వృద్ధులకు వైవిధ్యమైన సమస్యల నుంచి ఉపశమనం కలిగించాలని కృష్ణాజిల్లా బి.సి. సంక్షేమ సంఘం నాయకులు ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం మచిలీపట్నం RTC డిపో మేనేజర్ పెద్దిరాజును కలిసి వినతిపత్రం సమర్పించారు.ప్రయాణికుల అవస్థలు తీర్చండి!ఈ సందర్భంగా బి.సి. సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్థానిక సమస్యలపై స్పష్టమైన వివరణ ఇచ్చారు:
టైమింగ్స్ తెలియక తిప్పలు: మచిలీపట్నం డిపో నుంచి గూడూరు, మొవ్వ, గుడ్లవల్లేరు మండల పరిధిలోని దాదాపు 9 గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి. అయితే, ఏ బస్సు ఏ సమయానికి వస్తుందో తెలియక ప్రయాణికులు నిత్యం గంటల తరబడి వేచి చూస్తూ తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కాబట్టి, ప్రయాణికులకు సులభంగా అర్థమయ్యేలా స్థానిక చలరా స్తాలో సమయ పట్టిక (Time-Table) బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలి.
వృద్ధుల ఇబ్బందులను గుర్తించాలి: విజయవాడ వైపు వెళ్లే నాన్-స్టాప్ మరియు పల్లె వెలుగు బస్సులు చలరాస్తాలో ఆగకపోవడం వల్ల వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారు ఇక్కడి నుంచి మూడు స్తంభాల సెంటర్ వద్ద ఉన్న బస్టాప్ వరకు నడిచి వెళ్లలేకపోతున్నారు. కాబట్టి మానవతా దృక్పథంతో విజయవాడ వెళ్లే బస్సులన్నింటినీ చలరాస్తాలో తప్పనిసరిగా ఆపేలా చర్యలు తీసుకోవాలి.
కార్యక్రమంలో పాల్గొన్న నాయకులుఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ సంఘం ప్రతినిధులు జోగి శివ, నిక్కు రాధాకృష్ణ, బోగిరెడ్డి సుభాని, నరిశెట్టి రత్తయ్య, గౌర శ్రీను, సి.హెచ్. ఫణి కుమార్, సి.హెచ్. కోటేశ్వరరావు, బి. ప్రసాద్, బి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్సీ నర్సింగ్ విద్యా ప్రదర్శనలో మెరిసిన విద్యార్థుల ప్రతిభ

**ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ఘనంగా హెల్త్ ఎగ్జిబిషన్...విద్యార్థుల సృజనాత్మక నమూనాలకు వైద్యులు, అధ్యాపకుల ప్రశంసలు**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
వైద్య రంగంలో ఆచరణాత్మక పరిజ్ఞానం, సృజనాత్మకత ఎంతటి కీలకమైనవో చాటిచెబుతూ మచిలీపట్నంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులు నిర్వహించిన విద్యా ప్రదర్శన (ఎగ్జిబిషన్) సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం విద్యా కార్యక్రమాల్లో భాగంగా 2023-2027 బ్యాచ్ విద్యార్థులు మంగళవారం ఈ ప్రదర్శనలో ఉత్సాహంగా పాల్గొన్నారు.వైద్య సేవలపై అవగాహన పెంపొందించేలా...విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్పథం, సేవా నిరతిని పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన ప్రభుత్వ ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ పర్యవేక్షణలో, డిప్యూటీ సూపరింటెండెంట్లు డాక్టర్ నాయక్, డాక్టర్ శ్రీనివాస్, ఆర్ఎంఓ డాక్టర్ జి. భానుమూర్తి ల సహకారంతో విజయవంతంగా సాగింది.
ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలు:
వైద్య నమూనాలు: విద్యార్థులు సొంతంగా సిద్ధం చేసిన వివిధ ఆరోగ్య నమూనాలు, వైద్య పరికరాల ప్రతిరూపాలు ప్రదర్శనలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ముఖ్య విషయాలపై స్పష్టత: వ్యాధుల నివారణ, రోగుల సేవ, పోషకాహారం, పరిశుభ్రత మరియు ప్రజారోగ్య సంరక్షణపై విద్యార్థులు రూపొందించిన చార్టులు, లైవ్ మోడల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
శాస్త్రీయ వివరణ: సందర్శించిన వైద్యులు, అధ్యాపకులకు ప్రతి నమూనా వెనుక ఉన్న శాస్త్రీయ అంశాలను విద్యార్థులు స్పష్టంగా వివరించి మెప్పించారు."తరగతి గది బోధనకు ఆచరణాత్మక పరిజ్ఞానం తోడైనప్పుడే పరిపూర్ణమైన వైద్య సేవలు అందించగలరు. విద్యార్థులు చూపిన ప్రతిభ అభినందనీయం, భవిష్యత్తులో వీరు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలి."రోజా రమణి, ప్రిన్సిపాల్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాలహాజరైన ప్రముఖులుఈ విద్యా ప్రదర్శన కార్యక్రమంలో నర్సింగ్ విభాగాధిపతి వరలక్ష్మి, అధ్యాపకులు దుర్గా భవాని, వసంత మాధవి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. తమలోని ప్రతిభను బయటకు తీసేందుకు ఇలాంటి వేదికను కల్పించినందుకు కళాశాల యాజమాన్యానికి విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





# గ్రామాల్లో పారిశుద్ధ్యం, సురక్షిత తాగునీరు ప్రాధాన్యంగా పనిచేయాలి

**జిల్లా పంచాయతీ అధికారి ఎం. ధనలక్ష్మి**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
కృష్ణా జిల్లా పంచాయతీ అధికారి (DPO) ఎం. ధనలక్ష్మి డిప్యూటీ ఎంపీడీఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లాలోని అందరు డిప్యూటీ ఎంపీడీఓలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా IVRS పనితీరు, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, సురక్షిత తాగునీటి సరఫరా మరియు PGRS ప్రజా ఫిర్యాదుల పరిష్కారం తదితర ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా సమీక్షించారు.సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలుచెత్త సేకరణ & IVRS పర్యవేక్షణ: గ్రామాల్లో డోర్-టు-డోర్ (Door-to-Door) చెత్త సేకరణను అత్యంత సమర్థవంతంగా అమలు చేయాలి. IVRS ద్వారా సేకరణ వివరాల సమ నమోదు జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలి.పరిశుభ్రత & తాగునీటి సరఫరా: గ్రామాల్లో పారిశుద్ధ్య లోపాలు లేకుండా నిరంతరం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి. ప్రజలకు ఎటువంటి విఘాతం కలగకుండా సురక్షిత తాగునీటిని నిరంతరాయంగా అందించాలి.PGRS ఫిర్యాదుల సత్వర పరిష్కారం: PGRS ద్వారా వస్తున్న ప్రజా ఫిర్యాదులను నిర్ణీత సమయ పరిమితి (Grievance Redressal Time) లోగా పరిష్కరించాలని, ఎక్కడా పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఉన్న డిప్యూటీ ఎంపీడీఓలు అందరూ హాజరయ్యారు.

# బాలల సంరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**ప్రతి 15 రోజులకు ఒకసారి ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు వసతి గృహాల్లో రాత్రి బస తప్పనిసరి**



**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు ప్రతి బాలుడికి చేరేలా అధికారులు కృషి చేయాలి**

**బాలల హక్కుల పరిరక్షణకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిరంతర పర్యవేక్షణ అవసరం....**

**రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజు – జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
జిల్లా కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "బాలల సంరక్షణ అంశాలు – బాల న్యాయ వ్యవస్థ అమలుపై" జిల్లా స్థాయి సమీక్షా సమావేశం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ, కమిషన్ సభ్యులు చల్లా మధుసూదనరావు, వి.గాంధీబాబు పాల్గొని జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలును సమీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి బాలుడికి విద్య, వైద్యం, భద్రత, పోషకాహారం వంటి ప్రాథమిక హక్కులు సమర్థవంతంగా అందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఇందుకోసం రాష్ట్రస్థాయిలో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రతి పథకం అర్హులైన బాలలకు చేరేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వికసిత్ భారత్, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనలో బాలల సమగ్ర అభివృద్ధి కీలకమని పేర్కొన్నారు. బాలల విద్య, ఆరోగ్యం, పోషకాహారం కోసం ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నాయని, వాటి ప్రయోజనాలు ప్రతి చిన్నారికి అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు ప్రతి 15 రోజులకు ఒకసారి తప్పనిసరిగా రాత్రి బస చేయాలని ఆదేశించారు. వసతి గృహాల్లో విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. పిల్లలకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను కూడా బోధించాలని పేర్కొన్నారు. సెల్‌ఫోన్ వినియోగం వల్ల పిల్లలు మంచి విషయాల కంటే చెడు ప్రభావాలకు గురయ్యే అవకాశాలు ఉన్నందున తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీల పనితీరును నిరంతరం సమీక్షించాలని తెలిపారు. గ్రామాల్లో బడి బయట పిల్లలు లేకుండా చూడటం, బాల్య వివాహాలను అడ్డుకోవడం, బాలలపై వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ మాట్లాడుతూ, బాలలు దేశ సంపద అని, వారిని భవిష్యత్ మానవ వనరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి శాఖపై ఉందన్నారు. బాలల సమగ్ర అభివృద్ధి ద్వారా సమాజం, రాష్ట్రం, దేశం పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు చల్లా మధుసూదనరావు, వి.గాంధీబాబు మాట్లాడుతూ, ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చిన పిల్లలపై ప్రత్యేక పర్యవేక్షణ అవసరమన్నారు. బడి బయట ఒక్క బాలుడు కూడా ఉండకుండా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అలాగే పిల్లలకు వ్యాక్సినేషన్ పూర్తిస్థాయిలో జరిగేలా చర్యలు తీసుకోవాలని, వసతి గృహాల నుంచి విద్యార్థులను బయటకు పంపే సమయంలో భద్రతా చర్యలు పాటిస్తున్నారా అనే అంశాన్ని కూడా సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం.రాజేశ్వరరావు, సీడబ్ల్యూసీ సభ్యురాలు రాధా మాధవి, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ధనలక్ష్మి, జిల్లా స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డుల అధికారి కె.ఆర్.ఎస్.ఆర్. రవికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# లేడీ యాంప్థిల్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు 'షైనీ అవార్డులు'

**నాలుగు అవార్డులు సాధించి జిల్లాలోనే సరికొత్త రికార్డు ప్రతిభావంతులకు ఘన సన్మానం –నగదు బహుమతి, నూతన వస్త్రాల అందజేత**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 'షైనీ అవార్డుల'లో మచిలీపట్నంలోని ప్రముఖ లేడీ యాంప్థిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఘన విజయం సాధించారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో వెయ్యికి 969కి పైగా మార్కులు సాధించిన నలుగురు విద్యార్థినులకు ఈ అవార్డులు దక్కాయి.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి. లక్ష్మి మాట్లాడుతూ... కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల పరిధిలోని 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఒక్క లేడీ యాంప్థిల్ కళాశాలకే అత్యధికంగా నాలుగు అవార్డులు రావడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. (బంటుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఒక అవార్డు లభించింది).విద్యా ప్రమాణాలకు తార్కాణం: లంకిశెట్టి బాలాజీ మంగళవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన అభినందన సభకు న్యాయవాది, సీనియర్ నాయకులు లంకిశెట్టి బాలాజీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు:ఉన్నత విద్యా ప్రమాణాలు: ప్రిన్సిపాల్, అధ్యాపకుల సమిష్టి కృషితోనే ఈ కళాశాల రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తోందని కొనియాడారు.తల్లికి వందనం నిధులు చదువుకే ఉపయోగించాలి: ప్రభుత్వం అందించే 'తల్లికి వందనం' సొమ్మును తల్లిదండ్రులు, విద్యార్థులు పూర్తిగా చదువులకే కేటాయించాలని సూచించారు.రూ.10,000 ఆర్థిక సాయం ప్రకటన: రాబోయే స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ద్వారా తల్లిదండ్రులు లేని నిరుపేద విద్యార్థినులకు రూ.10,000 నగదుతో పాటు ఉచిత యూనిఫారాలు అందజేస్తామని బాలాజీ ప్రకటించారు.
విజేతలకు ప్రోత్సాహకాలు & సన్మానంనూతన వస్త్రాల పంపిణీ: 15వ వార్డు మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ ప్రతిభ చూపిన నలుగురు విద్యార్థినులకు నూతన వస్త్రాలను బహుకరించారు.రూ. 5,000 నగదు బహుమతి: CEC విభాగంలో 1000కి 982 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచిన పి. ఆకాంక్షకు అధ్యాపకులు జయప్రకాష్ సొంతంగా రూ. 5,000 నగదు బహుమతిని అందజేసి అభినందించారు.షైనీ అవార్డు గ్రహీతలు:కే. ఆకాంక్ష, ఏ. ఫాతిమా, అచ్యుత సుధారాణి, పెంద్ర నవ్య.ఈ కార్యక్రమంలో విద్యార్థినులను, వారి తల్లిదండ్రులను ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మరియు లంకిశెట్టి బాలాజీ ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా పి. జయరావు

**మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు**

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి



ఇటీవల కృష్ణా జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారిగా (ఎఫ్ఏసీ) బాధ్యతలు చేపట్టిన పి. జయరావు మంగళవారం రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు.మచిలీపట్నం మండలం పోతేపల్లి గ్రామంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మంత్రిని కలసి, పర్యావరణహితంగా మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర స్పందిస్తూ... కొత్తగా బాధ్యతలు స్వీకరించిన పి. జయరావుకు అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పౌర సంబంధాల శాఖ పాత్ర కీలకమని, విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు

# రూ.2 లక్షల అప్పుకు 167 గ్రాముల బంగారం మాయం

**కెనరా బ్యాంకు నిర్వాకానికి లోక్ అదాలత్ ఘాటు తీర్పు... బాధితుడికి పూర్తి న్యాయం**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి



తాకట్టు పెట్టిన బంగారాన్ని భద్రంగా చూసుకోవాల్సిన బ్యాంకు అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరించి, ఖాతాదారుడి నగలు మాయం చేసిన ఘటనలో కృష్ణాజిల్లా పెర్మనెంట్ లోక్ అదాలత్ చారిత్రాత్మక తీర్పునిచ్చింది. బాధితుడికి రెండు నెలల వ్యవధిలో బంగారం గానీ, లేదా నేటి మార్కెట్ ధర ప్రకారం దానికి తగిన నగదును గానీ చెల్లించాలని, దాంతో పాటు నష్టపరిహారం కూడా ఇవ్వాలని తీర్పునిచ్చింది.అసలేం జరిగింది? తాకట్టు: మచిలీపట్నం సర్కిల్‌పేటకు చెందిన బొడ్డు శ్రీధర్ అనే ఖాతాదారుడు 2016లో తన వద్ద ఉన్న 157 గ్రాముల బంగారు నగల ఆధారంగా రూ.2 లక్షల రుణం తీసుకున్నారు.బ్యాంకు నిర్లక్ష్యం: రుణం తీర్చి తన నగలను తిరిగి పొందేందుకు బ్యాంకుకు వెళ్లగా... "బ్యాంకు అప్రైజర్ ఖాతాదారుల బంగారాన్ని మార్చేశాడు, అతనిపై క్రిమినల్ కేసు నడుస్తోంది, మీ నగలు ప్రస్తుతం లేవు" అంటూ బ్యాంకు సిబ్బంది బాధితుడి పట్ల అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించారు.న్యాయపోరాటం: లీగల్ నోటీసులకు కూడా బ్యాంకు నుంచి స్పందన లేకపోవడంతో, బాధితుడు తన న్యాయవాది టీ.వీ.ఎస్.వి. ప్రసాదరావు ద్వారా పర్మనెంట్ లోక్ అదాలత్‌ను ఆశ్రయించారు.లోక్ అదాలత్ సంచలన తీర్పు:ఇరువర్గాల వాదనలు విన్న పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ చైర్మన్ ఓ.వి.ఎన్. రావు, సభ్యులు ఎస్. నరసింహారావులతో కూడిన ధర్మాసనం బ్యాంకు అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. బాధితుడికి పూర్తిస్థాయిలో ఊరట కలిగిస్తూ క్రింది ఆదేశాలు జారీ చేసింది:బంగారం బాధితుడికి చెందిన 167 గ్రాముల బంగారాన్ని 2 నెలల లోపు తిరిగి అందజేయాలి.ప్రస్తుత మార్కెట్ ధర: ఒకవేళ బంగారం ఇవ్వలేని పక్షంలో, నేటి బంగారు రేటు ప్రకారం ఆ మొత్తాన్ని నగదు రూపంలో చెల్లించాలి.పరిహారం & ఖర్చులు: బ్యాంకు నిర్లక్ష్యానికిగానూ రూ. 2,000 నష్టపరిహారంగా, కోర్టు ఖర్చుల నిమిత్తం మరొక రూ. 2,000 బాధితుడికి చెల్లించాలి.కష్టపడి దాచుకున్న సొమ్మును బ్యాంకుల్లో దాచుకుంటే మాయం చేయడంపై ఖాతాదారులు విస్మయం వ్యక్తం చేస్తుండగా, లోక్ అదాలత్ తీర్పు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

బుధవారం 22 జూలై 2026

## డిసెంబర్ నాటికి రహదారుల అభివృద్ధి పనులు 90 శాతం పూర్తి

-ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

అసెంబ్లీ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ డిసెంబర్ నెలాఖరు నాటికి 90 శాతం పనులు పూర్తి చేస్తామని జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. 13వ డివిజన్ మాదేపల్లి రోడ్డులోని గాయత్రీనగర్‌లో రూ.19 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మిస్తున్న సిమెంట్ రహదారి పనులను ఆర్టీసీ విజయవాడ జోన్-2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.21 కోట్ల ఈడా నిధులు, రూ.11 కోట్ల ఎన్‌క్యాప్ నిధులు, 15వ ఆర్థిక సంఘం 9వ విడత కింద రూ.4 కోట్లతో రహదారుల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు,కాంట్రాక్టర్‌కు సూచించారు. అలాగే గోదావరిలో నీటి మట్టం తగ్గిన నేపథ్యంలో తాగునీటిని వృథా చేయకుండా నగరవాసులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి,డిప్యూటీ మేయర్ కర్రి శ్రీనివాస్, టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు కూటమి పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇశ్రాయేల్లో 3,500 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలి

-డా.పెదపూడి విజయ కుమార్




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ఇశ్రాయేల్లో ఎన్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో భర్తీ చేయనున్న 3,500 ఉద్యోగాలకు సంబంధించిన బ్రోచర్లను ఏలూరులోని గిరిజన భవన్‌లో ఏపీ మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ డా.పెదపూడి విజయ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశీ ఉపాధిపై ఆసక్తి ఉన్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్ఎస్‌డీసీ నిర్దేశించిన అర్హతలు, నిబంధనల ప్రకారం అధికారిక మార్గంలో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, మధ్యవర్తులను ఆశ్రయించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం. ముక్కంటి, డైరెక్టర్ దాసరి ఆంజనేయులు,జిల్లా బీజేపీ అధ్యక్షుడు సి.హెచ్.విక్రమ్ కిషోర్ పాల్గొన్నారు.

## పరిశోధనలో ప్రతిభ... వీరాస్వామికి డాక్టరేట్

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి




ఆగిరిపల్లి సమీపంలోని ఆర్‌వీఆర్ ఎన్ఆర్ఐ సాంకేతిక విద్యా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ శాస్త్రం-దత్తాంశ శాస్త్ర విభాగంలో సహ ఆచార్యుడిగా పనిచేస్తున్న పరిశే వీరాస్వామికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. నాగకిషోర్ భవనం పర్యవేక్షణలో వాక్య ధ్వని నాణ్యత మెరుగుదలపై పరిశోధన చేసి ఈ పట్టా పొందారు. పరిశోధనా కాలంలో రెండు అంతర్జాతీయ శాస్త్రీయ పత్రికలు, ఒక సూచిక పత్రికతో పాటు రెండు అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధనా పత్రాలను ప్రచురించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఛాన్సలర్ ఆర్. వెంకట్రావు, ఉపకులపతి కె.ఆర్.ఎస్. సాంబశివ రావు, ప్రధాన కార్యనిర్వాహక అధికారి ఎం. తేజ్ సాయి, విభాగాధిపతి సి.హెచ్.వి. మురళీకృష్ణతో పాటు అధ్యాపకులు, సిబ్బంది పరిశే వీరాస్వామిని అభినందించారు.

## చట్టాలపై విద్యార్థి స్థాయి నుంచి అవగాహన కలిగి ఉండాలి.

పెదపాడు ఎస్సై ఆర్, శ్రీను.



ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు

పెదపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ఏలూరు జిల్లా పెదపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆర్, శీను అవగాహన కార్యక్రమము నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ ఆదేశాలపై పెదవేగి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్. రాజశేఖర్ ఆధ్వర్యంలో పెదపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 9వ, 10వ తరగతి విద్యార్థినుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు ఎస్ఐ ఆర్ శ్రీను పాల్గొని, మహిళలపై నేరాల, ఫోక్స్ చట్టం ప్రాముఖ్యత, శక్తి యాప్ వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల తక్షణ స్పందన, 112 అత్యవసర సేవలు, సైబర్ భద్రత, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సమగ్రంగా వివరించారు. విద్యార్థినులకు అంశాలు సులభంగా అర్థమయ్యేలా స్లైడ్ల సహాయంతో పాఠశాలలో ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ స్క్రీన్ బోర్డు ద్వారా దృశ్యరూపంలో వివరించారు. అనంతరం విద్యార్థినులతో పరస్పర చర్చ నిర్వహించి, వారు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇచ్చి, వ్యక్తిగత భద్రత, చట్టాలపై అవగాహన, అప్రమత్తత, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం, ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను వెంటనే సంప్రదించాలని సూచించారు. మహిళలు, బాలికల భద్రతపై అవగాహన పెంపొందించడం, చట్టాలపై సరైన అవగాహన కల్పించడం, నేరాల నివారణలో విద్యార్థులను భాగస్వాములను చేయడం వంటి లక్ష్యాలతో ఏలూరు జిల్లా పోలీసులు ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు పెదపాడు ఎస్ఐ ఆర్, శ్రీను తెలిపారు.

## నేడు రెండో విడత "తల్లికి వందనం" నిధులు విడుదల

- ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

రాష్ట్రంలోని విద్యార్థుల విద్యాభివృద్ధి, తల్లుల ఆర్థిక సాధికారత లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన "తల్లికి వందనం" పథకం రెండో విడత నిధులను ఈ నెల 22వ తేదీన లబ్ధిదారుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 67,47,190 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేయడం ద్వారా వారి పిల్లల విద్యకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. అలాగే, 47,555 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు కూడా "తల్లికి వందనం" పథకం వర్తింపజేయడం ప్రభుత్వ సామాజిక బాధ్యతకు నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం రూ.10,120.78 కోట్లను కేటాయించడం ద్వారా విద్యకు, మహిళా సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును బలోపేతం చేయడం, ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తున్న ప్రభుత్వానికి ప్రజలు ఎల్లప్పుడూ అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఏలూరులో నాలుగు రోజుల పాటు రోజుకు గంట మాత్రమే తాగునీటి సరఫరా



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

నగరంలో నాలుగు రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం ఒక గంట మాత్రమే తాగునీరు సరఫరా చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఏ. భానుప్రతాప్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం ఏర్పడి భూగర్భ జలాలు తగ్గడంతో పాటు చెరువుల్లో నీటి నిల్వలు తగ్గిపోయాయని చెప్పారు. ఈ పరిస్థితిని ప్రజలు అర్థం చేసుకుని సరఫరా చేసే తాగునీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. నాలుగు రోజుల తర్వాత వర్షాల పరిస్థితిని బట్టి మళ్లీ రోజుకు రెండు పూటలా లేదా ఒక పూట మాత్రమే తాగునీటి సరఫరాపై నిర్ణయం తీసుకుంటామని కమిషనర్ వెల్లడించారు.

## పాఠశాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలే

ఆకస్మిక తనిఖీ చేసిన చింతలపూడి ఎంఈఓ జి. రామారావు



ప్రజాభూమి ప్రతినిధి-చింతలపూడి

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం జార్జిపేట ఎంపీపీ పాఠశాలను చింతలపూడి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) జి. రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల విధి నిర్వహణ, తరగతి గదుల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం, పారిశుద్ధ్యం తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## జీవో నెంబర్ 396ను రద్దు చేయాలి

"కోట" సబ్ రిజిస్ట్రర్ వద్ద ధర్నా



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన సేవలతోపాటు కక్షిదారుల సొంత దస్తావేజుల తయారీ విధానము కూడా రిజిస్ట్రేషన్ కేంద్రాలకు అప్పగిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 396 ను వ్యతిరేకిస్తూ కామవరపుకోట మండల కేంద్రంలో గల సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం వద్ద దస్తావేదిలేఖర్లు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న ఏఐటీయూసీ చింతలపూడి ఏరియా టీవీఎస్ రాజు మాట్లాడుతూ సాగు భూములకు ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ కి వచ్చిన రైతులకు పేద వర్గాలకు చెందిన ప్రజలకు సమగ్ర సేవలు అందిస్తున్న దస్తావాదిలేఖరులకు గౌరవ వేతనం ఇచ్చి వారి వృత్తిని కాపాడాలని జీవో నెంబర్ 396 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన యువకులు డిగ్రీలు చేతబట్టి ప్రభుత్వ ఉద్యోగాలు లభించక దస్తావేజులు వ్రాయడమే గౌరవప్రదమైన వృత్తిగా ఎంచుకొని సేవలందిస్తున్న లేఖర్ల డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దస్తావేజుల లేఖలు వహించే ఉద్యమానికి ఏఐటియుసి అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ ధర్నాలో లేఖరుల సంఘ అధ్యక్షుడు యు.వి.ఆర్.ఎస్.ఎల్ అన్నం శెట్టి రాంబాబు, ఉపాధ్యక్షుడు కొయ్య గూర రామకృ, ఎన్నంశెట్టి మురళీకృష్ణ, కోశాధికారి శాఖ వెంకటరత్నం, న్యాయ సలహాదారుడు నల్లమిల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

ఏపి మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ డా.పెదపూడి విజయ కుమార్.




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఎస్సీ సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అని, పూర్వవైభవాన్ని తప్పక తీసుకువస్తామని ఏపి మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ డా.పెదపూడి విజయ కుమార్ స్పష్టం చేశారు. స్థానిక గిరిజన భవనంలో మంగళవారం పాత్రికేయులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపి మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ డా.పెదపూడి విజయ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాలలు సంక్షేమానికి, అభివృద్ధికి పూర్వవైభవం తీసుకువస్తామని, ఉమ్మడి జిల్లాలో రెండు పర్యటనలు చేస్తామని, సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. గత ప్రభుత్వంలో చాలా ఇబ్బందులు పడ్డామని, కలిసికట్టుగా పనిచేసి ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నామని, మనకు మంచి రోజులు తప్పక వస్తాయని అన్నారు. దళిత హక్కులు, కార్పొరేషన్ ద్వారా పేదలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి, శిక్షణ పూర్తిఅవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, అధికారులు కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. అలాగే రాష్ట్రం అంతా పర్యటించి నా పరిధిలో ఉన్న సమస్యలు తక్షణం పరిష్కారం చేస్తానని అన్నారు. తన పరిధిలోలేనివి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా కలిసి రాష్ట్రంలో ఉన్న సమస్యలు నివేదికలు అందించి, నూరుశాతం సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తామని అన్నారు. మాల యువతీ, యువకులు ఏమి కోరుకుంటున్నారో తెలుసుకుని అందుకు అనుగుణంగా సమస్యలు పరిష్కారానికి మొదటి ప్రాధాన్యతను ఇస్తామని అన్నారు.

సమాజంలో మాలలు ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి సీనియర్ నాయకులు నుండి సలహాలు, సూచనలు కూడా తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాల సామాజిక వర్గాలు సంక్షేమం, ఆర్థికాభివృద్ధి స్వయం ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అయితే కొంతమందికి అవగాహన లేక, కొన్ని చోట్ల దళారులు వలన అర్హులకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు ఇకపై జరగకుండా ఉక్కుపాదం మోపి, అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో ఎస్‌సి సొసైటీ ద్వారా అమలు అవుతున్న వివిధ సంక్షేమ, ఆర్థికాభివృద్ధి పథకాలు, ఉపాధి అమలు ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా, సులువుగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్వయం ఉపాధి, రుణ సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరియు ఇతర సంక్షేమ పథకాలను మాలలకు అవగాహన కల్పించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని అన్నారు. నిరుపేదలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ కార్యక్రమాలు అమలులో అధికారులు సమన్వయంతో పనిచేసి, లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా అన్ని విధాలా కృషిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, ఏపి మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ డైరెక్టరు దాసరి ఆంజనేయులు, కృష్ణాజిల్లా డైరెక్టరు దయాల రాజేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

### భూ పరిపాలన సంస్కరణలు

## సమర్థవంతంగా అమలయ్యేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలి.

జిల్లా జాయింట్ కలెక్టర్: వై. ఖోమ్. నైదియా దేవి.



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ పరిపాలన సంస్కరణలు సమర్థవంతంగా అమలయ్యేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వై. ఖోమ్. నైదియా దేవి తెలియజేసారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 22-ూా భూములు, రీసర్వే, ఐవిఆర్ఎస్, పట్టాదార్ పాస్ పుస్తకాలు, రెవెన్యూ వన్, ూా=జవీ- ఇనాం ఎస్టేట్స్, రెవెన్యూ కోర్టు కేసులు అంశాల పురోగతిపై ఉన్నతాధికారులు జిల్లాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ రెవిన్యూ సర్వే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 22-ూా భూముల కేసులను త్వరితగతినే పరిష్కరించాలని కోరారు. రీ సర్వే సంబంధించి అర్జీదారుల రి- సర్వే అర్జీల పనులను నాణ్యతతో పరిష్కరిస్తే సంతోషం వ్యక్తం చేస్తారాని తెలిపారు. అదేవిధంగా ఈ సర్వేలో ఫేస్-5 గ్రౌండ్ ట్రూతింగ్ ఈ- కేవైసీ రిపోర్ట్, ఫేస్ -5 విలేజ్ రీసర్వే గ్రౌండ్ ట్రూతింగ్ ప్రోగ్రెస్, రీ సర్వే మంత్లీ రిపోర్ట్స్ అంశాలపై అధికారులతో చర్చించారు. రెవిన్యూ వన్ ద్వారా అందించే సేవలను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఐ. వి.ఆర్.ఎస్. లో భాగంగా రెవిన్యూ సేవలు అయిన ఆర్ ఓ ఆర్,ఎఫ్ -లైన్,ఎస్ ఎస్ ఎల్ ఆర్ సేవలు వంటి అంశాలపై అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా ఉన్నాయా లేవా అనే విషయంపై జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు అందే విధంగా అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకాలు ఎంతవరకు రైతులకు అందించారన్న విషయాలపై రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ూా=జవీ -ఈనం ఎస్టేట్స్ కేసుల పురోగతిపై రెవిన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ వి.సుబ్బారావు, డిప్యూటీ కలెక్టర్ అచ్యుత కుమారి, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఎడి కే ప్రభాకర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పంట బీమాతో రైతులకు రక్షణ



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలంలోని ఈదర, బొద్దనపల్లి గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు పంట బీమా, వరి సాగు యాజమాన్యంపై అవగాహన కల్పించారు. వరి రైతులు ఎకరానికి రూ.840 ప్రీమియంతో ఆగస్టు 15లోగా, మినుము రైతులు ఎకరానికి రూ.300 ప్రీమియంతో జూలై 31లోగా పంట బీమా చేయించుకోవాలని వ్యవసాయ అధికారి జె. భవాని సూచించారు. పంట రుణం తీసుకోని రైతులు రైతు సేవా కేంద్రాలు లేదా మీ సేవ కేంద్రాల ద్వారా బీమా నమోదు చేసుకోవచ్చని, రుణం తీసుకున్న రైతుల ప్రీమియాన్ని బ్యాంకులే చెల్లిస్తాయని తెలిపారు. వెదజల్లే వరి సాగులో కలుపు నివారణ చర్యలను ప్రారంభ దశలోనే పాటించి, వ్యవసాయ శాఖ సూచించిన విధంగా కలుపు మందులను వినియోగిస్తే మెరుగైన దిగుబడులు సాధించవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారులు, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ, తూర్పుగోదావరి 5
బుధవారం 22 జూలై 2026

పాఠశాలలో విద్యా ప్రమాణాల స్థాయి పెరిగేలా

# 'మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్' అర్థవంతంగా నిర్వహించాలి

## మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ ఏర్పాట్లపై అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం.

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

పాఠశాలలో విద్యా ప్రమాణాల స్థాయి పెరిగేలా 'మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్' అర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి మంగళవారం మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన విద్య, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం, పాఠశాల-కుటుంబ సంబంధాలను పటిష్టపరచడం మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా ఈనెల 24వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తల్లితండ్రులు ఇద్దరూ తప్పని సరిగా హాజరయ్యేలా చూడాలన్నారు. ఉదయం 9. 30 ని.ల నుండి మధ్యాహ్నం 12. 45 ని.ల వరకు కార్యక్రమం నిర్వహించాలని, పాఠశాల ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల విద్యా ప్రమాణాల స్థాయి, పాఠశాలలో సమస్యలపై కార్యక్రమంలో విస్తృతంగా చర్చించాలన్నారు. కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగేలా రంగోలి, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించాలని, . కార్యక్రమం అనంతరం విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు సహపంక్తి భోజనం చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పాఠశాల విద్యా శాఖకు సంబందించిన లీప్ యాప్ ను విద్యార్థుల తల్లితండ్రులు ప్రతిఒక్కరూ డౌన్లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీచర్స్ అటెండెన్స్, తమ పిల్లల విద్య పురోగతి స్థాయి, మెరుగుపరుచుకునేందుకు తీసుకోవలసిన చర్యలు గురించి తల్లితండ్రులకు అవగాహన కలిగించాలన్నారు. మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలకు విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకులు, పాఠశాల నిర్వహణ కమిట (ఎస్ఎంసి) సభ్యులు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, దాతలు, గ్రామ పెద్దలు, విద్యాశాఖ అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనేలా ఆహ్వాన పత్రాలు ప్రతిఒక్కరికీ అందించాలని, స్థానిక ప్రజాప్రతినిధుల ఆహ్వానం విషయంలో ప్రోటోకాల్ ను తప్పని సరిగా పాటించాలన్నారు. మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ సందర్భంగా ప్రతి విద్యార్థికి సంబంధించిన ప్రోగ్రెస్ కార్డు, హాజరు వివరాలు, విషయాల వారీగా అభ్యాస స్థాయి, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్) పురోగతి, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సహపాఠ్య కార్యక్రమాల్లో పాల్గొనడం, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాల పై తల్లిదండ్రులకు సమగ్ర సమాచారం అందించాలన్నారు. .



# గోదావరి జలాలు తాగునీటికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించిన మేయర్ షేక్ నూర్జహాన్.



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరు నగర ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా సరఫరా చేసేందుకుగాను దెందులూరు సమ్మర్ స్టోరేజి ట్యాంక్ పూర్తిస్థాయిలో నింపుకునేందుకు వెసులుబాటు కల్పించేలా ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించాలని కోరుతూ ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి కి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నగరపాలక సంస్థ కో అప్షన్ సభ్యులు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లతో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ని మేయర్ నూర్జహాన్ కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఏలూరు నగరపాలక సంస్థ నందు మంచినీటి సరఫరా చేయుటకు గాను కావలసిన నీటిని గోదావరి కాలువల నుండి పంపింగ్ చేసి 3000 మిలియన్ లీటర్ల సామర్థ్యము గల సమ్మర్ స్టోరేజి ట్యాంక్ నందు నిలువ చేసి తదుపరి సదరు నీటిని ఏలూరు నగరము నందు గల 30 ఎం ఎల్ డి , బి ఎం ఎల్ డి ఫిల్టరేషన్ ప్లాంటులకు పంపింగ్ చేసి, నీటిని శుద్ధి చేసి తదుపరి నగరములో గల అన్ని ఓవర్ హెడ్ ట్యాంక్ లకు సరఫరా చేయుట జరుగుచున్నదని, జూన్ నెల 1వ తేదీ నుండి గోదావరి కాలువలను నీటి విడుదల చేసినప్పటికీ . కాలువ యందు పూడికలు తొలగింపు పని పూర్తికాని కారణముగా జూన్, 10వ తేదీ వరకు దెందులూరు సమ్మర్ స్టోరేజి ట్యాంక్ వద్దగల ఆఫీక్ ఛాంబర్ వరకు నీటి సరఫరా జరిగియుండలేదని . మరియు జూన్ 11 వ తేదీ నుండి నీటిని విడుదల చేసినప్పటికీ కాలువ నందు నీటి లెవెల్ 1.5 అడుగుల నుండి 2 అడుగుల లోపు మాత్రమే కాలువ ప్రవహించుచున్న కారణముగా చెరువు ను నింపుటకు పూర్తిస్థాయిలో మోటార్లను వినియోగించుటకు వీలుపడనందున పూర్తి స్థాయి చెరువు లెవెల్ 16 మీటర్లకు (3000 మిలియన్ లీటర్లు) గాను ప్రస్తుతము చెరువు లెవెల్ 8 మీటర్లు మాత్రమే ఉన్నందున చెరువు నందు నీరు 270 మిలియన్ లీటర్లు నిలువ ఉన్నదని మేయర్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. . ప్రస్తుతము ఉన్న నీటిని రోజువారి వాడకము 40 మిలియన్ లీటర్లు చొప్పున సుమారుగా 7 రోజులకు మాత్రమే సరిపోతాయని, . ప్రస్తుతము గోదావరి కాలువ యందు విడుదల అగుచున్న నీటిని దెందులూరు సమ్మర్ స్టోరేజి ట్యాంక్ ఆప్టిక్ ఛాంబర్ వద్దకు -వచ్చులోపు మధ్యలో గల స్టూయిస్ లను ఓపెన్ చేయుట కారణముగా సమ్మర్ స్టోరేజి ట్యాంక్కు నందు పూర్తిస్థాయి పంపింగ్ చేయుటకు సరిపడా నీరు కాలువ నందు ప్రవహించుట లేదన్నారు. ప్రస్తుతము ఎల్నినో ప్రభావము కారణముగా నీటి సరఫరాకు పై నుండి నీటి విడుదల తక్కువగా ఉన్నందున, సమ్మర్ స్టోరేజి ట్యాంక్ నందు నీరు నిలువ లేనందున, ప్రస్తుతము ఉన్న నీటి నిల్వలు 7 రోజులకు మాత్రమే సరిపడునందున అత్యవసర ప్రాతిపదికన దెందులూరు సమ్మర్ స్టోరేజి ట్యాంక్ త్రాగునీటి సరఫరా కు గోదావరి కాలువ ద్వారా వస్తున్న నీటిని మార్గమధ్యంలో ప్రక్కకు తరలించకుండా నియంత్రించడం తో పాటు . దెందులూరు సమ్మర్ స్టోరేజి ట్యాంక్ పూర్తిస్థాయిలో నింపుకునేందుకు వెసులుబాటు కల్పించేలా నీటిని విడుదల చేసి ఏలూరు నగరమునకు త్రాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా నివారించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కలెక్టర్ ను మేయర్ కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వెంటనే స్పందించి నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డిప్యూటీ మేయర్ కర్రీ శ్రీనివాసరావు,మాజీ డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు,చోడే వెంకటరత్నం, కార్పొరేటర్లు జిన్నూరు కనక నరసింహారావు, సబ్బన శ్రీనివాసరావు,ఎర్రంశెట్టి నాగబాబు, కల్వకొల్లు సాంబ, బత్తిన విజయ్ కుమార్, మహమ్మద్ ఇలియాస్ పాషా, దేవరకొండ శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# తాళ్లపాలెం అండర్ బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

## అధికారులకు మంత్రి కందుల దుర్గేష్ ఆదేశం



**ప్రజా భూమి ప్రతినిధి -నిడదవోలు**

నాలుగు రోజుల రాజస్థాన్, న్యూఢిల్లీ పర్యటనలను దిగ్విజయంగా ముగించుకుని నిడదవోలు క్యాంప్ కార్యాలయానికి చేరుకున్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ నియోజకవర్గ సమస్యలపై వెంటనే సమీక్ష చేపట్టారు.గత కొన్ని రోజులుగా తాళ్లపాలెం అండర్ బ్రిడ్జి వద్ద నిలిచిపోతున్న వర్షపు నీటి సమస్యపై సంబంధిత అధికారులతో మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వర్షపు నీటిని వెంటనే బయటకు తోడేసేందుకు అవసరమైన మోటార్లను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. పరిసర ప్రాంతాల చేలు, కాలువల నుండి నీరు బ్రిడ్జిలోకి చేరకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడంతో పాటు, నీరు సజావుగా బయటకు వెళ్లేలా పైప్లైన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. తాడేపల్లిగూడెం వెళ్లే మార్గంలో ప్రయాణికులు, వాహనదారులకు రాకపోకల ఇబ్బందులు లేకుండా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఇటీవలే ముంబయి పర్యటనలో ఉన్న సమయంలో కూడా మంత్రి దుర్గేష్ వీడియో కాల్ ద్వారా స్పందించి, జిల్లా అధికార యంత్రాంగంతో పాటు కూటమి నాయకులను క్షేత్రస్థాయి పరిశీలనకు పంపిన విషయం విదితమే. రాబోయే రోజుల్లో రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన స్పష్టంగా ఆదేశించారు. ఈ అత్యవసర సమీక్షా సమావేశంలో ఎంపీడీవో, జలవనరుల శాఖ ఏఈ , రైల్వే, ఆర్ అండ్ బీ అధికారులు మరియు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అన్ని కేజీబీవీల్లో ఐసీటీ ల్యాబ్స్, స్మార్ట్ క్లాస్‌రూమ్స్ పూర్తి: కేంద్రం



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

ఆంధ్రప్రదేశ్‌లోని 497 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఐసీటీ ల్యాబ్స్, స్మార్ట్ క్లాస్‌రూమ్స్ ఏర్పాటు పూర్తయిందని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి తెలిపారు. పార్లమెంట్‌లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు ఆయన ఈ వివరాలు వెల్లడించారు. దేశవ్యాప్తంగా కేజీబీవీల్లో ఐసీటీ ల్యాబ్స్, స్మార్ట్ క్లాస్‌రూమ్స్ ఏర్పాటు 70 శాతం పూర్తికాగా, ఆంధ్రప్రదేశ్‌లో 100 శాతం పూర్తయిందన్నారు. బాలికలకు నాణ్యమైన విద్య, డిజిటల్ నైపుణ్యాలు అందించడమే లక్ష్యంగా ఈ సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే కేజీబీవీల అభివృద్ధిలో భాగంగా అదనపు వసతి గృహాలు, మరుగుదొడ్లు, గ్రంథాలయాలు, క్రీడా సౌకర్యాలు తదితర మౌలిక వసతులను కూడా మెరుగుపరుస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

# కూటమి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపు.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. అమరావతిలో నిర్వహించిన యూనిట్ ట్రైనింగ్ క్లాస్' (క్యాడర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్) లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించడం పార్టీ శ్రేణుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులు, అమరావతి రాజధాని నిర్మాణం, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే, మరోవైపు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని అన్నారు. ఈ రెండు అంశాలను



ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లి ప్రభుత్వ పనితీరును వివరించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నైతిక విలువలతో విద్య బలోపేతమే లక్ష్యం

**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి సమీపంలోని డాక్టర్ ఆర్వీఆర్ ఎన్ఆర్ఐ సాంకేతిక విశ్వవిద్యాలయంలో జూలై 21 నుంచి 28 వరకు ఎనిమిది రోజుల పాటు నైతిక మానవ విలువలపై అధ్యాపకుల శిక్షణ కార్యక్రమం ప్రారంభ మైంది. ఈ సందర్భంగా ఛాన్సలర్ ఆర్. వెంకట్రావు, వైస్ ఛాన్సలర్ కె.ఆర్.ఎస్. సాంబశివరావు మాట్లాడుతూ నైతిక విలువలను విద్యా విధానంలో భాగంగా చేసేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి అధ్యాపకులు పాల్గొనడం ఆనందదాయకమని ప్రొ వైస్ ఛాన్సలర్ సి.



నాగభాస్కర్ పేర్కొన్నారు. శర్మిలా ఆస్థానా, రాజుల్ ఆస్థానా, కె. శేషమహేశ్వరమ్మ నైతిక విలువల ప్రాధాన్యంపై శిక్షణ అందించారు. కార్యక్రమంలో సీఈఓ ఎం. తేజ్ సాయి, ప్రొ వైస్ ఛాన్సలర్ జి. సాంబశివరావు, రిజిస్ట్రార్ బి. రాఘవరావు, విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ వితరణ



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పాలకొల్లు పట్టణ పరిధిలో గల జి వి ఎస్ వి ఆర్ ఎం మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ లో అద్దేపల్లి గంగరాజు సత్రం ఆధ్వర్యంలో నేడు విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు నందిని మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటునందిస్తూ ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న అద్దేపల్లి గంగరాజు సత్రం నిర్వాహకులకు అద్దేపల్లి మోహన్ దాస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ, అద్దేపల్లి గంగరాజు సత్రం విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేయడమే కాకుండా, పేద విద్యార్థులకు ఉచిత భోజనాలు, పాఠశాల బ్యాగుల పంపిణీ, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, మహిళలకు వస్త్రదానం, ఉచిత హోమియో వైద్య సేవలు, వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు వంటి అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ సమాజానికి విశేష సేవలు అందిస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్, ఉపాధ్యాయులు మధుసూదన్, లీలాకుమారి, నందిని పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు అద్దేపల్లి గంగరాజు సత్రం నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రతిభావంతులైన పేద విద్యార్థినులకు వాకర్స్ క్లబ్, పాలకొల్లు 30 వేల రూపాయల ఆర్థిక సాయం



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పెనుగొండ మండలం కాకిలేరు గ్రామానికి చెందిన జవ్వాది లక్ష్మీ ప్రశాంతి మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ లో 470 మార్కులకు 466 మార్కులు సాధించింది. రెండవ సంవత్సరం ఫీజు చెల్లించలేని పరిస్థితిని ఉపాధ్యాయులు వాకర్స్ క్లబ్ పాలకొల్లు దృష్టికి తీసుకురావడం తో క్లబ్ సభ్యులు సమకూర్చిన మొత్తం నుండి ఆమెకు 20 వేల రూపాయలు అదే విధం గా పాలకొల్లు పట్టణం బివిఆర్ ఎమ్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి లో 576 మార్కులు పొంది ట్రిపుల్ ఐటీ ఇడుపుల పాయ లో సీట్ సాధించిన షేక్ నస్రత్ బేగం కుటుంబానికి కళాశాలలో చేర్చడానికి అవసరమైన ఆర్థిక స్థోమత లేని పరిస్థితి తెలియడం తో ఆ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు క్లబ్ సభ్యులతో కలిసి మంగళవారం ఉదయం కొత్త కుళాయి చెరువు వద్ద అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, జవ్వాజి కల్యాణ్, కఠారి నాగేంద్ర కుమార్, సోమంచి శ్రీనివాస శాస్త్రి, ధనాని సూర్యప్రకాష్, టంగుటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసిన నిడదవోలు దస్తావేజుల లేఖర్ల సంఘం ప్రతినిధులు

సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి దుర్గేష్ హామీ..దుష్ప్రచారాలు నమ్మవద్దని హితవు



**ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు**

ప్రజలకు మెరుగైన రిజిస్ట్రేషన్ సేవలు అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం మంత్రి కందుల దుర్గేష్ ను నిడదవోలు దస్తావేజుల లేఖర్ల సంఘం ప్రతినిధులు కలిసి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నంబర్ 396ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత కొన్ని దశాబ్దాలుగా తాము లేఖర్ల వృత్తిలో ఉన్నామని, ప్రజల ఆస్తులకు సంబంధించి, క్రయ విక్రయాలకు సంబంధించి ఎంతో సేవలు నిర్వర్తిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో వల్ల తమకు, డీటీపీ ఆపరేటర్ల మనుగడకు ప్రమాదం ఏర్పడే అవకాశమున్న నేపథ్యంలో తాము పెన్ డౌన్ కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో లేఖర్ల విజ్ఞప్తి మేరకు ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని,కొందరు చేసే దుష్ప్రచారాలను నమ్మవద్దని మంత్రి దుర్గేష్ వారికి తెలిపారు.

# మృతుల కుటుంబాలకు తెలుగుదేశం నాయకుల ఆర్థిక సాయం

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలంలోని కృష్ణవరం గ్రామానికి చెందిన పామర్తి సోమయ్య, కలపాల పందు అనారోగ్య కారణాలతో మంగళవారం ఉదయం మృతి చెందారు. వారి కుటుంబాలను తెలుగు దేశం పార్టీ నాయకులు పరామర్శించి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రెండు కుటుంబాలకు చెరో రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరబత్తిన జోషి, గరికముక్కు దావీదు, మసిముక్కు గంగరాజు, అడుసుమల్లి అప్పారావు, రాజులపాటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి



బుధవారం 22 జూలై 2026

## పరిహారం పెంచాలని తహసీల్దార్‌కు రైతుల వినతి



ప్రజాభూమి, ముదిగుబ్బ

మండలంలోని సానేవారిపల్లి గ్రామ పరిధిలో ఏర్పాటు చేస్తున్న హైటెన్షన్ విద్యుత్ టవర్లకు సంబంధించి భూముల నష్టపరిహారాన్ని ప్రస్తుత మార్కెట్ విలువకు అనుగుణంగా పెంచాలని కోరుతూ బాధిత రైతులు, కూటమినేతలు మంగళవారం ముదిగుబ్బ మండల తహశీల్దార్ ఉమా మహేశ్వరరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. హైటెన్షన్ విద్యుత్ టవర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతం సాధారణ ప్రభుత్వ భూమి కాదని, ప్రస్తుతం నివాస స్థలాలు, వాణిజ్య అవసరాలకు అనువైన కమర్షియల్ ప్రాంతంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. ఇలాంటి ప్రాంతాలకు సాధారణ ప్రభుత్వ భూములకు వర్తించే పరిహారాన్ని నిర్ణయించడం వల్ల తమకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత మార్కెట్ ధరను పరిగణనలోకి తీసుకుని బాధిత రైతులకు, భూ యజమానులకు తగిన నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఈ అంశాన్ని జిల్లా, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని తహసీల్దార్‌ను విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన తహశీల్దార్ మహేశ్వరరెడ్డి, రైతుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముదిగుబ్బ మండల కన్వీనర్ తుమ్మల మనోహర్, బండి మల్లికార్జున, మాదాసు గంగాద్రి, తోలేటి ఆదినారాయణరెడ్డి, కుల్లాయప్ప, మర్తాడు రామ్మోహన్, తలపుల శ్రీనివాసులు, పన్నా రమేష్, బాధిత రైతులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలని వక్తలు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని యస్.డి.జి.యస్. డిగ్రీ కళాశాలలో భారతీయ విశ్వ విద్యాలయాల ఆదేశాను సా రం ఈ నెల 15 నుండి సెప్టెంబర్ 15 వరకు జరిగే, జాతీయ విద్యార్థి పర్యావరణ ప్రచార, విస్తరణ పోటీలలో భాగంగా కళాశాల యన్.యస్.యస్ యూనిట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పోలయ్య మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. పర్యావరణం మానవులకు అవసరమైన ముడి పదార్థాలను అందిస్తుందని, భూతాపాన్ని తగ్గించి జీవకోటి మనుగడ కొనసాగించడానికి దోహదపడుతుందని తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకువెళదామని, ఆకుపచ్చని చెట్లను భావితరాలకు బహుమతిగా ఇస్తామని పేర్కొన్నారు. కళాశాల పూర్వ విద్యార్థి గణేష్ కళాశాలకు మొక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త బి.రాజన్న, కామర్స్ అధ్యాపకురాలు కళ్యాణి, ఆంగ్ల అధ్యాపకులు కావలి శ్రీనివాసుల, హిందీ అధ్యాపకురాలు ఆశాబీ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వరుసగా రెండవ రోజు "ప్రజాదర్బార్" ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..

**– : అనంతపురం నగరంలోని రామ్ నగర్ లో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో "ప్రజా దర్బార్" నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్..**



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం నగరంలోని రామ్ నగర్ లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో వరుసగా రెండవ రోజు మంగళవారం "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని మంత్రి పయ్యావుల కేశవ్ నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో వివిధ రకాల ప్రజా సమస్యలపై ప్రజలు, నాయకుల నుంచి వినతి పత్రాలను మంత్రి పయ్యావుల కేశవ్ స్వీకరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యేక దృష్టి సారించి పని చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తూ.. అనేక అభివృద్ధి పనులు చేయడం జరుగుతోందని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు, నాయకులు, ప్రజల సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి, ఎలాంటి ఆలస్యం కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణం చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

## పిజిఆర్ఎస్ పై క్యూఆర్ కోడ్ సద్వినియోగం చేసుకోవాలి

### - ఎంపిడిఓ కుళాయమ్మ

ప్రజాభూమి, వేంపల్లె

ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ(పిజిఆర్ఎస్)పై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ సేకరించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ కుళాయమ్మ సూచించారు. పిజిఆర్ఎస్ సేవలపై ప్రజల అభిప్రాయాలను సేకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రభుత్వం ఈ డిజిటల్ వ్యవస్థను ఫిర్యాదుల పరిష్కార నాణ్యతను పెంచేందుకు, పారదర్శకత తీసుకు వచ్చేందుకు క్యూఆర్ కోడ్ విధానం ఉపయోగ పడుతుందని వెల్లడించారు. పిజిఆర్ఎస్ సేవలు పొందిన ప్రజలు తమ మొబైల్ ఫోన్ లతో క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి సేవలపై అభిప్రాయాలు, సూచనలు తెలియజేయాలని కోరారు.

## ఎంపీడీఓపై ఫిర్యాదుపై డిప్యూటీ సీఈఓ విచారణ



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) ఫణి రాజకుమారిపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా పంచాయతీ కార్యాలయ డిప్యూటీ సీఈఓ రామచంద్ర మంగళవారం విచారణ నిర్వహించారు. మండల అధ్యక్షురాలు జ్యోతి వెంకటమ్మ ప్రతినిధి చంద్ర చేసిన ఫిర్యాదు మేరకు ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకున్న ఆయన, ఎంపీడీఓ ఫణి రాజకుమారి, చంద్రలను విడివిడిగా విచారించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఈఓ రామచంద్ర మాట్లాడుతూ, విచారణలో వెలుగులోకి వచ్చిన అంశాల ఆధారంగా సమగ్ర నివేదికను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని తెలిపారు. ఈ విచారణలో డీఎల్‌డీఓ వెంకటసుబ్బయ్య, సీఈఓ కార్యాలయ సిబ్బంది భాస్కర్ రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ సోమశేఖర్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తగదు

### -విద్యార్థులపై లాఠీచార్జి, అక్రమ అరెస్టులు అమానుషం -ఐక్య విద్యార్థి సంఘాల నిరసన



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఛలో పార్లమెంట్ కార్యక్రమంలో విద్యార్థులపై లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం, అక్రమ అరెస్టులకు పాల్పడిన కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు ఖండించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం పట్టణంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎఫ్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ, న్యూఢిల్లీ జంతర్ మంతర్‌లో నిర్వహించిన ఛలో పార్లమెంట్ ను శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం, అక్రమంగా అరెస్టులు చేయడం తగదన్నారు. నీట్ పరీక్ష అవకతవకలు, పరీక్షా వ్యవస్థలో పెరుగుతున్న అవినీతి, విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలపై న్యాయం కోరుతూ దేశం నలుమూలల నుంచి వేలాది మంది విద్యార్థులు, యువత జంతర్ మంతర్‌కు చేరుకుని పార్లమెంట్ వైపు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారని, అయితే న్యాయమైన డిమాండ్లపై స్పందించాల్సిన కేంద్ర ప్రభుత్వం భారీ పోలీసు బలగాలను మోహరించి, బ్యారికేడ్లు ఏర్పాటు చేసి విద్యార్థులను అడ్డుకోవడంతో పాటు లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం చేసి, అనేక మందిని అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం సిగ్గుచేటన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం దమనకాండకు దిగడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. లాఠీలు, అరెస్టులు, నిర్బంధాలతో విద్యార్థి ఉద్యమాలను అణచివేయలేరని, కేంద్ర ప్రభుత్వం వెంటనే అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులందరిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అక్రమంగా నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని, లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి లేకపోతే దేశ పెద్ద ఎత్తున అన్ని విద్యార్థి ప్రజా సంఘాలను కలుపుకొని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు అనుదీప్, బద్రీనాథ్, నాగేంద్ర, లోకేష్, అభి, అనిల్, మహేష్, మనోహర్, నంజుండేశ్వర, ఆకాష్, యశ్వంత్, వలీసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించి ప్రతిష్ట ఇనుమడింప చేయాలి -అమరావతి చాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం





ప్రజాభూమి, హిందూపురం టౌన్

యువత క్రీడల్లో రాణించి ఈ ప్రాంత కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయాలని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నియోజకవర్గస్థాయి అమరావతి ఛాంపియన్ షిప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. అమరావతి ఛాంపియన్షిప్ -2026 లో భాగంగా పాల్గొనే నియోజకవర్గ స్థాయి క్రీడాజట్లను 12 విభాగాలలో ఎంపిక చేసే నిమిత్తం ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు, చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా వుంటూ క్రీడల పట్ల అభ్యసనం పెంచుకోవాలన్నారు. క్రీడల్లో రాణించడం వల్ల ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. యువతను క్రీడల్లో తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సైతం ఈ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎన్నో చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎంపికైన జట్లు జిల్లా స్థాయిలో కూడా రాణించి రాష్ట్రస్థాయిలో హిందూపురం కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయాలని తెలిపారు. అనంతరం అమరావతి ఛాంపియన్ షిప్ గోడపత్రికలను విడుదల చేశారు. కాగా 12 క్రీడాంశాలలో 17 సంవత్సరంలోపు, 23 సంవత్సరంలోపు బాల, బాలికలు ఎంపిక పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఎంపికైన క్రీడాజట్లు త్వరలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, పట్టణ టిడిపి అధ్యక్షులు వెంకటేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థనారాయణ రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కిషోర్, ఎంజీఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగ నాయకులు, ఫిజికల్ డైరెక్టర్ లోకనాథ్, క్రీడా పోటీల నియోజకవర్గ ఇన్చార్జి సురేష్ బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రశ్నార్థకంగా దస్తావేజు లేఖరుల వృత్తి

- ఉమ్మడి అనంతపురం జిల్లాలో 21 కార్యాలయాలు... 10 వేల కుటుంబాలు...
- ఒకే జీవోతో జీవన సంక్షోభం..
- ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దస్తావేజు లేఖరుల డిమాండ్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను నమ్ముకుని జీవనం సాగిస్తున్న దస్తావేజు లేఖరుల ఉపాధిపై పిడుగు పడనుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.396 ఉమ్మడి అనంతపురం జిల్లాలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాల బతుకుల్లో ఆందోళన రేపుతోంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సమూల మార్పులు తీసుకొనస్తూ ప్రభుత్వం ప్రైవేట్ భాగస్వామ్యంతో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం దస్తావేజు లేఖరుల వృత్తికే చరమగీతం పాడే చర్యగా సంఘాలు అభివర్ణిస్తున్నాయి. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా దస్తావేజు లేఖరులు, అనుబంధ వృత్తిదారులు డిమాండ్ చేస్తున్నారు. దశాబ్దాలుగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో జరిగే ప్రతి రిజిస్ట్రేషన్ ప్రక్రియకు దస్తావేజు లేఖరులే ప్రధాన ఆధారం. భూములు, ఇళ్లు, వ్యవసాయ భూములు, గిఫ్ట్ డీడ్లు, సెటిల్‌మెంట్‌లు, మార్టిగేజ్‌లు, పవర్ ఆఫ్ అటార్నీలు, వారసత్వ పత్రాలు వంటి అన్ని రకాల డాక్యుమెంట్లను చట్టపరంగా లోపాలు లేకుండా రూపొందించి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు అందించడం వారి బాధ్యత. దస్తావేజు లేఖరుల అనుభవం, చట్ట పరిజ్ఞానం ఆధారంగానే వేలాది ఆస్తుల రిజిస్ట్రేషన్లు ఇప్పటి వరకు సజావుగా కొనసాగుతున్నాయని వృత్తిదారులు చెబుతున్నారు. ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో 396 ప్రకారం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల తయారీ కోసం ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రత్యేక రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు ఏర్పాటు చేయనుంది. ప్రజలు ఇకపై తమ డాక్యుమెంట్లను ఈ కేంద్రాల్లోనే తయారు చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ విధానం పూర్తిగా అమల్లోకి వస్తే దస్తావేజు లేఖరుల అవసరం లేకుండా పోయే ప్రమాదం ఉందని సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

**21 కార్యాలయాలు... 10 వేల కుటుంబాల జీవనాధారం**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం జిల్లాలో 12, శ్రీసత్యసాయి జిల్లాలో 9 కలిపి మొత్తం 21 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. ఈ కార్యాలయాల పరిధిలో దస్తావేజు లేఖరులు, వారి సహాయకులు, స్టాంపు వెండర్లు, డీటీపీ ఆపరేటర్లు, కంప్యూటర్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, ఫోటో స్టూడియోలు, నోటరీ సేవలు, చిన్న టీ దుకాణాలు, స్టేషనరీ దుకాణాలు వంటి అనేక అనుబంధ వృత్తులపై ఆధారపడి సుమారు 8 వేల నుంచి 10 వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఒక్క దస్తావేజు లేఖరి ఉపాధి కోల్పోతే అతనిపై ఆధారపడిన మరో నలుగురు నుంచి ఐదుగురు వరకు జీవనోపాధి దెబ్బతింటుందని వృత్తిదారులు చెబుతున్నారు.

**ఉపాధిపై డిజిటల్ కత్తి**

ప్రభుత్వం డిజిటల్ సేవలను ప్రవేశపెట్టడం తప్పుకాదని, అయితే దశాబ్దాలుగా ఇదే వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించకుండా వ్యవస్థను పూర్తిగా మార్చడం అన్యాయమని దస్తావేజు లేఖరులు పేర్కొంటున్నారు. సంప్రదాయ వృత్తులను కాపాడుతూ సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

**ప్రజల ఆస్తుల భద్రతపై సందేహాలు**

ప్రైవేట్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ద్వారా ప్రజల వ్యక్తిగత సమాచారం, ఆస్తులకు సంబంధించిన కీలక పత్రాలు నిర్వహించబడనున్న నేపథ్యంలో గోప్యత, భద్రత అంశాలపై కూడా పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆస్తులకు సంబంధించిన సున్నితమైన వివరాలు ప్రైవేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లడం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశాన్ని కొందరు న్యాయ నిపుణులు కూడా ప్రస్తావిస్తున్నారని దస్తావేజు లేఖరుల సంఘాలు పేర్కొంటున్నాయి.

**జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు**

జీవో 396ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద దస్తావేజు లేఖరులు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. పెన్‌డౌన్‌లు, ధర్నాలు, వినతిపత్రాల సమర్పణ వంటి కార్యక్రమాలు కొనసాగిస్తున్న వారు ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

**52 ఏళ్లుగా ఇదే వృత్తి... ఇప్పుడు బతుకే ప్రశ్నార్థకం-- సీనియర్ దస్తావేజు లేఖరి రామ్ ప్రసాద్ రావు**

1974 నుంచి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను నమ్ముకుని దస్తావేజు లేఖరిగా జీవనం సాగిస్తున్నాను. ఈ వృత్తిలో నాకు 52 ఏళ్ల అనుభవం ఉంది. వేలాది కుటుంబాల ఆస్తులను చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేయించేందుకు అవసరమైన దస్తావేజులను తయారు చేశాం. ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న ఈ వృత్తిని ఒక్క జీవోతో అంతం చేయడం బాధాకరం. డిజిటల్ సేవలను తీసుకురావడాన్ని మేము వ్యతిరేకించడం లేదు. అయితే దశాబ్దాలుగా ప్రభుత్వానికి సేవలందించిన దస్తావేజు లేఖరులను పూర్తిగా పక్కన పెట్టడం సరైన నిర్ణయం కాదు. కొత్త విధానంలో మాకూ అవకాశం కల్పించాలి. లేకపోతే వేలాది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వం వెంటనే జీవో 396ను పునఃసమీక్షించి దస్తావేజు లేఖరుల ప్రయోజనాలను కాపాడాలి.



**జిఓ అమలు చేస్తే కుటుంబాలు రోడ్డు పాలు**

**కే.హరీష్, అసోసియేషన్ అధ్యక్షులు**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 396 అమలైతే దస్తావేజు లేఖరుల వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమై, వేలాది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని దస్తావేజు లేఖరుల అసోసియేషన్ అధ్యక్షులు కే. హరీష్ ఆందోళన వ్యక్తం చేశారు. దస్తావేజు లేఖరులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నారు. చట్టపరమైన అవగాహనతో డాక్యుమెంట్లు రూపొందించి ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తున్నారు. అలాంటి వ్యవస్థను పక్కనపెట్టి ప్రైవేట్ భాగస్వామ్యంతో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం సమంజసం కాదు. డిజిటల్ సేవలను ప్రవేశపెట్టినా, దస్తావేజు లేఖరులను అందులో భాగస్వాములను చేయాలి. లేకపోతే వేలాది కుటుంబాల జీవనాధారం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది అని తెలిపారు.



## షైనీస్టార్ అవార్డులు అందుకున్న ఎల్.ఆర్.జి. విద్యార్థులు

### -అభినందించిన యాజమాన్యం, అధ్యాపకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని ఎల్.ఆర్.జి. విద్యా సంస్థకు చెందిన విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షైనీస్టార్ అవార్డులను దక్కించుకున్నారు. కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్ర మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే సింధూర రెడ్డిల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఒక్కో విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల నగదు తో పాటు మెడల్, ప్రశంసా పత్రం అందజేసినట్లు ప్రిన్సిపాల్ బ్రహ్మచారి తెలిపారు. కళాశాలలో బైపీసీ విభాగంలో చంద్ర చేతన 988/1000, ఎంఇసి విభాగంలో డి.హన్సిక 978/1000 ఎన్.ఎస్. సౌమ్య 976/1000, కే.గౌతమి 978/1000, సిఇసి విభాగంలో అంజు నికాత్ 971/1000 సాధించి ప్రతిపా పురస్కారాలకు ఎంపికైనట్లు తెలిపారు. అవార్డులను సాధించిన విద్యార్థులను ఎల్.ఆర్.జి విద్యాసంస్థల కార్యదర్శి కే. బాలసుందరం, అకాడమీ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, ఏవో సంజీవరెడ్డి , అధ్యాపకులు అభినందించారు.

## దాసుకుప్పం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు

### 40 మంది విద్యార్థులకు ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తి



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసు కుప్పం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల సౌకర్యార్థం ఒకరోజు ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆధార్ నమోదు ప్రత్యేక డ్రైవ్లో భాగంగా మంగళవారం సంబంధిత అధికారులు ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పలువురు విద్యార్థు లు వివరాలను సమర్పించి ఆధార్ నమోదు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎంఈఓ రవి ఆధార్ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు సంబంధించిన నమోదు ప్రక్రియను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ రవి మాట్లాడుతూ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రంలో 40 మంది విద్యార్థులు ప్రజలు కూడా ఆధార్ నమోదు చేసుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా కొత్త ఆధార్ నమోదు,చిరునామా మార్పు,వేలిముద్రల అప్డేట్ వంటివి సంబంధిత డిజిటల్ అసిస్టెంట్ చేశారు.కాగా బుధవారం మదనబెడు జడ్పీ ఉన్నత పాఠశాలలో కూడా ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఎంఈఓ రవి చెప్పారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

బుధవారం 22 జూలై 2026


# నీట్ పేపర్ వరుస లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి: ఏఐఎస్ఎఫ్ డిమాండ్

## నీట్ పేపర్ లీకేజీ పై ఢిల్లీ విద్యార్థులపై దాడులు చేయించడం సిగ్గుచేటు ఏఐఎస్ఎఫ్

ప్రజాభూమి పోరుమామిళ్ల :
ఢిల్లీలో విద్యార్థులపై జరుగుతున్న దాడులు ఆపాలని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి జేబీ ఉల్లా,కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్న తీరు పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పోరుమామిళ్ల మండల సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ కాలేజీ ఆవరణ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, సోను వాంగ్ చుక్ పట్ల బిజెపి,,ఆర్ఎస్ఎస్ చేస్తున్న తీరు,వరుసగా జరుగుతున్న నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, 12 సంవత్సరాల పాలనలో 29 సార్లు నీట్ పేపర్ లీకేజీ,అవినీతి, అక్రమాలకు కేంద్రంగా మారిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ)ను రద్దు చేసి పారదర్శకమైన పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమారవద్దని,దేశవ్యాప్తంగా నెల రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 20 రోజులు విద్యార్థులు, దీక్షలు చేస్తు,యువత, ప్రజాస్వామ్య శక్తులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. దేశ అభివృద్ధి కోసం తన




జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ ఇంజనీర్, పర్యావరణవేత్త సోను వాంగ్ చుక్ ఇరవై రోజులుగా ప్రాణాలను పణంగా పెట్టి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కనీస మానవత్వం కూడా చూపకపోవడం అమానుషమన్నారు.విద్యార్థుల "చలో పార్లమెంట్" కార్యక్రమంలో లక్షలాది మంది యువత శాంతియుతంగా పాల్గొంటే, వారిని చర్చలకు ఆహ్వానించాల్సిన ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పి లాఠీలతో విచక్షణారహితంగా కొట్టించడం, విద్యార్థినులని కూడా చూడకుండా ఈడ్చిపారేయడం, గొంతులు నొక్కడం, నేలకేసి పడేయడం, పిడిగుద్దులతో, బూట్లతో, బలవంతంగా దాడులు చేయించడం ప్రజాస్వామ్య భారతదేశంలో అత్యంత సిగ్గుచేటు ఘటన అని తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలో లాఠీచార్జీలో పాల్గొన్నది పోలీసులు అనే పేరుతో ఉన్న చట్ట పరిరక్షకులా? లేక అధికార పార్టీకి సేవ చేసే రౌడీ మూకలా? ఆర్ఎస్ఎస్ కార్యకర్తలా? అనే ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యను హక్కుగా కాకుండా కార్పొరేట్ వ్యాపారంగా మార్చిన విధానాలే నేటి నీట్ కుంభకోణాలకు మూల కారణమని ఆయన విమర్శించారు. ప్రభుత్వ విద్యను బలహీనపరిచి, కార్పొరేట్ విద్యాసంస్థలు, వేల కోట్ల రూపాయల కోచింగ్ సెంటర్ల వ్యాపారాన్ని ప్రోత్సహిస్తూ విద్యార్థులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని అన్నారు. కోచింగ్ మాఫియా, కార్పొరేట్ విద్యా వ్యాపారులు, వాటిని అరికట్టాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రేక్షక పాత్రపోషించడం దారుణమన్నారు. ప్రతి సంవత్సరం నీట్ పరీక్షల పేరుతో పేద, మధ్యతరగతి కుటుంబాలు లక్షల రూపాయలు కోచింగ్ సెంటర్లకు చెల్లిస్తూ అప్పుల పాలవుతున్నా, పరీక్షల పారదర్శకతను కూడా ప్రభుత్వం హామీ ఇవ్వలేకపోవడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ప్రశ్నాపత్రాలు లీక్ అవుతున్నాయి, విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో కూడా బాధ్యత వహించకుండా పదవులకు అతుక్కుపోవడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమే నన్నారు.దేశ భవిష్యత్తు అయిన విద్యార్థులను లాఠీలతో అణచివేయవచ్చని మోడీ ప్రభుత్వం భావిస్తే అది పెద్ద పొరపాటు, అహంకారంతో, అంధభక్తితో నడుస్తున్న అధికారాన్ని ప్రశ్నించే జెన్-జీ యువత తిరుగుబాటు ప్రారంభానికి "చలో పార్లమెంట్" కార్యక్రమమే నాంది పలికింది. ప్రజల ఆవేదనను లాఠీలతో అణచివేయడం ఏ ప్రభుత్వానికీ శాశ్వతంగా సాధ్యం కాదు. నీట్ పరీక్షలలో జరిగిన అక్రమాలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరపాలి. ఎన్‌టిఏను రద్దు చేసి పారదర్శకమైన జాతీయ పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి. విద్యను కార్పొరేట్ దోపిడీ నుండి కాపాడి, ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించే ప్రజానుకూల విద్యా విధానాన్ని అమలు చేయాలి. ఈ డిమాండ్లు నెరవేరే వరకు సిపిఐ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువత, ప్రజాస్వామ్య శక్తులతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు పీరయ్య ఏఐఎస్ఎఫ్, మండల సహాయ కార్యదర్శి సోహెల్,మండల నాయకులు సైఫ్, ఆరిఫ్, షాహుల్, మన్సుర్ , భాష, హనీఫ్, ఇలీజ్, నరసింహ, సుబ్బయ్య, వెంకటరమణ , అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# డెంగ్యూపై అప్రమత్తంగా ఉండాలి..

## - పరిసరాల పరిశుభ్రతే రక్షణ: వైద్య సిబ్బంది

ప్రజాభూమి, సిద్ధవటం: డెంగ్యూ వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా సిద్ధవటం మండలం వెలుగుపల్లి గ్రామంలో మంగళవారం పి.కొత్తపల్లి వైద్యాధికారి డాక్టర్ మురళీమోహన్ ఆధ్వర్యంలో డెంగ్యూపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ దోమల



నివారణకు ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డెంగ్యూ జ్వరంపై అపోహలకు తావివ్వకుండా అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులను నివారించడంలో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత కీలకమని తెలిపారు. జ్వరం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే సమీప ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ లోకేశ్వరి, ఆరోగ్య కార్యకర్త ఆదిలక్ష్మిదేవి, ఆశా వర్కర్లు భారతి, పద్మ, కళావతి, 104 వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికల విద్య, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి: సీడీపీవో సుగుణ

ప్రజాభూమి, సిద్ధవటం: కడప ఐసీడీఎస్ అర్బన్ ఇన్‌చార్జి సీడీపీవో సుగుణ ఆధ్వర్యంలో మంగళవారం సిద్ధవటం ఎగువపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 'బేటీ బచావో--బేటీ పడావో' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ, బాలికలను విద్యావంతులను చేయడం ద్వారా కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. బాలికలపై



వివక్షను నిర్మూలించి, వారికి విద్య, ఆరోగ్యం, భద్రతలో సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, బాలికల అక్రమ రవాణా, మధ్యలోనే చదువు మానివేయడం వంటి సమస్యలు ఎదురైతే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్--1098కు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు బాలికల చదువుకు ప్రోత్సాహం అందించి, వారి సాధికారతకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత, అంగన్‌వాడీ సూపర్వైజర్లు శ్రీవిద్య, దీప, ఉపాధ్యాయులు, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జలుబు, దగ్గును నిర్లక్ష్యం చేయొద్దు..

## -వెంటనే వైద్యులను సంప్రదించండి: డా. చిరంజీవి రెడ్డి

ప్రజాభూమి, సిద్ధవటం: జలుబు, దగ్గు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సిద్ధవటం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ చిరంజీవి రెడ్డి సూచించారు. మంగళవారం ప్రభుత్వ వైద్యశాలలో ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కాల్చి చల్లార్చిన తాగునీటిని మాత్రమే వినియోగించాలని సూచించారు. జలుబు, దగ్గు లక్షణాలు



కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల సలహా మేరకు చికిత్స పొందాలని చెప్పారు. కోవిడ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రిలో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రజలు అపోహలకు తావివ్వకుండా అప్రమత్తంగా ఉంటూ ఆరోగ్య నియమాలు పాటించాలని సూచించారు.

# కోవిడ్‌పై ఆందోళన వద్దు..

## - వ్యాక్సిన్ తీసుకున్నవారు ఆరోగ్యంగా ఉంటారు: డా. ప్రసన్నకుమార్

ప్రజాభూమి, సిద్ధవటం: కోవిడ్‌పై ప్రజలు అనవసర ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అందించిన కోవిడ్ వ్యాక్సిన్ తీసుకున్నవారు ఆరోగ్యంగా ఉంటారని సిద్ధవటం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ప్రసన్నకుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆయుష్ వైద్యంలో అనేక వ్యాధులకు



సమర్థవంతమైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, అవసరమైన సందర్భాల్లో మాస్కు ధరించాలని సూచించారు. కోవిడ్‌పై అపోహలకు తావివ్వకుండా అప్రమత్తంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# షైనింగ్ స్టార్స్ అవార్డులు అందుకున్న శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థినులు

## - పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు- కరెస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు జూటూరు రజిత, కె. షైనీ రోషిణి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన షైనింగ్ స్టార్స్-2026 కార్యక్రమంలో రాష్ట్రస్థాయి అవార్డులను అందుకుని పాఠశాలకు గర్వకారణంగా నిలిచారని ఆ పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి తెలిపారు. 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం కడపలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఐఏఎస్ సత్కరించి,



విజేతలకు మెడల్, ప్రశంసాపత్రం, రూ.20 వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, జిల్లా విద్యాశాఖాధికారి, తదితర అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. తమ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల అంకితభావంతో కూడిన బోధన వల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు. అనంతరం మేనేజింగ్ డైరెక్టర్లు బి. చేతన్ రెడ్డి, బి. చైతన్య రెడ్డి విజేతలను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ప్రజా సమస్యలపై పోరాటమే హ్యూమన్ రైట్స్ లక్ష్యం: డాక్టర్ ఎం.యు. దువా

ప్రజాభూమి పోరుమామిళ్ల, :
ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం.యు. దువా ని ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో ఆల్ ఇండియా రైట్స్ సెక్రటరీ ఫణి రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ, ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, సంస్థ చేపట్టాల్సిన కార్యాచరణపై ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న, సెక్రటరీ ఫణి రావు, ఆఫీస్ సెక్రటరీ కె ప్రవీణ్, సభ్యులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.యు. దువా మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలపై దాడులు, మానభంగాలు, సాధారణ ప్రజలపై పెరుగుతున్న ఒత్తిళ్లు, సామాజిక అన్యాయాలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఆరోగ్యం, విద్య, ఉపాధి వంటి ప్రాథమిక అంశాలపై ప్రభుత్వాలు తగిన శ్రద్ధ చూపకుండా, ప్రజా సంక్షేమం కంటే రాజకీయ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్న పరిస్థితి కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. మానవ హక్కుల కార్యకర్తలు ప్రజలకు రాజ్యాంగబద్ధమైన హక్కులపై అవగాహన కల్పించాలని, గ్రామాలు, పట్టణాల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు సంబంధిత అధికారులను చట్టబద్ధంగా ప్రశ్నించడం, ఫిర్యాదులు చేయడం, అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం హ్యూమన్ రైట్స్ సభ్యుల బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత,




జవాబుదారీతనం పెరగాలంటే ప్రజలు మరియు హ్యూమన్ రైట్స్ సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు తెలుసుకుని వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో దేశంలోని ప్రస్తుత సామాజిక పరిస్థితులు, మహిళలు, చిన్నారుల భద్రత, విద్య, వైద్య సేవలు, పేద ప్రజల సంక్షేమం, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన చట్టపరమైన మార్గాలు, హ్యూమన్ రైట్స్ సభ్యులు ఎలాంటి అంశాలపై అధికారులను ప్రశ్నించాలి, ప్రజలకు ఎలా అండగా నిలవాలి వంటి పలు కీలక అంశాలపై డాక్టర్ ఎం.యు. దువా సభ్యులతో సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. సమావేశం అనంతరం సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రామతులశమ్మ జ్ఞాపకార్థం నూతన భవన నిర్మాణానికి రూ.50 వేల విరాళం

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని ప్రముఖ రామతులశమ్మ చిన్న పిల్లల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రవీంద్ర రెడ్డి తన తల్లి స్వర్గీయ రామతులశమ్మ జ్ఞాపకార్థం స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం కోసం రూ.50,000/- (యాభై వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. మంగళవారం ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ రవీంద్ర రెడ్డి ఈ విరాళాన్ని సేవాసమితి అధ్యక్షులు రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని ఆయన అన్నారు. తన తల్లి రామతులశమ్మ జ్ఞాపకాన్ని చిరస్థాయిగా నిలుపుకునేందుకు ఈ విరాళాన్ని అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో అవసరమైన మేరకు తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, నూతన మూడు అంతస్తుల భవన నిర్మాణంలో భాగంగా సమాజంలోని దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు వచ్చి సహకరిస్తుండటం హర్షణీయమన్నారు. డాక్టర్ రవీంద్ర రెడ్డి అందించిన విరాళం భవన నిర్మాణ పనులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఈ భవనంలో భవిష్యత్తులో నేత్రదాన సేకరణ కేంద్రం, రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, విద్యార్థులకు ఉచిత శిక్షణా కేంద్రం, యువత ,మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందుగా సేవాసమితి సభ్యులు డాక్టర్ రవీంద్ర రెడ్డిని దుశాల్వాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవ పట్ల ఆయన చూపుతున్న నిబద్ధతను అభినందించారు. సమాజ సేవకు అందించిన ప్రతి విరాళం భవిష్యత్ తరాలకు ఆశాకిరణంగా నిలుస్తుంది అని సేవాసమితి ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు సురేష్, రాఘవేంద్ర రెడ్డి, రాజు,చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఆస్తులు ప్రైవేటీకరణ వద్దు

## 11వ పీఆర్సీ బకాయిలు చెల్లించాలి ఏపీపీటీడీ జేఏసీ

### నాయకులు ఎంపీకి వినతి

ప్రజాభూమి,పులివెందుల
ఆర్టీసీ ఆస్తుల ప్రైవేటీకరణ వెంటనే నిలిపివేయాలని, 11వ పిఆర్సి బకాయిలను చెల్లించాలని ఏపీపీటీడీ జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏపీ పిటిడి జేఏసీ నాయకులు



మంగళవారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాస ప్రాంగణంలో ఆయనను కలిసి వినత పత్రాన్ని అందజేశారు. ఆర్టీసి ఉద్యోగులు తమ సమస్యలను మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని వారు ఆయనను కోరారు. అనంతరం జేఏసీ నాయకులు యు ఆర్ సి రెడ్డి, ఎం ఎం రెడ్డి లు మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బస్సులను ఏపీఎస్ఆర్టీసీ ద్వారానే కొనుగోలు చేసి సంస్థ ద్వారా నడపాలని , 11వ పి అర్ సి బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. 12వ పి ఆర్ సి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. స్త్రీ శక్తి పథకం విజయవంతం చేయుటకు 4000 బస్సులను కొనుగోలు చేసి, 1000 ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నా రు. 05 పెండింగ్ డి ఎ లను వెంటనే చెల్లించాలన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు.

# రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వ మరో ముందడుగు

## మారెడ్డి జోగిరెడ్డి,అజ్జుగుట్టు రఘునాథరెడ్డి

ప్రజాభూమి,సింహాద్రిపురం
పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారంసింహాద్రిపురం మండలంలోని మునల్‌రెడ్డిపల్లె గ్రామంలో రైతులకు కందుల విత్తనాల పంపిణీ అధికారులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా



తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వెంపల్లె టీడీపీ ఇన్‌చార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి పాల్గొని రైతులకు కందుల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి రైతుకు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని వారన్నారు. రైతులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని వారు తెలిపారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకుని, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు ఏవో రామాంజులరెడ్డి, ఏఈవో అభిలాష్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గండి క్షేత్రం శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

## - గండి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానానికి

### రూ.30,266 విరాళం

ప్రజాభూమి, చక్రాయపేట
గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి



భక్తులు విరాళాలు అందజేశారని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి సి. విశ్వనాథ్ తెలిపారు. ఆలంఖాన్ పల్లి (కడప)కు చెందిన పుట్లూరు సుధాకర్, ఆయన సతీమణి వాసవి, పిల్లలు దేవాన్ష్ హరిహరన్, శ్రీవైష్ణవి, లితిక్ష రూ.20,150 నగదు విరాళంగా సమర్పించారు. అలాగే దేవరాజుపల్లికి చెందిన కె. అయ్యవారురెడ్డి, ఆయన సతీమణి శ్రీలత, కుమారుడు నితీష్ రెడ్డి రూ.10,116 నగదు విరాళంగా అందజేశారు. విరాళాలను ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి సి. విశ్వనాథ్, ఆలయ చైర్మన్ కల్లూరి వెంకటస్వామి, ప్రధాన అర్చకుడు వి. కేసరిస్వామి సమక్షంలో స్వీకరించారు. అనంతరం దాతలకు ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సంచార జాతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే విజయశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.



ఎన్నో ఏళ్లుగా శాశ్వత నివాసాలు లేకుండా ఇబ్బందులు పడుతున్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయ శ్రీ పేర్కొన్నారు. నాయుడుపేట పట్టణం లోని అంబేద్కర్ భవనంలో సంచార జాతుల వారితో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, అధికారులతో కలసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు సంచార జాతుల వారు వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్న క్యాంటిన్ సమీపంలో సంచార జాతుల వారికి దుకాణాలు ఏర్పాటు చేసి వారికి అండగా ఉంటామని అర్హులైన ప్రతి ఒక్కరికి నివాస స్థలాలు ఇప్పించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్ల, అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు, ఆర్ఐ సాయితేజ, టీడీపీ పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, టిడిపి నాయకులు కట్ట రమణ రెడ్డి , నాయకులు పసల గంగప్రసాద్, పొట్లపూడి రాజేష్, నానబాల సుబ్బారావు, కృష్ణరెడ్డి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపాలెంలో మన ఊరు - మన బీజేపీ జెండా
## దేశం కోసం, ధర్మం కోసమే "పుట్టిన పార్టియే బీజేపీ"
## -కోలా ఆనంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ముఖ్యఅతిధిగా పాల్గొని, ఈ రోజు ఉదయం శ్రీకాళహస్తి మండలం లోని అమ్మపాలెం పంచాయతీ నందు బూత్ కమిటీ అధ్యక్షులు నిడిగంటి రామకృష్ణా రెడ్డి ఏర్పాటు చేసిన మన ఊరు - మన బీజేపీ జెండాను గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం "పుట్టిన పార్టీయే భారతీయ జనతా పార్టీ" అని కోలా ఆనంద్ గ్రామస్తులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ పథకాలు సమాజంలోని చిట్టచివరి వ్యక్తికి చేరడమే నరేంద్ర మోదీ సంకల్పమని మరియు భారత్ ను 2047 నాటికి ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలపడమే మోదీ గారి ధృడ నిశ్చయమని కోలా ఆనంద్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా కిషాన్ మోర్చా అధ్యక్షులు కునాటి నాగరాజు, మండల అధ్యక్షులు బాగిత్తి వెంకటేష్, బూత్ కమిటీ అధ్యక్షులు నిడిగింటి రామకృష్ణా రెడ్డి, తెలుగుదేశం నేతలు కందాటి వీరారాఘవ రెడ్డి, పొలంరెడ్డి బత్తిరెడ్డి, చంద్రారెడ్డి, రామిరెడ్డి, నిరంజన్ రెడ్డి, శివారెడ్డి, సిద్దగుంట సుధాకర్ రెడ్డి, కందాటి రాంబత్తిరెడ్డి, బీజేపీ నేతలు టి. చెంగలరాయ రెడ్డి, సుబ్రహ్మణ్యం రాజు, రాఘవులు నాయుడు, అబ్బాబట్లపల్లి శివా, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా పశు వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ సంస్థ ఆధ్వర్యంలో నేడు రేణిగుంట మండలం ర్ అగ్రహారం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మాన్ని పొదుపు సంఘాల సంచాలకులు నాగరాజు మరియు కరకంబాడి బ్రాంచ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె .రవి వారి ఆదేశాల ప్రకారం రాస్ మహిళా పొదుపు సంఘాల కుటుంబ సభ్యుల సౌకర్యార్థం రాస్ ట్రస్ట్ మెంబర్ ఏ . సుబ్బరత్నమ్మ పర్యవేక్షణలో ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో కేవీకే వెటర్నరీ డాక్టర్ అనూష పశువులకు వైద్య పరీక్షలు చేయడం జరిగింది. మొత్తం 56 పశువులకు గాను, 24 దూడలకు పిడుదులు, గోమార్లు, బొటాక్స్ మందులను స్ప్రే చేయడం జరిగింది, అలాగే 22 పశువులకు సాధారణ చికిత్సలు మరియు కట్టు ఇంజక్షన్లు 1 ఆవులకు వేయడం జరిగింది 9 ఆవులకు సులు పరీక్ష చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరం 17 కుటుంబాలకు ఉపయోగపడింది. అంతకుముందు ఏర్పాటు చేసిన సమావేశంలో పశువులకు తీసుకోవలసిన జాగ్రత్తలు, సీజనల్ వ్యాధులకు సంబంధించిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. అనారోగ్య పశువులకు ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ శిబిరంలో ట్రస్ట్ మెంబర్ సుబ్బరత్నమ్మ, రాస్ సిబ్బంది అన్బలగన్ ,రామానుజులు, శంకరయ్య, స్వాతి, జ్యోతి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపాండూరు గ్రామపంచాయతీ పరిధిలో గ్రావెల్ తరలింపుపై ప్రజల ఆందోళన

ప్రజాభూమి ప్రతినిధి సత్యవేడు.




సత్యవేడు నియోజకవర్గంలోని చిన్నపాండూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అపోలో టైర్స్ పరిశ్రమ ప్రాంతం నుంచి భారీ స్థాయిలో గ్రావెల్‌ను తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని రహదారులపై రోజూ వందలాది లోడ్ల గ్రావెల్ రవాణా జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, తమకు ఎంఆర్వో మరియు జిల్లా కలెక్టర్ అనుమతులు ఉన్నాయని సంబంధిత వ్యక్తులు చెబుతున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ఈ గ్రావెల్ తరలింపుకు సంబంధించిన అధికారిక అనుమతుల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని గ్రామస్తులు అంటున్నారు. ఒక శాఖపై మరో శాఖ బాధ్యత నెట్టివేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని వారు విమర్శిస్తున్నారు. ఇలా అధికారులు పరస్పరం ఒకరిపై ఒకరు బాధ్యతలు మోపుకోవడం వల్ల ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల నమ్మకం దెబ్బతింటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి గ్రావెల్ తరలింపుపై పూర్తి విచారణ జరిపి, అనుమతుల వివరాలను ప్రజలకు వెల్లడించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా, గ్రామ రహదారులు దెబ్బతినకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా యంత్రాంగం స్పందించి పారదర్శకంగా విచారణ నిర్వహిస్తుందా లేదా అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## రివర్స్ గేర్ లో సత్యవేడు ఆర్టీసీ డిపో.. తరచూ రద్దవుతున్న సర్వీసులు

- సమయపాలన జాడేది..? కీలక పోస్టులన్నీ ఖాళీ.
- కొన్నేళ్లుగా పాతుకుపోయిన సిబ్బంది..
- కూత వేటులో శ్రీ సిటీ ఉన్నా.. కొత్త సర్వీసుల ఊసే లేదన్నా.!!
- అవునండి.. సత్యవేడు ఆర్టీసీ డిపో రివర్స్ గేర్ లో నడుస్తోంది

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

ఒకప్పుడు 62 సర్వీసులతో ఉన్న ఈ డిపో ప్రస్తుతం 48 సర్వీసులతో నడుస్తోంది. సమయ పాలన అటకెక్కింది తరచూ కండక్టర్లు డ్రైవర్లు లేరంటూ సర్వీసులు రద్దు అవుతున్నాయి. కీలకమైన ఆర్టీసీ గ్యారేజ్ లోని ఏ ఎమ్ ఎఫ్ పోస్టు భర్తీ కావడం లేదు అదేవిధంగా ఎల్ హెచ్ , ఏడీసీల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అందువల్ల బస్సులు మరమ్మతుల గురైతే ... వెనువెంటనే వాటిని బాగు చేయడంలో జాప్యం జరుగుతోంది.

రద్దె ఎక్కువ.. డిపోలో ఇటీవల కాలంలో పలు సర్వీసులు రద్దవుతున్నాయి. ముఖ్యంగా అంతరాష్ట్ర సర్వీసులు కూడా ఆపేస్తున్నారు కండక్టర్ ఉంటే.. డ్రైవర్ కోసం వెతుకులాట, డ్రైవర్ ఉంటే కండక్టర్ లేక ఆగిన సర్వీసులు ఎన్నో.. సుమారు 20 మంది కండక్టర్లు, 15 మంది డ్రైవర్ల పోస్టులు ఇక్కడ ఖాళీగా ఉన్నాయి ...ఉన్న సిబ్బందికి అప్పుడప్పుడు అదనపు భారం, దీనికి తోడు సుమారు 20 ఏళ్లకు పైగా ఇక్కడే పాతుకుపోయిన వారితో అనేక సమస్యలు డిపోను పట్టిపీడిస్తున్నాయి వరుసగా ఒకటి రెండు రోజులు డ్యూటీలు చేసి... రెండు రోజులు స్పెషల్ ఆఫ్ కింద కొందరు వెళ్ళిపోతున్నారు. ఇలాంటి పరిస్థితి వల్ల కూడా బస్ సర్వీసులు ఆగిపోతున్నాయి ప్రధానంగా బస్టాండ్ వద్ద ఏ బస్సు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలిపే సమాచారం ఇక్కడ శూన్యం. బస్సు వచ్చిందా ఎక్కండి.... లేదా మీ పాట్లు మీవి అన్నట్లు డిపో మేనేజర్ వైఖరి ఇక్కడ కొనసాగుతోందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.




ఆరు దాటితే అంతే సంగతులు..

ఆర్టీసీ డిపో ఉన్న సత్యవేడులో సాయంత్రం 6 దాటితే బస్సులు ఉండవు.. సాయంత్రం వేళల్లో బస్ సర్వీసులు పెంచాలని, పక్కనే ఉన్న శ్రీ సిటీ సహకారంతో శ్రీ సిటీ గ్రామాల్లోకి, సుళ్ళూరుపేటకు సర్వీసులు తిప్పాలని దాదాపు ఐదేళ్లకు పైగా ప్రతిపాదనలు ఉన్నాయి వాటిని కార్యరూపం దాల్చే దిక్కే లేదు.

నిర్లక్ష్యం చేస్తే.. వదులుకోవాల్సిందే

డిపో పరిధిలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆర్ టి సి ఆర్ ఎం దృష్టికి తీసుకెళ్లారు పూర్తిస్థాయిలో ఇక్కడి పరిస్థితులను అవగాహన చేసుకుని చక్కదిద్దకపోతే.. డిపోను వదులుకోవాల్సిన పరిస్థితి తప్పదని ప్రయాణికులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతమున్న డిపో మేనేజర్ కూడా బదిలీ కోసంఎదురుచూస్తూ... తన పుణ్య కాలం పూర్తి చేసేందుకు చూస్తున్నారే గాని ఇతర వ్యవహారాలపై దృష్టి పెట్టకపోవడంతోనే సమస్యలు వేధిస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి.

## రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



తిరుపతి, రైల్వే ప్రాజెక్ట్,భూసేకరణ, జాతీయ రహదారులు పనులు శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, కృష్ణపట్నం పోర్ట్, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి, రాయల్ ఎంఫిల్డ్ కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు నేషనల్ హైవే ఏ పి డి లు, వెంకటేశ్వర్లు, రమేష్, రైల్వే ప్రాజెక్టు అధికారి, సదరన్ రైల్వే అధికారి వామన మూర్తి, నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎల్. శివకుమార్, టి టి డి వెల్ఫేర్ అధికారి, ఎస్ఈ ఇరిగేషన్, ఆర్అండ్ బి ఎస్ఈ, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారి, సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, 3 శ్రీ సిటీ ఫేజ్ - 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, రాయల్ ఎంఫిల్డ్ ప్రాజెక్ట లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, విసిఐసి రోడ్డు, ఏపిఐఐసి ప్రాజెక్ట్,వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మిడి పూండి- గూడూరు, గూడూరు-రేణిగుంట, పాకాల - తిరుపతి, తిరుపతి - కాట్పడి అర్కోణం - రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను, దుగ్గరాజపట్నం, వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, నాయుడుపేట- రేణిగుంట, రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్రేర్, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజికండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి,సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, బానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అధికారి రాంప్రసాద్, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్, నేషనల్ హైవే చెన్నై పిడి రవీంద్రరావు, సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ ఆధికారులు భాస్కర్, చైతన్య, భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ బుకింగ్ సమస్యపై వినియోగదారుడి ఆందోళన

### శ్రీకాళహస్తి హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది తీరుపై ఆరోపణలు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.




శ్రీకాళహస్తి పట్టణంలోని పానగల్లు ప్రాంతంలో ఉన్న హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ బుకింగ్ సమస్యపై వివరణ కోరేందుకు వెళ్లిన ఓ వినియోగదారుడు సిబ్బంది తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధిత వినియోగదారుడి కథనం ప్రకారం, గత నాలుగు రోజులుగా గ్యాస్ బుకింగ్ నమోదు కాకపోవడంతో కారణం తెలుసుకునేందుకు ఏజెన్సీకి సంబంధించిన ఫోన్ నంబర్లకు పలుమార్లు కాల్ చేసినప్పటికీ స్పందన రాలేదని తెలిపారు. దీంతో నేరుగా కార్యాలయానికి వెళ్లి ఫోన్ ఎందుకు ఎత్తడం లేదని ప్రశ్నించగా, అక్కడ పనిచేస్తున్న మహిళా ఉద్యోగి దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. వినియోగదారుడి ఆరోపణల ప్రకారం, "మాకు వ్యక్తిగత ఫోన్లు వస్తుంటాయి. ఆ సమయంలో మీ కాల్స్ తీసుకోలేం" అని సిబ్బంది సమాధానమిచ్చారని తెలిపారు. దీనిపై తిరిగి ప్రశ్నించగా, "మేము కంపెనీ ఫోన్లు ఎత్తము. మీకు ఎక్కడ ఫిర్యాదు చేయాలనుకుంటే అక్కడ చేయండి. మా యజమానితో మాట్లాడుకోండి. మీకు మేము సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు" అంటూ సిబ్బంది మాట్లాడినట్లు ఆరోపించారు. ఈ ఘటనపై వినియోగదారులు స్పందిస్తూ, ప్రజలకు సేవలు అందించే సంస్థల్లో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించడం అవసరమని అభిప్రాయపడుతున్నారు. ఈ గ్యాస్ ఏజెన్సీలో సిబ్బంది వినియోగదారుల పట్ల పలుమార్లు అమర్యాదగా మాట్లాడుతూ బెదిరింపులకు గురి చేస్తున్నప్పటికీ, యాజమాన్యం గాని, హెచ్పి సమస్తవారు కానీ, సివిల్ సప్లై శాఖ అధికారులు కానీ స్పందించకపోవడం విచారకరంగా భావించాల్సి ఉంది. వినియోగదారుల ఫోన్ కాల్స్‌కు సకాలంలో స్పందించి, సమస్యలను పరిష్కరించే విధంగా సేవలు అందించాలని కోరుతున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై పెరుగుతున్న అఘాయిత్యాలకు నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆందోళనలు ..

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న వరుస అఘాయిత్యాలు, గుంటూరులో మహిళను వివస్త్రను చేసిన ఘటనతో పాటు మహిళల భద్రత పూర్తిగా ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నేడు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న డా. బిఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద తిరుపతి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిరసన చేపట్టి, మహిళలకు రక్షణ కల్పించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నాయకురాలు, బూత్ కమిటీ అధ్యక్షురాలు సాయిలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రానికి మహిళా హోంమంత్రి ఉన్నప్పటికీ మహిళలకు కనీస భద్రత లేకుండా ఆంధ్రప్రదేశ్ దిక్కులేని రాష్ట్రంగా మారిందని విమర్శించారు. మహిళలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలను అరికట్టి, వారికి సంపూర్ణ రక్షణ కల్పించేలా ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు..




## సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి!

### లేకపోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ధర్నాకు సిద్ధం: తిరుపతి డిసిసి అధ్యక్షుడు బాల గురువం బాబు హెచ్చరిక.

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.

సూళ్లూరుపేట ప్రభుత్వ వైద్యశాలలో తక్షణమే డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించి, స్థానిక కిడ్నీ బాధితులను ఆదుకోవాలని తిరుపతి జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి అధ్యక్షుడు బాల గురువం బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూళ్లూరుపేటలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

దూర ప్రాంత ప్రయాణాలతో పేదల నరకయాతన: సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలో వందలాది మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, స్థానికంగా డయాలసిస్ సౌకర్యం లేకపోవడంతో వారంతా వారానికి రెండు మూడు సార్లు నెల్లూరు, తిరుపతి, చెన్నై వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### కిడ్నీ బాధితులకు చెన్నై, నెల్లూరు ప్రయాణ భారం తొలగించాలి

నిరంతరం ప్రయాణాలు చేయడం వల్ల పేద, మధ్యతరగతి రోగులకు తీవ్ర శారీరక శ్రమతో పాటు ఆర్థికంగా కోలుకోలేని భారం పడుతోందన్నారు.

చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు తప్పవు:

ప్రజల అత్యవసర ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్పందించి, సూళ్లూరుపేట ఆసుపత్రిలోనే డయాలసిస్ విభాగాన్ని ఏర్పాటు చేస్తే ఎంతో మంది పేద రోగులకు ఊరట లభిస్తుందన్నారు. ప్రభుత్వం ఈ విషయమై తక్షణమే స్పందించకపోతే, బాధితులను సమాయత్తం చేసుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తుమ్మ దేవదానం, తిరుపతి పార్లమెంట్ జనరల్ సెక్రటరీ రమేష్ రెడ్డి, రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రావు, నియోజకవర్గ ఇన్చార్జ్ వెంకట చలపతి, సూళ్లూరుపేట టౌన్ ప్రెసిడెంట్ సునీల్ రెడ్డి, మహిళా నాయకులు కాట్నా శ్వేత, మీజూరు చాముండేశ్వరితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జీవో 396 రద్దు అయ్యేవరకు ఆందోళన తప్పదు..!

## రెండో రోజు శాంతియుతంగా నిరసన తెలిపిన డాక్యుమెంట్ రైటర్లు..

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి: చంద్రగిరిలో 396 జీవోను రద్దు చేయాలంటూ దస్తావేజు లేఖరులు చేపట్టిన సామూహిక నిరసన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డాక్యుమెంట్ రైటర్లందరూ ఏకతాటిపైకి వచ్చి తమ నిరసన గళాన్ని వినిపిస్తున్నారు. రెండవ రోజు చంద్రగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు డాక్యుమెంట్ రైటర్లు ఆసంఘ అధ్యక్షులు ఎల్ గోపి ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన తెలిపారు. స్థిరాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రైవేటీకరణ చేయవద్దని, ఇది ప్రజల తరతరాల ఆస్తులకు సంబంధించిన సున్నితమైన విషయమని వారు స్పష్టం చేస్తున్నారు. ప్రైవేటీకరణ చేయబోమని




చెబుతూనే ప్రభుత్వం జీవోల రూపంలో తమను మభ్యపెడుతోందని, ఈ నిర్ణయం వల్ల లక్షలాది మంది దస్తావేజు విలేఖరుల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టెక్నాలజీ పేరుతో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న మాటలపై నిరసనకారులు మండిపడుతున్నారు. తాము కూడా సాంకేతికతను వాడుకుంటూ ప్రజలకు ఎంతో మెరుగైన సేవలు అందిస్తున్నామని, అలాంటప్పుడు కార్పొరేట్ శక్తులకు ఈ వ్యవస్థను అప్పగించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నిస్తున్నారు. సామాన్యుల పొట్టకొట్టి కార్పొరేట్ సంస్థలకు మేలు చేయడం ఎంతవరకు న్యాయమో ముఖ్యమంత్రి ఆలోచించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నిరసనలకు సాధారణ ప్రజల నుండి కూడా పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోందని వారు పేర్కొన్నారు. మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎవరికీ అన్యాయం జరగనివ్వనని హామీ ఇచ్చిన పవన్ కళ్యాణ్ , ఇప్పుడు తమ సమస్యపై కనీసం స్పందించకపోవడం దారుణమని దస్తావేజు లేఖల ప్రతినిధులు విమర్శిస్తున్నారు. తాము కూడా ఈ రాష్ట్రంలో ప్రజలమేనని, తమ కుటుంబాలన్నీ ఓటర్లమేనన్న కనీస ఉద్దేశం లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టుదలకు పోకుండా తక్షణమే 396 జీవోను రద్దు చేసి, తమ జీవితాలకు భరోసా కల్పించాలని చంద్రగిరి దస్తావేజు లేఖల సంక్షేమ సంఘం ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# మూతపడిన మయూర షుగర్ ఫ్యాక్టరీ: రైతుల ఆశల నుంచి శిథిలం వరకు..

ప్రజా భూమి ప్రతినిధి బిఎన్ కండ్రిగ. తిరుపతి జిల్లా పరిధిలోని బీఎన్ కండ్రిగలో ఒకప్పుడు కళకళలాడిన మయూర షుగర్ ఫ్యాక్టరీ నేడు నిరాదరణకు గురై శిథిలావస్థకు చేరుకుంది. 1994లో స్థాపించబడిన ఈ కర్మాగారం, 1997 నుంచి చక్కెర ఉత్పత్తిని ప్రారంభించింది. ఆ సమయంలో వేలాది మంది రైతులకు ఇది ఒక గొప్ప భరోసాగా నిలిచింది. వారి పంటలకు సరైన ధర లభిస్తుందనే ఆశలతో ఫ్యాక్టరీ చుట్టూ ఉన్న గ్రామాల్లో వ్యవసాయం అభివృద్ధి చెందింది. అయితే, ఈ సంతోషం ఎక్కువ కాలం నిలవలేదు.



ఫ్యాక్టరీ విస్తరణ కోసం చేసిన భారీ పెట్టుబడులు, పెరిగిన అప్పులు, మరియు చక్కెర ధరలలో వచ్చిన భారీ పతనం కారణంగా సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది.

మూతపడడం మరియు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల కారణంగా, యాజమాన్యం 2018లో ఫ్యాక్టరీకి 'లాకౌట్' ప్రకటించింది. ఇది రైతులకు, కార్మికులకు తీవ్ర ఆందోళన కలిగించింది. చివరికి, 2019లో ఫ్యాక్టరీ పూర్తిగా మూతపడింది.

పెరుగుతున్న బాకీలు మరియు ప్రభుత్వ చర్య: ఫ్యాక్టరీ మూతపడిన తర్వాత, రైతులకు రావాల్సిన సుమారు రూ.36 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. తమ కష్టార్జితం కోసం రైతులు నిరంతరం ఆందోళనలు చేశారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం స్పందించి, రైతులకు న్యాయం చేసేందుకు ఫ్యాక్టరీకి చెందిన సుమారు 160 ఎకరాల భూమిని ప్రభుత్వం అటాచ్ చేసింది.

ప్రస్తుతం ఈ ఫ్యాక్టరీ ఒక పాడుబడిన భవనంగా దర్శనమిస్తోంది. ఒకప్పుడు వేలాది మందికి ఉపాధి కల్పించిన ఈ ప్రదేశం నేడు మూగబోయింది. ప్రభుత్వం స్పందించి బకాయిలను త్వరగా చెల్లించేలా చూడాలని, ఈ ఫ్యాక్టరీని పునరుద్ధరించడానికి లేదా వేరే పరిశ్రమ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# డిల్లిలో విద్యార్థులపై జరిపిన పోలీసులు లాఠీఛార్జీ దాష్టికంపై సిపియం నిరసన!

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట. నీట్ ప్రశ్నాపత్రం లీక్ పై డిల్లీలో శాంతీయుతంగా చేస్తున్న నిరసన పై విక్షచనా రహితంగా జరిపిన లాఠీచార్జికి వ్యతిరేకంగా రేణిగుంట సిపియం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కొండ్రెడ్డి ఈశ్వరమ్మ మాట్లాడుతూ



ధర్మేందర్ ప్రధాని కేంద్రం విద్యా మంత్రిగా వచ్చిన తరువాత 22 సార్లు పరిక్షల వైఫల్యం జరిగినా సిగ్గు లేకుండా ధర్మేందర్ ప్రధాని కేంద్ర విద్యా శాఖ మంత్రి పదవి కొన సాగించడం దుర్మార్గం అన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు ఓ.వెంకటరమణ మాట్లాడుతూ నీట్ లీకేజీ కారణంగా అనేక మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. విద్యార్థుల, ప్రముఖ సామాజిక వేత్త , విద్యా ప్రయోగశీలి సోనమ్ వాంగ్ చూక్ నిరసన దీక్షను బలవంతంగా భగ్నం చేశారు. కేంద్ర విద్య శాఖా మంత్రి ధర్మేందర్ ప్రధాని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి శెల్వరాజు మాట్లాడుతూ డిల్లీలో శాంతీయుతంగా నిరసన ప్రదర్శన చేస్తున్న విద్యార్థుల పై దాడి కేంద్ర హోంమంత్రి అమిత్ షా బాధ్యత వహించి రాజీనామా చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నేతలు ఈశ్వరమ్మ, సెల్వరాజు, వెంకటరమణ, దిలీప్ భాషా, రాజశేఖర్, మునిస్వామి, సులోచన, దస్తగిరి, సుబ్రమణ్యం, ఎర్రస్వామి, గురుమూర్తి, శివ, నాగూర్, జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమం నందు అన్నదానం

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు, నెల్లూరు జిల్లా, గూడూరు ఇన్నర్ వీల్ క్లబ్ఢ ఆంధ్ర మహిళా మండలి వారి సంయుక్త ఆధ్వర్యంలో, గూడూరు పట్టణంలో, ఓం శ్రీ సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం నందు,, గూడూరు రూరల్ మండలం, సంతదాసు పల్లి గ్రామానికి చెందిన, కీర్తిశేషులు శ్రీఇనుకుర్తి




రమణయ్య నాయుడు నాలుగో వర్ధంతి సందర్భంగా ,వారి జ్ఞాపకార్థం, వారి కుమారుడు,కోడలు శ్రీ ఇనుకుర్తి శ్రీనివాసులు నాయుడు ఢ శ్రీమతి శ్రీలక్ష్మి మరియు మనవళ్లు, శ్రీహరి సునీల్, సంపూర్ణ, సహాయ సహకారాలతో, వృద్ధులకు మంచి రుచికరమైన భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి సభ్యులు, పేపళ్ల అమరయ్య నాయుడు మాట్లాడుతో, చనిపోయిన పెద్దవాళ్ళ జ్ఞాపకార్థంగా, వాళ్ళని గుర్తుచేసుకొని ,ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా మంచి శుభ పరిణామని, శ్రీనివాసులు నాయుడుఢ శ్రీ లక్ష్మీ గార్ల కుటుంబ సభ్యులకు, ఆ దేవుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ నిండుగా ఉండాలని, వారు ఇలాంటి ముందు ముందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలియజేశారు,, ఇన్నర్ విల్ క్లబ్ సభ్యులు, విష్ణువందన, సుమతి, మరికొందరు మాట్లాడుతో మా క్లబ్ తరపున ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం మాకు ఎంతో మంచి ఆనందంగా ఉందని,, ముందు ముందు ఎన్నో సేవా కార్యక్రమాలు మా క్లబ్ తరపున చేయాలని వారికి, వారి కుటుంబ సభ్యులకు, ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ నిండుగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు,,ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ , అధ్యక్షురాలు శ్రీమతి నిర్మల, సెక్రటరీ, సుప్రియ, సభ్యులు ,విష్ణువందన, సుప్రజ,, సుమతి, శ్రావ్య, సరుపూరు వెంకటేశ్వర్లు నాయుడు, తదితరులు పాల్గొన్నారులి

# 80 ఏళ్లుగా ప్రాథమిక హక్కుకు దూరమైన కమ్మకొత్తూరు హరిజనవాడ... శాశ్వత పరిష్కారమే లక్ష్యం

## - దండి నరేంద్ర

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి మండలం కమ్మకొత్తూరు హరిజనవాడలో గత 80 సంవత్సరాలుగా ప్రత్యేక శ్మశానవాటిక స్థలం మరియు అక్కడికి చేరుకునే శాశ్వత రహదారి లేకపోవడం అత్యంత విచారకరం. ప్రతి మనిషికి



గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు నిర్వహించుకునే అవకాశం కల్పించడం ప్రాథమిక మానవ హక్కు. అలాంటి కనీస సౌకర్యం దశాబ్దాలుగా లేకపోవడం సమర్థనీయం కాదు.ప్రస్తుతం గ్రామస్తులు అంత్యక్రియల కోసం దూర ప్రాంతానికి వెళ్లి, వ్యవసాయ పొలాల మీదుగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఉంది. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రంగా మారి, బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.స్థానిక జనసైనికులు, గ్రామ ప్రజల నుంచి సమస్యను తెలుసుకున్న అనంతరం వారితో సమగ్రంగా చర్చించి, అనువైన స్థలాన్ని స్వయంగా పరిశీలించాను.శాశ్వత పరిష్కారం కోసం అనుసరించాల్సిన చట్టబద్ధమైన విధానంపై గ్రామస్తులకు మార్గనిర్దేశం చేయగా, వారు ఏకాభిప్రాయంతో ముందుకు సాగేందుకు సిద్ధమయ్యారు.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తూ, ఎన్‌డీఏ ప్రభుత్వ సహకారంతో కమ్మకొత్తూరు హరిజనవాడకు ప్రత్యేక శ్మశానవాటిక స్థలం మరియు శాశ్వత రహదారి ఏర్పాటు జరిగేలా నా వంతు కృషిని కొనసాగిస్తాను. ప్రజల ప్రాథమిక అవసరాల పరిష్కారమే మా ప్రాధాన్యం... ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం, గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు అందే సమాజ నిర్మాణమే మా సంకల్పం.

# ఘనంగా శ్రీ పాతాళ శ్వేత వారాహి మహాక్షేత్రంలో నవరాత్రి ఉత్సవాలు

## శ్రీ రక్త పంచమి వారాహి దేవి మంత్ర హోమం

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం ప్రపంచంలోని అత్యంత మహిమాన్వితమైన ఏకైక శ్రీ పాతాళ శ్వేత వారాహీ మహాక్షేత్రమైన తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర ఉన్న శ్రీ శక్తిపీఠంలో నిర్వహించబడుతున్న శ్రీ వారాహీ నవరాత్రి మహోత్సవములలో ఏడవ రోజున అమ్మవారికి



పంచామృతాభిషేకం, విశేష పూజలు అత్యంత వైభవంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా సత్సంతానం, నవగ్రహ దోష నిర్మూలన, సర్వ కార్య సిద్ధి, భూ/గృహ సమస్యా పరిష్కారం కొరకు



విశేష ఫలదాయకమైన శ్రీ రక్త పంచమీ వారాహీ దేవి ప్రత్యేక మంత్ర హోమం నిర్వహించబడినది. స్త్రీమూర్తులకు సువాసిని పూజా, మధ్యాహ్నం అమ్మవారికి మహా హారతి సమర్పించబడగా, సాయంత్రం కళా నివేదన రూపంలో సంగీత, నాట్య, సాహిత్య సేవలు అమ్మవారికి అంకితం చేయబడినవి. రాత్రి వేళ పరమపూజ్య శ్రీ మాతాజీ వారి సమక్షంలో నవరాత్రి పూజ, దర్బారు సేవ జరుగగా, నడిచే దైవం జగద్గురువుల వారిచే మహా హారతి, అనంతరం అమ్మవారికి ఏకాంత సేవ నిర్వహించబడినవి. ఈ పుణ్యదినాన సుమారు 25,000 మందికి పైగా భక్తులు క్షేత్రాన్ని సందర్శించి అమ్మవారి దివ్య దర్శన భాగ్యాన్ని పొందారు. వచ్చిన భక్తులందరికీ అన్నప్రసాద వితరణ సమృద్ధిగా జరిగినది, ఇది గురు-దైవానుగ్రహానికి, పీఠం సేవాతత్పరతకు నిదర్శనంగా నిలిచింది.

# విద్యకు చేయూత.. పేద విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి, వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలోని బీఈపీసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబూరు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 60 మంది విద్యార్థులకు మంగళవారం నోటు పుస్తకాలను



పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి సరస్వతి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల కోసం బీఈపీసీ ఫౌండేషన్ గత పది సంవత్సరాలుగా అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అనేక రకాలుగా సహాయం అందిస్తున్నప్పటికీ, నోటు పుస్తకాలు కొనుగోలు చేయలేని ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన విద్యా సామగ్రిని అందించడం గొప్ప విషయమని ఆమె అన్నారు. సమాజ సేవా దృక్పథంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రియాజ్‌ను ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి బీఈపీసీ ఫౌండేషన్ అందిస్తున్న సహకారం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఈపీసీ ఫౌండేషన్ సభ్యులు ఉమర్ ఫరూక్, పళ్ళని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ పట్ల తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# గూడూరు డి ఆర్ డబ్ల్యు కళాశాలనందు మెగా జాబ్ మేళ

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డిగ్రీ కాలేజ్ ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. ఈ జాబ్ మేళాలో సుమారుగా 24 కంపెనీలు పాల్గొని నిరుద్యోగులకు ఇంటర్వ్యూలో నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళాకు 401 మంది నిరుద్యోగులు పాల్గొనగా వీరిలో మంచి



ప్రతిభ కనబరిచిన 291 మంది నిరుద్యోగులు ఉద్యోగానికి ఎంపిక కావడం జరిగింది. మరో 24 మందికి తదుపరి ఇంటర్వ్యూ కి పంపడం జరుగుతుంది. ఎంపిక కాబడిన నిరుద్యోగులకు ఆయా కంపెనీల ప్రతినిధుల ద్వారా నియామక ఉత్తర్వులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గం శాసన సభ్యులు పాసిం సునీల్ కుమార్ , డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ అండ్ స్కిల్ ఆఫీసర్ ఎం వినయ్ కుమార్ , సెట్నెల్ సీఈఓ ఎ నాగేశ్వర రావు , రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బి చెంచు రామయ్య , తిరుపతి పార్లమెంటరీ అధికార ప్రతినిధి అబ్దుల్ రహీమ్ , తెలుగు దేశం పార్టీ సెక్రటరీ హరి బాబు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి షేక్ అబ్దుల్ ఖయ్యూం వై టి సి మేనేజర్ ఎం బాలాజీ , డి ఆర్ డబ్ల్యు డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ఎ ఇ పి హనుమంత రావు , డి ఆర్ డబ్ల్యు డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి గాయత్రి నెల్లూరు జిల్లా నైపుణ్య అభివృద్ధి సిబ్బంది మరియు సిడాప్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాపానాయుడుపేట మురుగని చెంతకు... శ్రీకాళహస్తీశ్వరుని సేవకుడు సాయి కొట్టే!

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు. ఆధ్యాత్మిక బంధం... ఆలయాల కలయిక... సాయి కొట్టే కి సుబ్రహ్మణ్య స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వానం ఏర్పేడు మండలం, పాపానాయుడుపేట గ్రామంలో వెలసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి దేవస్థాన ఆడి కృత్తిక 4 వ



వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను శ్రీకాళహస్తి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సాయి కొట్టే కి మర్యాదపూర్వకంగా అందజేశారు.బుధవారం శ్రీకాళహస్తిలో సాయి కొట్టే ని కలిసిన పాపానాయుడుపేట సుబ్రహ్మణ్య స్వామి ఆలయ కమిటీ ప్రతినిధులు మరియు అర్చకులు.. బ్రహ్మోత్సవ విశేషాలను ఆయనకు వివరించి, ఆహ్వాన పత్రికను అందజేసి స్వామివారి తీర్థప్రసాదాలను బహూకరించారు.ఈ సందర్భంగా సాయి కొట్టే మాట్లాడుతూ.. పాపానాయుడుపేట సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ఆడి కృత్తిక 4 వ వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వానం అందడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. లోకకల్యాణార్థం జరిగే ఈ బ్రహ్మోత్సవ వేడుకలు విజయవంతం కావాలని, ఆ సుబ్రహ్మణ్య స్వామి కృపాకటాక్షాలు భక్తులందరిపై ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పర్యవేక్షణ వ్యవస్థపై కేంద్రాన్ని ప్రశ్నించిన ఎంపీ గురుమూర్తి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి. న్యూఢిల్లీ, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదయ్యే కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదు నుంచి దర్యాప్తు, చార్జిషీట్, విచారణ పురోగతిని పర్యవేక్షించే వ్యవస్థపై తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో ప్రశ్నించారు. దీనికి కేంద్ర హోంశాఖ లిఖితపూర్వక సమాధానం



ఇచ్చింది.కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం, 2024-25 నుంచి 2026-27 వరకు బీపీఆర్‌డీ నిర్వహించిన 118 శిక్షణా కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 1,120 మంది పోలీసు సిబ్బందికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ అందించారు. దేశవ్యాప్తంగా అమలులో ఉన్న సీసీటీఎన్ఎస్ ద్వారా ఎఫ్ఐఆర్ నమోదు, దర్యాప్తు, చార్జిషీట్ దాఖలు, విచారణ పురోగతిని పర్యవేక్షిస్తున్నామని, ఈ వ్యవస్థ ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలులో ఉందని కేంద్రం వెల్లడించింది. అలాగే ఈ-ఎఫ్ఐఆర్ మరియు జీరో ఎఫ్ఐఆర్ వంటి సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపింది. ఎస్సీ, ఎస్టీ చట్టం సమర్థవంతమైన అమలుకు రాష్ట్రాలకు కేంద్రం తరచూ మార్గదర్శకాలు జారీ చేస్తోందని, ప్రత్యేక కోర్టులు, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకం, వేగవంతమైన దర్యాప్తు, బాధితులకు సకాలంలో సహాయం, జిల్లా, రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ కమిటీల సమావేశాల నిర్వహణపై సూచనలు చేస్తున్నట్లు పేర్కొంది. అయితే, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక కేంద్ర పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన లేదని, పోలీసు వ్యవస్థ, శాంతిభద్రతలు రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అంశాలని కేంద్ర హోంశాఖ స్పష్టం చేసింది. ఈ అంశాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించిన ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి, ఎస్సీ, ఎస్టీ బాధితులకు సకాలంలో న్యాయం అందేలా కేసుల నమోదు నుంచి విచారణ పూర్తయ్యే వరకు సమర్థవంతమైన పర్యవేక్షణ వ్యవస్థ ఉండాలని కేంద్ర దృష్టికి తీసుకెళ్లారు.

# యువ నేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదర్శ వృధా ఆశ్రమం లో అల్పాహారం అందజేశారు

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు. ఏర్పేడు మండలం వికృత మాల పంచాయతీ లో ఉన్న సహాయ వృధా ఆశ్రమం లో ఉన్న వృద్ధులకు మదనపల్లి నజీర్ మరియు వారి కుటుంబ సభ్యుల సహాయంతో మధ్యాహ్నం భోజనం పెట్టడం జరిగింది. నజీర్ మరియు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలుతో ఉండాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ఈ సందర్భంగా







య ౦ ౦ వ నేస్తం అసోసియేషన్ వ్యవస్థాపకులు మునిశేఖర్ యువ నేస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వినోద్ మాట్లాడతు ఎవరు ఆకలితో చనిపోకూడదు అనే సంకల్పం తో యువ నేస్తం అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ అనే కార్యక్రమం నికి శ్రీకారం చుట్టామని అందులో భాగంగానే ఈ రోజు ఆదర్శ వృధా ఆశ్రమం లో వృద్ధులకు, మానసిక రోగులకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇలాగే ప్రతీ ఒక్కరు సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమం వాలంటీర్స్ వంశీ ,యుగంధర్,వెంకటేష్, భాస్కర్ , దాము,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు, చిల్లకూరు మండలంలోని పారిచర్లవారి పాళెం గ్రామంలో ఏర్పాటై ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలకు రోటరీ క్లబ్ అద్వర్యంలో వాసిలి రాజేశ్వరమ్మ జ్ఞాపకార్ధం వారి



కుమారుడు రొటేరియస్ రామక్రిష్ణ స్వరూప్ సహకారంతో వాటర్ ప్యూరిఫైయర్ యూనిట్ అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అద్యక్షుడు తిరుమూరు సురేష్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. ఈ పాఠశాలకు గతంలో బెంచీలు, పుస్తకాలు వంటి వాటిని పంపిణీ చేసి ఉన్నామని గుర్తు చేశారు.పాఠశాలలో చదివే విద్యార్థులకు వాటర్ పూరిఫైయర్ యూనిట్ ఎంతగానో ఉపయోగపడుతుందని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు మునిగిరీష్, దశరధరామి రెడ్డి, నాగ సునీల్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, వెంకట సురేష్ బాబు, బాలక్రిష్ణం రాజు, హరిప్రసాద్, ఎస్వీ నాగేంద్ర ప్రసాద్, రఘురామిరెడ్డి, రాంప్రసాద్, ప్రసాద్ నాయుడు. బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగాతం గురునాథ రెడ్డికి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళులు

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి చంద్రగిరి గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు నాగాతం గురు నాథ రెడ్డి ఆకస్మికంగా మరణించడంతో మంగళవారం ఆయన భౌతిక కాయానికి రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళులు అర్పించారు.



అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అలాగే పంచాయతీ కార్మికుడు వెంకట రమణ మృతి చెందడంతో భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆ ఇద్దరికీ నివాళులు అర్పించిన వారిలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తో పాటు చంద్రగిరికి చెందిన పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు వున్నారు.

## జీ.ఓ నెం.396 ను వెంటనే రద్దు చేయాలని పాకాల ? సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట డాక్యుమెంట్ రైటర్ల నిరసన కార్యక్రమం..!



ప్రజా భూమి ప్రతినిధి, పాకాల : తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట జీవో నెం.396 ను రద్దు చేయాలని డాక్యుమెంట్ రైటర్ల,స్టాంప్ వెండర్లు,టైపిస్టులు నిరసన కార్యక్రమం రెండవ రోజు మంగళవారం కొనసాగించారు. జూలై 30వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు దూరంగా ఉండాలని దస్తావేజు లేఖరుల నిర్ణయించుకున్నారు.పాకాల దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మురళి,సెక్రటరీ వెంకటముని,జాయింట్ సెక్రెటరీ యశ్వంత్ కుమార్,ఉపాధ్యక్షుడు అన్సర్,లత లు సంయుక్తముగా మాట్లాడుతూ దశాబ్దాలుగా ఈ వృత్తినే నమ్ముకున్న కుటుంబాలు జీవిస్తున్నారని,ఇప్పుడు ప్రభుత్వం తెచ్చిన జీ.ఓ నెం.396 వల్ల ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,రెవెన్యూ,స్టాంపులు,రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,స్థానిక చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని'లు చొరవ చూపి జీ.వో 396ని రద్దుపరిచి,డాక్యుమెంట్ రైటర్ల వృత్తికి చట్టబద్ధత కల్పించి,సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి ప్రభుత్వానికి విన్నవించుకున్నారు.కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్లు మదన్ మోహన్,కె.రెడ్డి హరీష,పూజిత,రాంబాబు,చంద్రబాబు,విజయ్ కాంత్,బాల రెడ్డప్ప,బాలాజీ,హరి, శ్రీనివాసులు, త్రివేణి, రజిని, ధరణి, లత,మిధున్, వాజిద్,హేమలత, నాగిని, ధనలక్ష్మి, రమ్య,ఆలియా,అరుణ కుమారి,చంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా వ్యాపారవేత్త తయారే లక్ష్యం - వ్యాపారాభివృద్ధి ప్రణాళిక శిక్షణ ప్రారంభం

### - ఏపీఎం మునెయ్య



ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండల వెలుగు కార్యాలయంలో గ్రామ సంఘాల నాయకులకు వ్యాపారాభివృద్ధి ప్రణాళిక మొదటి దశపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల ప్రాజెక్టు మేనేజర్ మునెయ్య మాట్లాడుతూ, ఇప్పటికే నిర్వహించిన దృక్పథ నిర్మాణ శిక్షణలు (విజన్ బిల్డింగ్-1, 2, 3) ద్వారా వ్యక్తిగత లక్ష్యం, కుటుంబ లక్ష్యం, గ్రామాభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కల్పించామని తెలిపారు. ఆ లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన మార్పులు, వాటి ప్రాధాన్యతపై విస్తృతంగా చర్చించినట్లు పేర్కొన్నారు. అలాగే వార్షిక కార్యాచరణ ప్రణాళికలు ద్వారా లక్ష్య సాధనకు అవసరమైన వనరులు, పెట్టుబడి అవసరాలు, నిధుల సమీకరణ మార్గాలపై అవగాహన కల్పించామని చెప్పారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న వ్యాపారాభివృద్ధి ప్రణాళిక శిక్షణలో గ్రామీణ మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను గుర్తించడం, చిన్న వ్యాపారాలను ప్రారంభించడంవ్యాపార ప్రణాళిక రూపొందించడం, ఆదాయ వనరులను పెంపొందించుకోవడం వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్త తయారై కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని, గ్రామ సంఘాలు మరియు మండల సమాఖ్యలు సుస్థిర అభివృద్ధి సాధించేందుకు ప్రస్తుత పరిస్థితులను విశ్లేషించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు పయని, వెంకటరత్నం, జీవ అకౌంటెంట్లు హిమగిరిజ, శిరీష, మండల సమాఖ్య నాయకులు, గ్రామ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కోట ఎస్సీ గురుకుల పాఠశాలను యధావిధిగా కొనసాగించాలి


### సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్, సీపీఐ పట్టణ కన్వీనర్ వై.సునీల్




ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు కోట బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలను యధావిధిగా కొనసాగించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ , సీపీఐ పట్టణ కన్వీనర్ వై. సునీల్ లు పేర్కొన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, ఎంతో మంది ఉన్నతికి తోడ్పడిన కోట అంబేద్కర్ గురుకుల పాఠశాలను సెంటర్స్ ఆఫ్ ఎక్స్ లెన్స్ పేరుతో గురుకుల పాఠశాలను మూసివేయడం ఎంత వరకు సమంజసం అని పేర్కొన్నారు. సుమారు 600 మంది విద్యార్థుల కు ఉన్న ఫలంగా బదిలీ సర్టిఫికెట్ లు ఇచ్చి ఇతర పాఠశాలలకు వెళ్ళమని చెప్పడంతో భవిష్యత్ గందరగోళం అయిందన్నారు. సెంటర్స్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కు అవసరమైన కొత్త భవనాలు , ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థలాలను కేటాయించే ఆలోచన చేయాలని కోరారు.తరలింపు నేపథ్యంలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు , తల్లి దండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎన్నో రంగాల్లో స్థిరపడ్డారని పేర్కొన్నారు. ఎస్సీ నియోజకవర్గంలో ఎస్సీ గురుకుల పాఠశాలను ఎత్తివేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి గురుకుల పాఠశాలను యధావిధిగా కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజవర్గ సహాయ కార్యదర్శి జమాలుల్లా, ఏ .ఐ. యు.సి జిల్లా అధ్యక్షులు కె.నారాయణ, ఏ. ఐ.టి. యు.సి నియోజవర్గ అధ్యక్షులు సి. విఆర్ కుమార్, సీపీఐచిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ , ఏ. ఐ. వై.ఎఫ్ నాయకులు సి.వి.ఎల్ , తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ట్రాక్టరు డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

### ట్రాక్టర్ డ్రైవర్లకు ఎస్సై మల్లికార్జున్ అవగాహన



ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం. ప్రమాదాలతో ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ఉండేలా ట్రాక్టర్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలతో పాటు అవసరమైన వాహన రికార్డులను సక్రమంగా కలిగి ఉండాలని ఎస్సై మల్లికార్జున్ పిలుపుని చ్చారు.. వరద య్యపాలెంలో ప్రమాదాల నివారణకు ట్రాక్టరు డ్రైవర్లు పాటించాల్సిన నిబంధనలపై ఎస్సై మల్లికార్జున్ ట్రాకర్ డ్రైవర్లకు చైతన్యం కల్పించేలా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రివేళల్లో వాహనాల్ని గుర్తించేలా ప్రతి ట్రాక్టర్ కు ఇరువైపులా రేడియం స్టిక్కర్లను వేయించాలని కోరారు.. రేడియం స్టిక్కర్లు వేసుకోని డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై మల్లికార్జున్ హెచ్చరించారు.

## బావి లో దూకిన మహిళను కాపాడిన హెడ్ కానిస్టేబుల్ చలపతి..!





ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి: ఓ మహిళ 112 కి కాల్ చేసి బావి లో దూకి చనిపోతున్న అని చెప్పి ఫోన్ కట్ చేసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సాహసంతో బావి లో దూకి మహిళను కాపాడారు. చంద్రగిరి మండలం లోని శ్రీనివాస మంగాపురం సమీపంలో ఓ మహిళ బావిలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు అత్యవసర సమాచారం అందింది. సమాచారం అందిన క్షణాల్లోనే కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సిబ్బంది అప్రమత్తమై చంద్రగిరి పోలీస్ స్టేషన్‌కు సమాచారాన్ని చేరవేసి, సంఘటన స్థలానికి పోలీసు బృందాన్ని అత్యవసరంగా పంపించారు. సమాచారం అందుకున్న వెంటనే చంద్రగిరి ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ టి.వి. సత్యనారాయణ ఆదేశాల మేరకు, ఎస్ఐ ఈ. అరుణాచలం వారి పర్యవేక్షణలో హెడ్ కానిస్టేబుల్ కె. చలపతి సంఘటన స్థలానికి చేరుకున్నారు. పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉందని గమనించిన ఆయన ఏమాత్రం ఆలస్యం చేయకుండా, తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బావిలోకి దూకి, ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళను సాహసోపేతంగా రక్షించి సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.అనంతరం మహిళకు ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం సంబంధిత ఆసుపత్రికి తరలించారు. తిరుపతి జిల్లా పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సమయానుకూల సమన్వయం, చంద్రగిరి పోలీసుల వేగవంతమైన స్పందన, హెడ్ కానిస్టేబుల్ కె. చలపతి ధైర్యసాహసాల వల్ల ఒక నిండు ప్రాణం కాపాడబడింది.ప్రాథమిక విచారణలో, సదరు మహిళకు గతంలో వివాహం జరిగి అనంతరం విడాకులు జరిగినట్లు, వ్యక్తిగత మరియు కుటుంబ సమస్యల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై ఈ ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిసింది. ఈ ఘటనపై పోలీసులు తదుపరి విచారణ కొనసాగిస్తున్నారు. విధి నిర్వహణలో భాగంగా ప్రజల ప్రాణాలను రక్షించేందుకు తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి చూపిన హెడ్ కానిస్టేబుల్ కె. చలపతి ధైర్యసాహసం పోలీసు శాఖ సేవా తత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఆపదలో ఉన్న ప్రజలను కాపాడటమే పోలీసు శాఖ యొక్క ప్రథమ కర్తవ్యమని చంద్రగిరి పోలీసులు మరోసారి తమ కార్యాచరణ ద్వారా నిరూపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, సందేశం ఇస్తూ, "ప్రజల ప్రాణాలను కాపాడటం, ఆపదలో ఉన్న వారికి వెంటనే అండగా నిలవడం పోలీసు శాఖ యొక్క అత్యున్నత బాధ్యత. అవసరమైతే తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవ చేయడం ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందికి విధి మాత్రమే కాదు, బాధ్యత కూడా. చంద్రగిరి హెడ్ కానిస్టేబుల్ కె. చలపతి చూపిన ధైర్యసాహసం పోలీసు శాఖ సేవాభావానికి ప్రతీక" అని పేర్కొన్నారు. అలాగే, "జీవితంలో ఎలాంటి సమస్య వచ్చినా ఆత్మహత్య ఎన్నటికీ పరిష్కారం కాదు. ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుంది. ఒక్క క్షణం ఆలోచిస్తే కొత్త ఆశలు, కొత్త అవకాశాలు కనిపిస్తాయి. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయం కుటుంబ సభ్యులకు జీవితాంతం తీరని విషాదాన్ని మిగులుస్తుంది. మానసిక ఒత్తిడి, కుటుంబ సమస్యలు లేదా వ్యక్తిగత ఇబ్బందులు ఎదురైనప్పుడు ఒంటరిగా బాధపడకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా సంబంధిత అధికారులను సంప్రదించి సహాయం పొందాలి. ఒక నిర్ణయం జీవితాన్ని ముగించవచ్చు... కానీ ఒక సంభాషణ జీవితాన్ని కాపాడగలదు. అందుకే ఎవరూ ఆత్మహత్య వంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకోకూడదు" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఎలాంటి సంకోచం లేకుండా వెంటనే డయల్--112కు సమాచారం అందించాలని, తిరుపతి జిల్లా పోలీసు శాఖ 24 గంటలూ ప్రజల భద్రత, ప్రాణ రక్షణ కోసం అప్రమత్తంగా సేవలందిస్తోందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## పార్టీకి ప్రజలే బలం - ప్రజలకు వెన్నుదన్నుగా జగన్ 2.0 యాప్ - బియ్యపు ఆకర్ష్ రెడ్డి

### జగన్ 2.0 యాప్ పోస్టర్లను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి




ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి. శ్రీకాళహస్తి పట్టణ వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి.మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి "పార్టీకి ప్రజలే బలం- ప్రజలకు వెన్నుద న్నుగా జగన్ 2.0 యాప్" పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, పార్టీ కార్యకలాపాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, వైఎస్సార్సీపీపై జరుగుతున్న కుట్రలు, నాయకులు మరియు కార్యకర్తలపై జరుగుతున్న దాడులు, పార్టీ అధికారిక కార్యక్రమాలు, ప్రెస్‌మీట్‌లు, ప్రజా ఉద్యమాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు వేగంగా చేరవేయడంలో జగన్ 2.0 యాప్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ప్రతి వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యుడు తప్పనిసరిగా జగన్ 2.0 యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి ,రేణిగుంట టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్,వయ్యాల మనోహర్ రెడ్డి, కంట ఉదయ్ కుమార్,పఠాన్ ఫరీద్,గోర,శ్రీవారి సురేష్,మున్నా రాయల్, జయ శ్యామ్ రాయల్, కొల్లూరు హరి నాయుడు,మధు రెడ్డి,పసల రమణయ్య, పులి రామచంద్ర, ఫజల్ ,ముని కృష్ణారెడ్డి, కొట్టే శరవణ,జూమ్లేష, సునీత సింగ్, సాగీర బి,మాధవి, శ్రీదేవి, షర్మిల తాగూర్,సుధాకర్ రెడ్డి,అ స్లాం, పసల కృష్ణయ్య,పసల సుమతమ్మ, సాదిక్, వెంకటరమణ,ఖదీర్ భాష, బాలిశెట్టి శేఖర్, చింతామణి పాండు, గంగిరెడ్డి, నారాయణ, భాస్కర్, మాతయ్య,ఆర్కార్డ్ ముత్తు,,డాక్టర్ శంకర్, వేదం బాల, ఆర్కార్డు శంకర్,మహిధర్, కామి మనోహర్, తిరుపాల్,దివ్య దండా,పుట్ట హరి, ఆర్ట్ మణి,హంస మనోహర్, మణికంఠ, ప్రసాద్ నరేష్, రామచంద్ర రెడ్డి, గురునాథ్ రెడ్డి, రామ్మూర్తి , గురవయ్య, రాఘవరెడ్డి, భాను యాదవ్, కొండయ్యా, అక్షయ్, యాకూబ్, సూర్య, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాల కోసం పోరాడుదాం.....

### - 26 వేల జీతం పెంపు కోసం జులై 30న కలెక్టరేట్ ముట్టడి.....



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి. కనీస వేతనాలు 26000 పెంచాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో జూ పార్క్ వర్కర్స్ యూనియన్ నేతృత్వంలో గోడపత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది...ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్ జయ చంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు జి బాలసుబ్రమణ్యం, ఆప్కాస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి చిన్న బాబు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం గత 15 సంవత్సరాల నుంచి కనీస వేతనం పెంచడం లేదు అన్నారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు ఇచ్చినప్పటికీ ఏ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. ధరలన్ని విపరీతంగా పెరిగిపోతున్నాయి జీతం మాత్రం పెరగడం లేదు దీనివల్ల ఆర్థికంగా కార్మికులు చితికి పోతున్నారు. పంజాబ్ ఒరిస్సా రాష్ట్రాలలో కాంటాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయడం జరిగిందన్నారు పక్కనే ఉన్న తెలంగాణ ప్రభుత్వం కొంతమంది కాంటాక్ట్ చేసిందన్నారు ఆ రాష్ట్రాలకు ఉన్న పరిస్థితి ఏమిటి ఆంధ్ర రాష్ట్రంలో ఎందుకని కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయడం లేదు అని ప్రశ్నించారు.. గత 15 సంవత్సరాల నుంచి ఈ పార్కులో పనిచేస్తున్నప్పటికీ వారిని పెర్మనెంట్ చేయడం గాని జీతాలు పెంచకపోవడం గాని దారుణమన్నారు తక్షణమే వేతనం పెంపు కోసం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు... ఈ కార్యక్రమంలో జూ పార్క్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి సుదర్శన్ తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పై దాడి అమానుషం

### ఏ. ఐ. టి. యు.సి నియోజవర్గ అధ్యక్షులు సి వి.ఆర్ కుమార్, ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు షేక్.జమాలుల్లా

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

విద్యార్థుల పై దాడి అమానుషమని ఏ. ఐ.టి. యు.సి నియోజవర్గ అధ్యక్షులు సి.వి. ఆర్ కుమార్ , ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు షేక్.జమాలుల్లా పేర్కొన్నారు.మంగళవారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువత శాంతి యుతంగా చేస్తున్న ధర్నాను భగ్నం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు, యువత పై పోలీసులతో దాడి చేయించడం ఎంతవరకు సమంజసం అన్నారు. నీట్ పరీక్ష పేపరు లీకేజ్ బాధ్యులపై చర్యలు చేపట్టకుండా కేంద్ర ప్రభుత్వం తమ తప్పును కప్పి పుచ్చుకునేందుకు శాంతియుతంగా దాడులు చేస్తున్న విద్యార్థుల పై దాడులు చేయడం దారుణమన్నారు. అదేవిధంగా నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వంలో ప్రశ్నించే గొంతులను అణిచివేస్తూ, ఉపా చట్టాలు ప్రయోగించడం బాధాకరం అన్నారు. యువత , విద్యార్ధులతో పెట్టుకుంటే ప్రభుత్వాలు కూలిపోయిన సంఘటనలు పాలకులు గుర్తించాలని తెలిపారు.ఇకనైనా ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజవర్గ కార్యదర్శి జి శశి కుమార్, సీపీఐ పట్టణ కన్వీనర్ యాదాల సునీల్, ఏ.ఐ.టి. యు.సి జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ , సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ఏ. ఐ. వై.ఎఫ్ నాయకులు సి .వి.ఎల్, తదితరులు పాల్గొన్నారు.

## బి.ఎల్.ఓ.లు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి: స్పెషల్ ఆఫీసర్ చిన్నయ్య

### పొరపాట్లు లేకుండా సర్ పనులు పూర్తి చేయాలి: కమిషనర్ తనూజ



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సర్ కార్యక్రమంపై సమా వేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ తనూజ హాజరై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బి.ఎల్.ఓ. తమకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో ఎటువంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. సర్ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించి, అందులో ఎలాంటి లోపాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి మునికుమార్ తో పాటు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనేపూడి, చందనమూడి గ్రామాల్లో ఈ-కేవైసీ తనిఖీ: తహసీల్దార్ రాజేంద్ర

### సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందేందుకే ఈ-కేవైసీ.. క్షేత్రస్థాయిలో రికార్డులను పరిశీలించిన రెవెన్యూ యంత్రాంగం!



ప్రజా భూమి ప్రతినిధి దొరవారిసత్రం. మండల పరిధిలోని అనేపూడి మరియు చందనమూడి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పర్సనల్ డేటా ఈ-కేవైసీ నమోదు మరియు పరిశీలన ప్రక్రియను దొరవారిసత్రం తహసీల్దార్ రాజేంద్ర క్షేత్ర స్థాయిలో నేరుగా సందర్శించి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులతో కలిసి లబ్ధిదారుల రికార్డులను తహసీల్దార్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందాలనే దృఢ సంకల్పంతోనే ఈ-కేవైసీ ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలందరూ తమ ఆధార్ వివరాలతో ఈ-కేవైసీని సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ-కేవైసీ నమోదు వేళ ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తూ, నిర్దేశిత సమయంలోగా శాతాన్ని పూర్తి చేయాలని సచివాలయ, రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో స్థానిక రెవెన్యూ అధికారులు, విఆర్ఓలు, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## తిరుపతి టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి. తిరుపతి టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సర్వ సభ్య సమావేశంలో తిరుపతి జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి,తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ ఆఫిషియో సభ్యులు, డా॥డాలర్స్ దివాకర్ రెడ్డి , తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మీ తో కలిసి పాల్గొన్నారు. పార్టీ సంస్థాగత బలోపేతం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడం వంటి అంశాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. డా॥డాలర్స్ దివాకర్ రెడ్డి. మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు,పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్ 11
బుధవారం 22 జూలై 2026

# ఎస్ వి యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన ర్యాలీ....

## సర్వీసును క్రమబద్ధీకరించాలని విసికి వినతి........

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం లో దశాబ్దాలుగా పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ అధ్యాపకులు తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని మంగళవారం వర్సిటీ ప్రధాన ద్వారం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో వర్సిటీలో కాంట్రాక్ట్ అధ్యాపకులుగా సేవలందిస్తున్నటువంటి దాదాపు 200 మంది అధ్యాపకులు పాల్గొని తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వర్సిటీ ప్రధాన ద్వారం ముందున్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. అధ్యాపకులు అందరూ కలిసి పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ప్రధానద్వారం దగ్గర నుంచి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ యూనివర్సిటీ విసి తాత నర్సింగ్ రావు ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల





సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని విసి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అధ్యాపకుల అసోసియేషన్ అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ దశాబ్దాలుగా వర్సిటీలో సేవలు అందిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమదీకరించిన తర్వాతే మిగిలిన పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వర్సిటీలకు అకాడమిక్ ర్యాంకింగ్స్ కోసం, బోధన పరిశోధన రంగాల్లో కాంట్రాక్ట్ అధ్యాపకుల సేవలను ఉపయోగించుకుంటున్న వర్సిటీలు ప్రస్తుతం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులకు తమ సర్వీసును పరిగణలోకి తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 8 సంవత్సరాలు పైబడి అనుభవమున్న ప్రతి కాంట్రాక్ట్ అధ్యాపకుడికి అసోసియేట్ ప్రొఫెసర్ హోదా కలిగిన పోస్టులకు అర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు . ప్రైవేట్ మరియు డీవ్డ్ యూనివర్సిటీలలో పనిచేస్తున్న అధ్యాపకులను మాత్రం అసోసియేట్ ప్రొఫెసర్ పోస్ట్ కు అర్హత కల్పించడం అన్యాయమన్నారు. అనంతరం అధ్యాపక సంఘం కార్యదర్శి అంజన్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఇచ్చిన జీవో 110 ప్రకారం ప్రతి కాంట్రాక్ట్ ఆపకుడికి కనీస వేతనం ఇవ్వాల్సి ఉండగా వర్సిటీ అధికారులు దాన్ని నిర్లక్ష్యం చేస్తూ వచ్చారని, ఇప్పుడేమో మీరు కనీస వేతనం తీసుకోవడం లేదు కాబట్టి అనుభవం వున్న మీరు అసోసియేట్ ప్రొఫెసర్ పోస్ట్ కు అర్హత లేదని చెప్పడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఇలా ఏళ్ల తరబడి తమకు అన్యాయం జరుగుతూనే ఉందని ఇప్పటికైనా ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సంఘం నాయకులు రవిబాబు, షణ్ముఖ, సతీష్, వెంకటేశ్వర్లు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# యువతలో ఆవిష్కరణలు, స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించేందుకు ఆర్టీఐహెచ్ తిరుపతి స్టార్టప్ పిచ్చాథాన్ నిర్వహణ

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్), తిరుపతి ఆధ్వర్యంలో తిరుపతిలోని కాచప్పి ఆడిటోరియంలో ఆర్టీఐహెచ్ స్టార్టప్ పిచ్చాథాన్-2026 విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా యువ పారిశ్రామిక వేత్తలు, విద్యార్థి ఆవిష్కర్తలు మరియు స్టార్టప్ వ్యవస్థాపకులు తమ వినూత్న ఆలోచనలను నిపుణుల జ్యూరీ ముందుంచే అవకాశం పొందారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, ఆవిష్కర్తలు, అధ్యాపకులు, పరిశ్రమ ప్రతినిధులు మరియు స్టార్టప్ పర్యావరణ వ్యవస్థకు చెందిన భాగస్వాములు పాల్గొన్నారు. యువతలో ఆవిష్కరణాత్మక ఆలోచనలు, పారిశ్రామిక దృక్పథం, స్టార్టప్ సంస్కృతి మరియు పెట్టుబడులకు సిద్ధత పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న దీనానాథ్ హరపనహల్లి, జ్ఞాన్ సర్కిల్ వెంచర్స్ భాగస్వామి, స్టేషన్-ఎస్ వ్యవస్థాపకుడు, శ్రీ సిటీ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం సహ వ్యవస్థాపకుడు, "మంచి ఆలోచనకు మించి పెట్టుబడులకు సిద్ధమైన స్టార్టప్‌ను ఎలా నిర్మించాలి" అనే





అంశంపై ప్రసంగించారు. వినూత్న ఆలోచనలు మాత్రమే కాకుండా సమర్థవంతమైన అమలు, వినియోగదారుల అవసరాల అవగాహన, విస్తరణ సామర్థ్యం మరియు పెట్టుబడులకు సిద్ధతే విజయవంతమైన స్టార్టప్‌లకు కీలకమని ఆయన పేర్కొన్నారు. స్మితా రెడ్డి, లెక్స్‌స్టార్ట్ పార్ట్నర్స్ భాగస్వామి, స్టార్టప్‌లకు అవసరమైన చట్టపరమైన సన్నద్ధత, మేధోసంపత్తి హక్కుల పరిరక్షణ, నియంత్రణ నిబంధనల అనుసరణ మరియు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పొందేందుకు అవసరమైన అంశాలపై విలువైన సూచనలు అందించారు.డా. ప్రదీప్‌కుమార్ సుందరరాజ్, కెల్విన్6కే వ్యవస్థాపకుడు మరియు ప్రధాన కార్యనిర్వాహణ అధికారి, తన పారిశ్రామిక ప్రయాణాన్ని పంచుకుంటూ యువత వినూత్నంగా ఆలోచించాలని, సవాళ్లను అవకాశాలుగా మలుచుకుంటూ పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ పిచ్చాథాన్‌లో 10 స్టార్టప్‌లు తమ వినూత్న ఆలోచనలను జ్యూరీ సభ్యుల ముందుంచాయి. దీనానాథ్ హరపనహల్లి, స్మితా రెడ్డి, డా. ప్రదీప్‌కుమార్ సుందరరాజ్, విజయవంత్ మాథూర్ మరియు ప్రగతి డి., ఇంక్యుబేషన్ విభాగాధిపతి, ఆర్టీఐహెచ్ తిరుపతి సభ్యులుగా ఉన్న జ్యూరీ ఆవిష్కరణ, వ్యాపార సాధ్యత, విస్తరణ అవకాశాలు, మార్కెట్ సామర్థ్యం, చట్టపరమైన సిద్ధత, అమలు వ్యూహాలు మరియు పెట్టుబడులకు సిద్ధత వంటి అంశాలపై విలువైన సూచనలు అందించింది. ఈ సందర్భంగా విజయవంత్ మాథూర్ మాట్లాడుతూ, మంచి ఆలోచనలు ఉండటం మాత్రమే కాకుండా వాటిని సమర్థవంతంగా అమలు చేయడం, వినియోగదారుల అవసరాలను అర్థం చేసుకోవడం, నిరంతర అభ్యాసంతో ముందుకు సాగడమే విజయవంతమైన సంస్థల నిర్మాణానికి మూలమని అన్నారు. యువ ఆవిష్కర్తలు ఆర్టీఐహెచ్ తిరుపతి అందిస్తున్న ఇంక్యుబేషన్, మార్గదర్శకత్వం మరియు పర్యావరణ వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రారంభ దశ స్టార్టప్‌లను ప్రోత్సహించడం, విద్యార్థి ఆవిష్కర్తలకు మార్గదర్శకత్వం అందించడం, ఇంక్యుబేషన్, పరిశ్రమ భాగస్వామ్యాలు మరియు పెట్టుబడి అవకాశాలను కల్పించడం ద్వారా రాష్ట్రంలో ఆవిష్కరణలు, పారిశ్రామికవేత్తల పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఆర్టీఐహెచ్ తిరుపతి ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.కార్యక్రమం అనంతరం విద్యార్థులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, జ్యూరీ సభ్యులు, మార్గదర్శకులు మరియు పర్యావరణ వ్యవస్థ భాగస్వాములు పరస్పరం చర్చలు జరుపుతూ నెట్‌వర్కింగ్‌లో పాల్గొన్నారు. యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ ఆవిష్కరణ ఆధారిత పారిశ్రామిక సంస్కృతిని బలోపేతం చేయాలన్న ఆర్టీఐహెచ్ తిరుపతి సంకల్పాన్ని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది.

# శిశు మరణాలు జరగకుండా చూడాలి- జిల్లాస్థాయి శిశు మరణాల సమీక్ష సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శిశు మరణాల సమీక్ష సమావేశము నిర్వహించడం జరిగినది. ఆ మీటింగులో జిల్లావ్యాప్తంగా జూన్ నెలలో జరిగిన ఆరు శిశు మరణాలపై సమీక్ష నిర్వహించినారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాతాశిశు మరణములు జరిగిన ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారుల నుండి మరియు చికిత్స అందించిన ఆసుపత్రుల డాక్టర్ల నుండి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, అంగన్వాడీ కార్యకర్తలు వారికి అందించిన సేవలను గురించి సమీక్షించారు.



డిఎంహెచ్వో గారు మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది గర్భవతులు, బాలింతలు,చిన్నపిల్లలను క్రమం తప్పకుండా సందర్శించి వారికి అన్ని రకాల ఆరోగ్య సేవలు, సూచనలు, సలహాలు సకాలంలో అందించాలని, బాల్యవివాహాలు జరగకుండా చూడాలని, బిడ్డకు బిడ్డకు మధ్య కనీసం మూడు సంవత్సరాల ఎడం పాటించేటట్లు దంపతులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించినారు. సదర్ మీటింగునకు డీ సి హెచ్ ఎస్ డాక్టర్ ఆనందమూర్తి, గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్, రుయా హాస్పిటల్, ప్రైవేట్ ఆసుపత్రుల పీడియేట్రీషియన్లు, గైనకాలజిస్ట్ డాక్టర్లు, కమిటీ సభ్యులు,డి పి హెచ్ ఎన్ ఓ మంజుల, దామినేడు, భాకరా పేట, రైల్వే కోడూరు, బాలాయపల్లి, మధురానగర్, ఎంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సూపర్వైజర్లు,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రగిరి మండలంలో అందించిన 6 "షైనింగ్ స్టార్" అవార్డుల్లో శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ విద్యార్థులే మూడు అవార్డులు కైవసం..!

## విద్యార్థులకు పురస్కారాలు అందజేసినజిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, కలెక్టర్ వెంకటేశ్వర్..

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:

చంద్రగిరి శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీకి చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిష్టాత్మక "షైనింగ్ స్టార్" అవార్డులను దక్కించుకున్నారు. 2026 పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ పురస్కారాలు లభించాయి. మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల నుంచి మొత్తం ఆరుగురు విద్యార్థులకు ఈ అవార్డులు ప్రకటించగా, అందులో మూడు అవార్డులు ఒక్క శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకే రావడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యే క కార్యక్రమంలో ఈ అవార్డులను జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా విద్యార్థులు వి. ఆదిల్, బి. చరణ్, జె. జయస్విని ఈ పురస్కారాలను అందజేశారు. ఇందులో భాగంగా ఒక్కో విద్యార్థికి రూ. 20,000 నగదు పురస్కారంతో




పాటు ప్రశంసా పత్రాన్ని బహూకరించారు. ఈ అవార్డు గ్రహీతలలో వి. ఆదిల్ పదవ తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 589 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. అలాగే బి. చరణ్ 587 మార్కులు, జె. జయస్విని 580 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. విద్యార్థుల నిరంతర శ్రమ, పాఠశాల ఉపాధ్యాయుల బోధనా పటిమ వల్లే ఈ ఘనత సాధ్యమైందని పాఠశాల ప్రిన్సిపాల్ ముజీబ్, టీడీపీ మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు, పాఠశాల భవన యజమానురాలు లంకెళ్ళ లలిత కొనియాడారు. అవార్డులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుడ్డుకూ... కాలం కలిసి వచ్చింది..!

- తిరుపతి లో ఒక్క గుడ్డు రూ.9.. సామాన్యుడి బడ్జెట్‌పై మరో భారం
- ఒకప్పుడు చవకైన పోషకాహారం... నేడు లెక్కలు వేసుకుని కొనాల్సిన పరిస్థితి
- ధరల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వినియోగదారుల విజ్ఞప్తి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

"చికెన్ కొనలేకపోతే గుడ్డు ఉంది" అనే మాట ఒకప్పుడు సామాన్య కుటుంబాలకు ధైర్యాన్ని ఇచ్చేది. కానీ ఇప్పుడు ఆ మాట కూడా గతమైపోతోంది. ఇప్పటికే చికెన్, మటన్ ధరలు సామాన్యుడి అందుబాటుకు దూరమవగా, తాజాగా గుడ్డు ధర కూడా ఒక్కోటి రూ.9కు చేరుకోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ఒకప్పుడు పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యంత చవకగా లభించే పోషకాహారంగా పేరొందిన గుడ్డు, ఇప్పుడు కొనుగోలు చేయాలంటే రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోజువారీ కూలీపై ఆధారపడే కుటుంబాల్లో నలుగురికి ఒక్కపూట గుడ్లు పెట్టాలన్నా రూ.36 ఖర్చవుతోంది. నెల రోజుల లెక్క చూస్తే ఇది వెయ్యి రూపాయలకు పైగా చేరుతుండటంతో చాలామంది కుటుంబాలు గుడ్డు వినియోగాన్ని తగ్గిస్తున్నట్లు చెబుతున్నారు. పిల్లల ఎదుగుదలకు, గర్భిణులకు, వృద్ధులకు, రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు వైద్యులు గుడ్డును ఆహారంలో భాగంగా తీసుకోవాలని సూచిస్తుంటారు. అయితే పెరుగుతున్న ధరల కారణంగా ఆ పోషకాహారం కూడా సామాన్య కుటుంబాలకు క్రమంగా దూరమవుతోందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే బియ్యం, పప్పులు, కూరగాయలు, వంటనూనె, గ్యాస్ వంటి నిత్యావసర వస్తువుల ధరలు గృహ బడ్జెట్‌ను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఇప్పుడు గుడ్డు ధర కూడా అదే బాటలో సాగడంతో "పోషకాహారం కూడా ఖర్చు చూసుకుని కొనాల్సిన రోజులు వచ్చాయి" అని పలువురు అంటున్నారు. వ్యాపార వర్గాల సమాచారం ప్రకారం ఉత్పత్తి వ్యయాల పెరుగుదల, కోళ్ల దాణా ధరల




పెరుగుదల, సరఫరా-డిమాండ్ మార్పులు వంటి కారణాలతో గుడ్డు ధరలు పెరుగుతున్నాయని చెబుతున్నారు. అయితే వినియోగదారుల అభిప్రాయం మాత్రం వేరు. నిత్యావసర ఆహార పదార్థాల ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం మార్కెట్‌పై నిరంతర పర్యవేక్షణ చేపట్టి అవసరమైతే ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# ఎల్లమ్మ జాతరలో, టిబి,ముక్త్ భారత్, అవగాహన సదస్సు.

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుపతి జిల్లా కుష్ఠు,ఎయిడ్స్ మరియు క్షయ నివారణ ఇంఛార్జి అధికారి డాక్టర్ రాజానాయక్ మరియు రేణిగుంట మండల వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి,ఆదేశాల మేరకు మంగళవారం 21/07/2026 వ తేదీన రేణిగుంట లోని శ్రీ ఎల్లమ్మ దేవత జాతర మహోత్సవంలో"ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్'' అనేఅవగాహన కార్యక్రమాన్ని హెల్త్ సూపర్వైజర్ కామరాజు,టిబి సూపర్వైజర్ సుమశ్రీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కామరాజు భక్తులనుద్దేశించి మాట్లాడుతూ "టిబి ముక్త్ భారత్" అంటే "క్షయవ్యాధి (టిబి) లేని భారతదేశం" అని, భారత దేశం నుండి క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. దీని కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఉచిత మందులు మరియు టి.బి రోగులకు పౌష్టికాహార సహాయం కూడా అందిస్తున్నాయని తెలిపారు. ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ (పి, ఎం, టి ,బి,ఎం,బీ,ఏ ) అనేది 2030 నాటికి దేశం నుండి క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి భారత ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక జాతీయ ఆరోగ్య కార్యక్రమంగా పేర్కొన్నారు. ఈ పథకం కింద,టీబీరోగులకుఉచిత పరీక్షలు,చికిత్సతో పాటు, పోషకాహారం మరియు సామాజిక మద్దతును అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. దాతలు,కార్పొరేట్ సంస్థలు,రాజకీయ నాయకులు లేదా సాధారణ పౌరులు టీబీ రోగులను దత్తత తీసుకొని, వారికి 6 నెలల నుండి 3 సంరాల వరకు అవసరమైన పోషకాహారాన్ని అందించ వచ్చని, ఉచిత క్షయ నిర్ధారణ, చికిత్సలను ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో టీబీ పరీక్షలు,మందులు పూర్తిగా ఉచితంగా లభిస్తాయని పేర్కొన్నారు. టీబీ వ్యాధిగ్రస్తులపై సమాజం ఎలాంటి వివక్ష చూపరాదని, వారికి అండగా ఉండాలని ఈ కార్య క్రమం ద్వారా ప్రభుత్వం కోరుతోందని, ప్రజలలో అవగాహన కోసం రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం సమయం జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం వంటివి టీబీ లక్షణాలు కావొచ్చని,టీబీ అనేది పూర్తిగా నయం చేయగల వ్యాధేనని,వైద్యుల సూచనల ప్రకారం మందులు వాడటం ద్వారా దీనిని పూర్తిగా తరిమి కొట్టవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలలో టిబి సూపర్వైజర్ సుమశ్రీ,శ్రీ ఎల్లమ్మ దేవత జాతరకు విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు.



# జీవో నెంబర్ , 396 రద్దు చేయాలి: ఎంపీ అవినాష్ రెడ్డికి లేఖదారుల వినతి

## పి పి పి వద్దు,జీవనోపాధి కాపాడండి: అవినాష్ రెడ్డికి వినతిపత్రం

ప్రజాభూమి,పులివెందుల

జీవో నెంబర్ 369 రద్దు చేయాలని డాక్యుమెంట్ లేఖదారులు మంగళవారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. జీవో నెంబర్ 396లను తక్షణమే రద్దు చేయాలని ఆర్ ఎస్ కె కేంద్రాల ఏర్పాటు, రిజిస్ట్రేషన్ శాఖ ప్రైవేటీకరణ, పి పి పి విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము, ప్రభుత్వం లేఖదారుల జీవనోపాధికి భంగం కలిగించే ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని, తమ తరపున నిలబడి పోరాడాలని ఎంపీని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి స్పందిస్తూ ఈ విషయాన్ని పైస్థాయి అధికారులతో చర్చించి డాక్యుమెంట్ రైటర్లకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విరూపాక్షి, బసవరాజు, డిసివి ప్రసాద్, ఒంటెద్దు రామాంజనేయరెడ్డి, భార్గవ, ఒంటెద్దు శివ రామలింగారెడ్డి,భార్గవ్,వీజీ వలి, నరేష్, అమీర్ భాష, రియాజ్, విజయ్, రఫీ వంశీ,సలీం, రాజశేఖర్ లు తదితరులు పాల్గొన్నారు.



# పంటల బీమా గడువు జులై 24 వరకు పొడిగింపు

## ఖరీఫ్ బీమా ప్రీమియం చెల్లించండి: వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండల కొత్తపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది"కార్యక్రమంలో భాగంగా పీఎం ఫసల్ బీమా పథకంపై మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. 2026 ఖరీఫ్ సీజన్‌కు పంటల బీమా ప్రీమియం చెల్లింపు గడువులను ఆయన వివరించారు. వాతావరణ ఆధారిత బీమా ఆర్ డబ్ల్యు బి సి ఐ ఎస్. వేరుశనగ, పత్తి, అరటి, టమోటా, చీని, నిమ్మ - జులై 24లోపు,వేరుశనగ: ఎకరాకు రూ 562, పత్తి: రూ 2023, అరటి: రూ 3061, నిమ్మ: రూ 2782,దిగుబడి ఆధారిత బీమా పీఎం ఎఫ్ బి వై : వరి, జొన్న, కంది, మినుము, ఉల్లి, పసుపు జులై 31లి లోపు, వరి: రూ 85, జొన్న: రూ 38, కంది: రూ 36, మినుము: రూ 38, ఉల్లి: రూ 91, పసుపు: రూ 182బ్యాంకు రుణ రైతుల ప్రీమియం బ్యాంకే కడుతుంది. ఇతర రైతులు భూ పాసుబుక్, ఆధార్, బ్యాంకు పాసుబుక్, పంట ధ్రువీకరణతో మీసేవ/సచివాలయంలో చెల్లించాలి. పంట నమోదు ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరి అని, లేకుంటే బీమా వర్తించదని అధికారి స్పష్టం చేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ మోడల్ మేకర్ యామిని లతా రెడ్డి జీవామృత తయారీ పై డెమో ఇచ్చారు.



# భక్తి శ్రద్ధలతో గంగమ్మ తల్లి జాతర ఘనంగా నిర్వహణ

## నెలవాయి గ్రామంలో పొంగళ్ల సమర్పణతో ప్రత్యేక పూజలు

ప్రజాభూమి ప్రతినిధి -- బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండల పరిధిలోని నెలవాయి గ్రామంలో గ్రామదేవత శ్రీ గంగమ్మ తల్లి జాతరను గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సంప్రదాయబద్ధంగా పొంగళ్లను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలతో పాటు వారి బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. మహిళలు, యువకులు, చిన్నారులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. గంగమ్మ తల్లి అనుగ్రహంతో గ్రామంలో సుఖశాంతులుపంటల సమృద్ధి, ప్రజల ఆరోగ్యం చేకూరాలని భక్తులు ప్రార్థించారు. జాతర వేడుకలు గ్రామ ప్రజల ఐక్యతకు, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయి.



# నాగాయలంక మత్స్యకార గ్రామాలకు మహర్దశ

**లోక్‌సభలో ఎంపీ బాలశౌరి ప్రత్యేక ప్రస్తావన**
**సోర్లగొంది, గుల్లలమోద గ్రామాల అభివృద్ధికి**
**₹3.96 కోట్లు**
**కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లిఖితపూర్వక వెల్లడి**



న్యూఢిల్లీ / నాగాయలంక (ప్రజాభూమి ప్రతినిధి):
ఇటీవల జరిగిన వర్షాకాల పార్లమెంట్ సమావేశాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా నాగాయలంక మండలంలో ఉన్న తీరప్రాంత మత్స్యకార గ్రామాలు సోర్లగొంది, గుల్లలమోద సమగ్ర అభివృద్ధిపై ఎంపీ బాలశౌరి లోక్‌సభలో ప్రత్యేకంగా ప్రశ్నించారు. దీనికి కేంద్ర మత్స్య, పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమల శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్) లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.దేశవ్యాప్తంగా తీరప్రాంత మత్స్యకార గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర మంత్రి వివరంగా వివరించారు.కేంద్రం 100% నిధులతో CRCFV పథకంప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (PMMSY) కింద ఒక్కో మోడల్ మత్స్యకార గ్రామానికి రూ.7.50 కోట్ల అంచనా వ్యయంతో 60:40 నిష్పత్తిలో (కేంద్ర-రాష్ట్ర నిధుల భాగస్వామ్యం) అభివృద్ధి పథకాలు అందుబాటులో ఉన్నాయని మంత్రి వెల్లడించారు. అయితే, ఈ ప్రత్యేక పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటివరకు వినియోగించుకోలేదని తెలిపారు.అయినప్పటికీ, తీరప్రాంత మత్స్యకారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం మరో కీలక కార్యక్రమాన్ని ప్రారంభించిందని మంత్రి చెప్పారు.

వాతావరణ మార్పులకు తట్టుకునే తీరప్రాంత మత్స్యకార గ్రామాల (Climate Resilient Coastal Fishermen Villages – CRCFV) అభివృద్ధి కోసం దేశవ్యాప్తంగా 100 గ్రామాలను ఎంపిక చేశారు.

**కృష్ణా జిల్లా నాగాయలంక మండలంలోని సోర్లగొంది, గుల్లలమోద గ్రామాలకు కేంద్రం భారీగా నిధులు మంజూరు.వాతావరణ మార్పులను తట్టుకునే తీరప్రాంత మత్స్యకార గ్రామాల పథకం కింద 100% కేంద్ర నిధులతో అభివృద్ధి.ఆంధ్రప్రదేశ్‌లోని 15 గ్రామాలకు రూ.30 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం .. ఇప్పటికే రూ.15 కోట్లు విడుదల. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన గడువు 30 సెప్టెంబర్ 2026 వరకు పొడిగింపు.**

ఈ పథకానికి అయ్యే 100 శాతం వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఈ పథకం కింద ఒక్కో గ్రామానికి రూ.2 కోట్లు కేటాయించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సంప్రదించి రాష్ట్రంలో మొత్తం 15 గ్రామాలను ఎంపిక చేయగా, అందులో కృష్ణా జిల్లాలోని సోర్లగొంది మరియు గుల్లలమోద గ్రామాలు చోటు దక్కించుకున్నాయి. ఈ 15 గ్రామాల అభివృద్ధికి రూ.30 కోట్ల ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం ఆమోదించగా, మొదటి విడతగా రూ.15 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి ప్రకటించారు.గ్రామాల వారీగా నిధుల కేటాయింపులు & చేపడుతున్న పనులు:1. గుల్లలమోద గ్రామం (మొత్తం కేటాయింపు వ్యయం: రూ. 200.05 లక్షలు)జెట్టీ విస్తరణ మరియు పడవల నిలుపుదల సదుపాయాలు: రూ. 144.20 లక్షలు (1,450 మంది మత్స్యకారులకు లబ్ధి)సముద్ర కేజ్ కల్చర్: రూ. 30.00 లక్షలుఐస్ బాక్సులు: రూ. 14.85 లక్షలుసముద్ర శైవలాల (Seaweed) సాగు: రూ. 5.00 లక్షలుకలర్ GPS పరికరాలు: రూ. 4.00 లక్షలుప్రాణరక్షణ పరికరాలు: రూ. 2.00 లక్షలు2. సోర్లగొంది గ్రామం (మొత్తం కేటాయింపు వ్యయం: రూ. 195.90 లక్షలు)

ఉమ్మడి చేపల మార్కెట్: రూ. 60.00 లక్షలు సముద్ర కేజ్ కల్చర్: రూ. 40.00 లక్షలు బహుళ ప్రయోజన మత్స్య కేంద్రం: రూ. 40.00 లక్షలుసౌర చేపల ఆరబెట్టే యూనిట్లు: రూ. 20.00 లక్షలుచేపల ఆరబెట్టే వేదిక: రూ. 10.00 లక్షలుప్రాణరక్షణ పరికరాలు (లైఫ్ బోయ్, లైఫ్ జాకెట్లు): రూ. 7.50 లక్షలు సముద్ర శైవలాల పైలట్ ప్రాజెక్టులు: రూ. 5.50 లక్షలు16 మీటర్ల హైమాస్ట్ సౌర దీపాలు (2): రూ. 5.00 లక్షలుసౌర దీపాలు: రూ. 4.00 లక్షలుకలర్ GPS పరికరాలు: రూ. 4.00 లక్షలుPMMSY పథకం గడువు పొడిగింపుప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (PMMSY) పథకం గడువును 30 సెప్టెంబర్ 2026 వరకు పొడిగించినట్లు కేంద్ర మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. నాగాయలంక మండలంలోని ఈ రెండు గ్రామాల్లో ఆధునిక వసతులు కల్పించడం ద్వారా స్థానిక మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపడటంతో పాటు ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఆంధ్రప్రదేశ్ పర్యాటకానికి బెస్ట్ వెడ్డింగ్ డెస్టినేషన్ ఎమర్జింగ్ స్టేట్ అవార్డు

**ఇంటర్నేషనల్ వెడ్డింగ్ అండ్ టూరిజం కాన్ క్లేవ్ (ఐడబ్ల్యూటీసీ) వేదికగా జైపూర్ లో అవార్డు అందుకున్న మంత్రి కందుల దుర్గేష్**
**డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దుతామని వెల్లడి**

రాజస్థాన్(జైపూర్) / అమరావతి ప్రజాభూమి ప్రతినిధి
రాజస్థాన్ లోని జైపూర్‌లో జరుగుతున్న ఇంటర్నేషనల్ వెడ్డింగ్ అండ్ టూరిజం కాన్ క్లేవ్ (IWTC) లో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి మరో అరుదైన గౌరవం దక్కింది. పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను డెస్టినేషన్ వెడ్డింగ్స్ కు ప్రత్యేక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు, ఈ రంగంలో కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలకు గాను ఏపీకి బెస్ట్ వెడ్డింగ్ డెస్టినేషన్ ఎమర్జింగ్ స్టేట్ అవార్డు పురస్కారం లభించింది.ఈ ప్రతిష్టాత్మక అవార్డును రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ సోమవారం రాత్రి జైపూర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో నిర్వాహకుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ..కేంద్ర సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని ఏపీ సర్కార్ పర్యాటకాభివృద్ధి కోసం చేస్తున్న కృషికి ఈ అవార్డు నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు. "దేశీయ, అంతర్జాతీయ వివాహ వేడుకలకు ఏపీయే ఫేవరెట్ స్పాట్ గా ఉండేలా చేస్తామన్నారు. అందమైన లోకేషన్లు.. అద్భుతమైన ఆతిథ్యం తో పాటు రాబోయే రోజుల్లో ఏపీని డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.ఇటీవలే కేరళలో గ్లోబల్ ట్రావెల్ మార్కెట్ అందించిన బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్ అవార్డు మరియు గోవాలో ఇండియన్ రూట్స్ ఎడిటర్స్ ఛాయిస్ విభాగంలో అరకు కు మోస్ట్ ఇన్ స్టాగ్రామబుల్ ల్యాండ్ స్కేప్ అవార్డును అందుకున్నామని, ఇప్పుడు మరో అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కృష్ణా యూనివర్సిటీలో 'హరిత శోభ'.. NEP సారథి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి




కృష్ణా విశ్వవిద్యాలయంలో జాతీయ విద్యా విధానం-2020 (NEP 2020) ఆశయాలకు అనుగుణంగా 'ఎన్ఈపీ సారథి' జూలై 2026 నెలవారీ కార్యకలాపాల నివేదికలో భాగంగా "హరిత ప్రాంగణం (Green Campus) - ఉత్తమ ఆచరణలు (Best Practices)" అనే విశిష్ట అంశంపై విస్తృత పర్యా వరణ పరిరక్షణ కార్యక్రమాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.పచ్చదనం పెంపొందించేలా బృహత్ మొక్కల పెంపకంకార్యక్రమంలో భాగంగా ప్రాంగణంలో అధ్యాపకులు, విద్యార్థులు కలిసి భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం (Plantation Drive) చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. వర్సిటీ ప్రాంగణంలో పచ్చదనాన్ని పెంపొందించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పిలుపునిచ్చారు.ప్లాస్టిక్ రహిత ప్రాంగణ అవగాహన ర్యాలీఅనంతరం 'ప్లాస్టిక్ రహిత ప్రాంగణం' లక్ష్యంగా విద్యార్థులు విశేష అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని, పర్యావరణ పరిరక్షణ నినాదాలు చేస్తూ ప్రాంగణమంతా ఊరేగింపుగా వెళ్లారు.ఒకసారి మాత్రమే ఉపయోగించే (సింగిల్ యూజ్) ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించాలి.ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత ఉత్పత్తులనే నిత్య జీవితంలో భాగం చేసుకోవాలి.హరిత ప్రాంగణ రక్షణకు విద్యార్థుల ప్రతిజ్ఞకార్యక్రమ ముగింపులో వర్సిటీ విద్యార్థులందరూ ఏకగ్రీవంగా ప్రతిజ్ఞ చేశారు. పరిశుభ్రమైన, పచ్చని, ప్లాస్టిక్ రహిత ప్రాంగణాన్ని తీర్చిదిద్దేందుకు, స్థిరమైన అభివృద్ధి (Sustainable Development) సాధించేందుకు మరియు పర్యావరణహిత జీవన విధానాలను నిత్యం ఆచరించేందుకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.NEP 2020 ఆశయాల సాధన దిశగా..ఈ కార్యకలాపాలు విద్యార్థుల్లో పర్యా వరణస్పృహను పెంచడమే కాకుండా, బాధ్యతాయుతమైన పౌరసత్వ భావనను పెంపొందించాయని అధ్యాపకులు తెలిపారు. జాతీయ విద్యా విధానం–2020 లక్ష్యాలకు అనుగుణంగా విశ్వవిద్యాల యాన్ని పూర్తిస్థాయి హరిత ప్రాంగణంగా మార్చడమే తమ సంకల్పమని వర్సిటీ వర్గాలు వెల్లడించాయి.

# మహిళల భద్రత గాలికి.. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నిప్పులు

**గుంటూరు ఘటనపై మచిలీపట్నంలో హోరెత్తిన నిరసన ..ఉప్పల హారిక ధ్వజం**




మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి
రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని, దాడులు రోజురోజుకూ పెరిగిపోవడం అత్యంత దారుణమని కృష్ణాజిల్లా వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం చైర్‌పర్సన్ ఉప్పల హారిక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం పిలుపుమేరకు మచిలీపట్నంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన విమర్శలు & డిమాండ్లు హక్కుల కాలరాపడమే పరామర్శలపై కేసులు:గుంటూరులో దారుణానికి ఒడిగట్టిన నిందితులపై చర్యలు తీసుకోకపోగా, బాధిత మహిళను పరామర్శించేందుకు వెళ్లిన వైఎస్సార్‌సీపీ నేతలను బెదిరించడం, కేసులు పెడతామని హెచ్చరించడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని మండిపడ్డారు. ప్రభుత్వం పూర్తి వైఫల్యం:శాంతిభద్రతలను పరిరక్షించడంలోనూ, మహిళలకు భద్రత కల్పించడం లోనూ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఉప్పల హారిక ఆరో పించారు.తక్షణమే న్యాయం చేయాలి:గుంటూరు ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితురాలికి తక్షణమే న్యాయం అందించాలని డిమాండ్ చేశారు. భవిష్య త్తులో ఇలాంటి అమానుష ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో బాధితులను ఓదార్చడం నేరమా? బాధితులకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వమే, పరామర్శకు వెళ్లిన వారిపై చర్యలకు దిగడం దురదృష్టకరం!— ఉప్పల హారిక, వైఎస్సార్‌సీపీ కృష్ణాజిల్లా మహిళా విభాగం చైర్‌పర్సన్ పెద్దఎత్తున పాల్గొన్న నాయకులు:ఈ నిరసన కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ మాజీ చైర్‌పర్సన్ వెంకటేశ్వరమ్మ, కృత్తివెన్ను జడ్పీటీసీ మైలా రత్నకుమారితో పాటు పలువురు మాజీ కార్పొరేటర్లు, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవా నిబద్ధతే వైద్య రంగానికి బలమైన పునాది




**నర్సులే వైద్య వ్యవస్థకు అసలైన వెన్నెముక రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర**
**గ్రేస్ నర్సింగ్ కళాశాల 11వ బ్యాచ్ రిలీవింగ్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి**

మచిలీపట్నం రూరల్ ప్రజాభూమి ప్రతినిధి
రోగులకు నిరంతరం సేవలు అందిస్తూ, వారిలో మానసిక ధైర్యాన్ని నింపే నర్సులే వైద్య వ్యవస్థకు అసలైన వెన్నెముక అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కొనియాడారు. వారి సేవా దృక్పథమే మొత్తం వైద్య రంగానికి బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. మంగళవారం పోతేపల్లి గ్రామం లోని గ్రేస్ నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన బీఎస్సీ నర్సింగ్ 11వ బ్యాచ్ రిలీవింగ్ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ముఖ్య పాయింట్లు:సేవా రంగంలో ప్రత్యేక స్థా నం: డాక్టర్లు వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తే... రోగికి నిరంతరం అత్యంత చేరువగా ఉంటూ, త్వరగా కోలుకునేలా ప్రాణం పోసేది నర్సులేనని మంత్రి స్పష్టం చేశారు.గ్రేస్ కళాశాల కృషి అభినందనీయం: 1988లో చిన్న ఏఎన్ఎం స్కూల్‌గా ప్రారంభమై, 2010 నాటికి బీఎస్సీ నర్సింగ్ కళాశాలగా ఎదిగి... నేడు 11వ బ్యాచ్‌ను విజయవంతంగా సమాజానికి అందించడం అభినందనీయమన్నారు.వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట: విద్యా, వైద్య రంగాలకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు.ప్రజారోగ్యం - సేంద్రియ వ్యవసా యం: విచక్షణారహితంగా రసాయన ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంతో పాటు నీటి, గాలి కాలు ష్యాన్ని తగ్గించాల్సిన అవసరం ఉంద న్నారు. విద్యార్థులకు మంత్రి శుభాకాంక్షలు:కోర్సు పూర్తి చేసుకుని సేవారంగంలోకి అడుగుపెడుతున్న విద్యార్థులు సేవా దృక్పథంతో పనిచేసి కళాశా లకు, రాష్ట్రానికి మంచి పేరు తేవా లని కోరారు. ప్రస్తుతం దేశ విదేశాల్లో నర్సింగ్ వృత్తికి అత్యంత విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ప్రతిభతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాం క్షించారు. హాజరైన ప్రము ఖులు:ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాం డెంట్ సరస్వతి, ప్రిన్సిపాల్ మాధవి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, కూటమి నాయకులు కొనకళ్ళ జగన్నాథం (బుల్లయ్య), తలారి సోమశేఖర్, సుబ్రహ్మణ్యం, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



**వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలంటూ ..**

# మోకాళ్ళపై తిరుమలగిరి మెట్లు ఎక్కి ప్రత్యేక పూజలు

**వైయస్ జగన్మోహన్ రెడ్డి వీరాభిమాని బొడ్డు ప్రవీణ్ కుమార్ ని అభినందించిన జగ్గయ్యపేట ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు**



జగ్గయ్యపేట, ప్రజా భూమి
జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో బొడ్డు ప్రవీణ్ కుమార్ మోకాళ్లపై మెట్ల మీద నడుచుకుంటూ, ప్రత్యేక పూజలు నిర్వహించారు.వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్రం, జనగామ జిల్లా లింగంపల్లికి చెందిన వైఎస్ జగన్ వీరాభిమాని బొడ్డు ప్రవీణ్ కుమార్ తిరుమలగిరి శ్రీ స్వయంభు వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగ్గయ్యపేట నియోజ కవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఆయనతో పాటు స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.బొడ్డు ప్రవీణ్ కుమార్ ఆలయ మెట్లను మోకాళ్లపై ఎక్కుతూ తన మొక్కును చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా బొడ్డు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని సంకల్పించి ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలోని 50 దేవాలయాలను దర్శించుకున్నానని తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లోని 175 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో దేవాలయాన్ని దర్శించుకోవాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఆ కార్యక్రమంలో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌లో తొలి దర్శనాన్ని జగ్గయ్యపేట నియోజకవర్గంలోని తిరుమలగిరి శ్రీ స్వయంభు వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి ప్రారంభించినట్లు వెల్లడిం చారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజలు అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు సరైన తీర్పు ఇస్తారని, వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఖాయ మనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ఈ సంద ర్భంగా జగ్గయ్యపేటనియోజకవర్గ ఇన్చార్జి తన్నీ రు నాగేశ్వరరావు మాట్లాడుతూ లింగంపల్లి ప్రవీ ణ్ కుమార్ ని అభినందించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలనే ప్రవీణ్ కుమార్ సంక ల్పం నెరవేరుతుందని అన్నారు.ఈ కార్యక్ర మం లో జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠ, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, స్థానిక నాయకులు మెట్టు ఏడుకొండలు, రాచ బం టి వెంకటనారాయణ, కరిసే కరుణాకర్, బండి రామాంజనేయులు, పింగళి నరసింహారెడ్డి, దొంగల జానకి రామయ్య, కొట్టే నగేష్, గూడపాటి శేషయ్య, మోరే దుర్గాప్రసాద్, గోళ్ళ రామకృష్ణ గుదారి బోరస్వామి, కొంద్రు పుల్లయ్య, లింగిశెట్టి వెంకటేష్, దర్శి గోపి, గుడికుంట్ల పుల్లయ్య, కారపు నాగరాజు, పాప గంటి ప్రవీణ్, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు భక్తులు పాల్గొన్నారు.



Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

# డీసీసీబీ సీనియర్ అధికారుల వేతన సవరణను వెంటనే అమలు చేయాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నపనేని రంగబాబు విజ్ఞప్తి !



**ప్రజాభూమి ప్రతినిధి నూజివీడు**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13 జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల (డీసీసీబీలు)లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అధికారులైన సీఈఓలు, జనరల్ మేనేజర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్ల వేతన సవరణను తక్షణమే అమలు చేయాలని ఏపీసీసీబీ ఓఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నపనేని రంగబాబు డిమాండ్ చేశారు. మంగళవారం నూజివీడు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు శాఖ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ " సమాన పనికి సమాన గౌరవం, సముచిత వేతనం ప్రతి ఉద్యోగి రాజ్యాంగబద్ధమైన హక్కు" అని స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగాడీసీసీబీలలో పనిచేస్తున్న మూడు వేలకుపైగా ఉద్యోగులకు వేతన సవరణ అమలు చేసినప్పటికీ, కేవలం 60 మంది సీనియర్ అధికారుల వేతన సవరణను మాత్రమే పెండింగ్‌లో ఉంచడం తీవ్ర వివక్షకు, అన్యాయానికి నిదర్శనం అని ఆవేదన వ్యక్తం చేశారు.2023లో జరిగిన జిల్లా బదిలీలకు సంబంధించిన హైకోర్టు కేసులను ఉపసంహరించుకుంటేనే వేతన సవరణ అమలు చేస్తామని యాజమాన్యం షరతు విధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం అని ఆయన విమర్శించారు. ఉద్యోగుల న్యాయమైన వేతన హక్కులను కోర్టు కేసులతో ముడిపెట్టడం ఏ విధంగానూ సమర్థనీయం కాదని అన్నారు. సీనియర్ అధికారులు బ్యాంకుల అభివృద్ధి, ఆర్థిక క్రమశిక్షణ, లాభదాయకత, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి అధికారుల న్యాయమైన హక్కులను నిర్లక్ష్యం చేయడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్య అని పేర్కొన్నారు.

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అసోసియేషన్ దశలవారీ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టిందనివెల్లడించారు.జూలై 17వ తేదీ నుంచి డిమాండ్స్ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతున్నాం జూలై 20 నుంచి 24వ తేదీ వరకు ప్రతి రోజు భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నాం, జూలై 27న సామూహిక సెలవు పాటించనున్నాం జూలై 31న విజయవాడలో సామూహిక సెలవుతో భారీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నాం.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, డీసీసీబీ యాజమాన్యాలు సానుకూల దృక్పథంతో స్పందించి, సీనియర్ అధికారుల వేతన సవరణను ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే అమలు చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాన్ని విస్తరిస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమానికి రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల నాయకులు నీలం నాగేశ్వరరావు, ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాసరావు, బ్యాంకు ఉద్యోగులు మరియు సొసైటీ ఉద్యోగులు సంఘీభావం ప్రకటించి పూర్తి మద్దతు తెలిపారు.

## పంటల బీమాలో ప్రతి రైతు నమోదుఅయ్యేలా చర్యలు తీసుకోవాలి.

### వ్యవసాయ శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ.



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అందిస్తున్న పంటల భీమాలో ప్రతీ రైతు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వ్యవసాయాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల భీమా పథకంపై రూపొందించిన వాల్ పోస్టర్ ను కలెక్టర్ మంగళవారం కలెక్టర్ వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వాతావరణంలో వచ్చే ప్రతికూల మార్పులతో పంట నష్టం కలిగే ఆర్థిక ఇబ్బందుల నుండి రైతులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల భీమా పథకంను అమలు చేస్తున్నాయన్నారు. పత్తి పంటకు ఎకరానికి 1900 రూపాయలు, నిమ్మ పంటకు 2500 రూపాయలు చొప్పున జూలై , 31 వతేదీ లోగా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. అకాల, అధిక వర్షపాతం, చీడపీడల వాతావరణం, అధిక ఉష్ణోగ్రత, గాలివేగం, గాలిలో తేమశాతం, తదితర కారణాలతో జిల్లాలో పత్తి , నిమ్మ పంటలకు వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం వర్తిస్తుందని, పత్తి పంటకు ఎకరానికి 38 వేలు, నిమ్మ పంటకు 50 వేల రూపాయలు చొప్పున పరిహారం అందించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ భూమి కలిగిన రైతులు, కౌలుదారులు ఈ పథకానికి అర్హులని, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, భూమి పాస్ బుక్ నాకళ్ళు, పంటవేసినట్లు ధృవీకరించిన ధ్రువీకరణ పత్రం లేదా స్వీయ ధ్రువీకరణ ఆధార్ అనుసంధానమైన బ్యాంకు ఖాతా, భూ వివరాలు మరియు ఇతర అవసరమైన పత్రాలతో సమీప కామన్ సర్వీస్/ పంటల భీమా పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా/ పంటల భీమా యాప్/ అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ ప్రతినిధి ద్వారా నమోదు చేసుకోవచ్చున్నారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, ఉద్యానవన అధికారి షాజా నాయక్, వ్యవసాయ, అనుబంధ రంగాల శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీకి చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్కు భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి జయలక్ష్మి ఆదేశం.

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**

ఏలూరు, జిల్లాలో ఆగష్టు నెలలో 26 గ్రామాలలో 14 వేల 153 పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమీషనర్ జి. జయలక్ష్మి కి తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుండి 22ఏ దరఖాస్తుల పరిష్కారం, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, రీ సర్వే , ఐవిఆర్ఎస్ సర్వే, రెవిన్యూ సమస్యల పరిష్కారం, తదితర అంశాలపై రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమీషనర్ జి. జయలక్ష్మి మంగళవారం రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఆగష్టు నెలలో 26 గ్రామాలలో 14 వేల 153 మంది రైతులకు



పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకుసంబంధించి ఈ-కెవైసి పూర్తి చేస్తున్నామన్నారు. 22ఏ భూ సమస్యలకు సంబంధించి 410 దరఖాస్తులు అందాయని, వాటిలో 107 ఆమోదించమని, నిబంధనల మేరకు లేని 109 దరఖాస్తులను అందుకు గల కారణాలు తెలియజేస్తూ తిరస్కరించామన్నారు. మిగిలినవి నిర్ణీత సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రెవిన్యూ సేవలకు సంబంధించి ఐవిఆర్ఎస్ సర్వే లో జిల్లాలో 67. 8 శాతం, ప్రజల సంతృప్తి స్థాయిని సాధించామని, అదేవిధంగా ఎఫ్. లైన్ సర్వేలో 74 శాతం సాధించామని, ఇది మరింత మెరుగయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమీషనర్ జి. జయలక్ష్మి మాట్లాడుతూ 22ఏ భూ సమస్యలకు సంబంధించి అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆగష్టు నెలలో పంపిణీ చేయవలసిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ ఎం. శ్రీదేవి, నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, ఆర్డీఓలు లక్ష్మీప్రసన్న, రమణ, ప్రభృతులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆశ్రమంలో కూరగాయలు వితరణ

**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**

నూజివీడు పట్టణంలోని శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆశ్రమంలో తిరివీధి తిరుమల పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కూరగాయలు, న్యూట్రిషన్ ఫుడ్ పాకెట్స్ వితరణగా అందించారు. తిరివీధి లక్ష్మీ రామారావు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కూరగాయలు, పండ్లు, న్యూట్రిషన్ ఫుడ్ వితరణగా అందించారు. శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు పంద్రంగిసత్యనారాయణమూర్తి, బ్రహ్మచారి భాస్కరన్ జీ లు మాట్లాడుతూ తిరివీధి తిరుమల పుట్టినరోజు సందర్భంగా కూరగాయలు, పండ్లు, న్యూట్రిషన్ ఫుడ్ వితరణగా పెద్దలకు అందించడం అభినందనీయమన్నారు. తిరి వీధి లక్ష్మీ రామారావు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సందర్భాలలో ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ తిరివీధి కృష్ణ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. వేసవికాలంలో యాచకులు, నిరుపేదలకు పాదరక్షలు, పేదలకు అనేక సందర్భాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి కళ్ళజోళ్ళు, మందులు ఉచితంగా అందించడం, పేద విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు అందించిన తీరు నేటి యువతరానికి ఆదర్శనీయమన్నారు. తల్లిదండ్రుల పేరిట సేవా ట్రస్ట్ ఏర్పాటు చేసి కృష్ణ తన స్నేహితులు, సన్నిహితులు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో అనేక సందర్భాలలో శ్రీ రామకృష్ణ సేవా సమితికి కూరగాయలు



వితరణ చేస్తున్న విధానం ఎంతో ఆనందం కలిగిస్తుందన్నారు. వృత్తిపరంగాన్యాయవాదిగా కొనసాగుతున్న కృష్ణ తన తోటి మిత్రులకు అవగాహన కల్పిస్తూ, సేవా భావం వైపు మళ్లించి, శ్రీ రామకృష్ణ సేవా సమితిలో ఆశ్రయం పొంది నిత్యం అన్నదానంలో భోజనం స్వీకరిస్తున్న ఏ ఆసరా లేని పెద్దలను ఆదుకునే తీరు ముందు తరాలకుఆచరణీయమన్నారు. వారసత్వంగా వస్తున్న ఆస్తిని తీసుకుని కన్న తల్లిదండ్రులను రోడ్డుకు ఈడ్చుతున్న ప్రస్తుత తరుణంలో తల్లిదండ్రుల ఎడల భక్తి భావం కలిగిన యువ న్యాయవాది తిరివీధి కృష్ణ సేవలు ప్రశంసనీయమన్నారు. తల్లిదండ్రులమరణానంతరం వారి పేరిట తిరివీధి లక్ష్మీ రామారావు సేవా ట్రస్ట్ ఏర్పాటుచేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. తన వలే తన తనయుడు తిరివీధి తిరుమల కూడా సామాజిక సేవా కార్యక్రమాలలో ముందు ఉండడంహర్షణీయమన్నారు. నేడు తిరుమల పుట్టినరోజు సందర్భంగా స్నేహితుల మధ్య కాకుండా వేడుకను శ్రీ రామకృష్ణ సేవా సమితిలో నిర్వహించడమే కాక, తల్లిదండ్రుల సమానులైన పెద్దల నిత్యాన్నదానానికి కూరగాయలు, సాయంత్రం వేళ చిన్నారుల చదువు సంధ్యలకు సంబంధించి న్యూట్రిషన్ ఫుడ్ పాకెట్స్ అందించడం గొప్ప విషయంగా పేర్కొన్నారు. నేటి యువత ఇదే బాటను అనుసరించి సేవా మార్గాన్ని అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరివీధి లక్ష్మీ రామారావు సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరివీధి కృష్ణ, వారి తనయుడు తిరివీధి తిరుమల, ఓంకార్, హోమవరపు సోను, సేవా ట్రస్ట్ సభ్యులు, సన్నిహితులు, మిత్రులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాల సవరణపై సమన్వయ సమావేశం

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా గైర్హాజరు, నివాసం మారిన, మరణించిన ఓటర్ల వివరాల ఖరారు, ఓటరు జాబితా లోని లోపాల పరిశీలనపై మంగళవారం సాయంత్రం నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. నూజివీడు నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, సబ్ కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 70-నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొని ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను పారదర్శకంగా, కచ్చితత్వంతో పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

## నేటి నుండి తల్లికి వందనం పథకం ప్రారంభం

### 42.70 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10,120.78 కోట్లు.

### తొలి ఏడాదే సూపర్ సిక్స్ హామీ అమలు చేసిన కూటమి ప్రభుత్వం

### జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**



కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన 'తల్లికి వందనం' పథకాన్ని తొలి ఏడాదిలోనే అమలు చేస్తూ తల్లులకు అమూల్యమైన కానుక అంది స్తోందని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి పేర్కొన్నారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 22వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 42,70,802 మంది తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ. 10, 120.78 కోట్లను నేరుగా జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా 67,47,190 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుందని చెప్పారు. పిల్లల విద్య, సంరక్షణ బాధ్యతను ప్రభుత్వం తన బాధ్యతగా భావించి, జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో నేరు గా లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేసే విధంగా పారదర్శక వ్యవస్థను అమలు చేయడం కూటమి ప్రభుత్వ మానవీయ దృక్పథానికి నిదర్శనమని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని 17 వేల మంది అంగన్‌వాడీ కార్యకర్తల పిల్లలకు కూడా 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేయడం ప్రభుత్వ పెద్ద మనసుకు నిదర్శనమని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థుల సంక్షేమం కోసం సంవత్సరానికి సుమారు రూ. 5,540 కోట్లు మాత్రమే ఖర్చు చేయగా, కూటమి ప్రభుత్వం ఈ ఏడాది ఏకంగా రూ. 10,120.78 కోట్లు కేటాయిం చడం ద్వారా విద్యా సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చిందని ముత్యాల బాబ్జి పేర్కొన్నారు. తల్లులు, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ నిర్ణయాలు రాష్ట్ర విద్యా రంగంలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుడుతున్నాయని ఆయన అన్నారు.

## పెద్దమట్టపల్లి, సోములగూడెం గ్రామాల్లో డాక్టర్లను ఏర్పాటు చేయాలి

**ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.**



వరదల సమయంలో ఏజెన్సీ ప్రాంతాల్లోనీ గిరిజనులు వైద్య సౌకర్యం అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని, కనుక పెద్దమట్టపల్లి, సోములగూడెం గ్రామాల్లో ప్రత్యేక డాక్టర్లను అధికారులు ఏర్పాటు చేయాలని గిరిజన సంఘం నాయకుడు, ఎంపీటీసీ పూణెం ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. రేఖపల్లి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరం వద్ద మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులతో మంగళవారం వరద సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమీక్షా సమావేశంలో పూనెం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ పెద్దమట్టపల్లి సెంటర్‌లో వెంటనే డాక్టర్‌ను నియమించాలనీ, వరద ప్రభావిత ప్రాంతమైన పెద్దమట్టపల్లి సెంటర్‌లో ప్రజలు అత్యవసర వైద్యం కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, వెంటనే ఇక్కడ ప్రత్యేకంగా ఒక డాక్టర్‌ను అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. సోములగూడెం గ్రామానికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయే ప్రమాదం ఉన్నందున, అక్కడ కూడా తక్షణమే మరో డాక్టర్‌ను కేటాయించి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని పట్టుబట్టారు. వరద సమయంలో గంటల తరబడి విద్యుత్ కోతలు విధించడం వల్ల ప్రజలు చీకట్లో మగ్గుతున్నారని, ఈ పరిస్థితుల్లో పాములు, కీటకాల బారిన పడే ప్రమాదం ఉందని, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, విద్యుత్ శాఖ అధికారులను కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని, ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే బాధితులతో కలిసి ఆందోళన బాట పడతామని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ కారం లక్ష్మి, జెడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి, తాసిల్దార్ సరస్వతి, వివిధ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిరంకుశ దాడిని దేశ ప్రజలంతా ఖండించాలి

**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**

వరుసగా జరుగుతున్న నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, అవినీతి, అక్రమాలకు కేంద్రంగా మారిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ)ను రద్దు చేసి పారదర్శకమైన పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎం. సాయి కుమార్ ఏఐఎస్ఎఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎన్. నాగభూషణం ఏఐఎస్ఎఫ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డిమాండ్ చేసారు.మంగళవారం నూజివీడు లో ఉన్న చిన్న గాంధీ బొమ్మ సర్కిల్ లో జరిగిన ఏఐఎస్ఎఫ్ నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా నెల రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, యువత, ప్రజాస్వామ్య శక్తులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంతదురదృష్టకరమన్నారు. దేశ అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ ఇంజనీర్, పర్యావరణవేత్త సోను వాంగ్చుక్ ఇరవై రోజులుగా ప్రాణాలను పణంగా పెట్టి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కనీస మానవత్వం కూడా చూపకపోవడం అమానుషమన్నారు.

విద్యార్థుల "చలో పార్లమెంట్" కార్యక్రమంలో లక్షలాది మంది యువత శాంతియుతంగా పాల్గొంటే, వారిని చర్చలకు ఆహ్వానించాల్సిన ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పి లాఠీలతో విచక్షణారహితంగా కొట్టించడం, విద్యార్థినులని కూడా చూడకుండా ఈడ్చిపారేయడం, గొంతులు నొక్కడం, నేలకేసి పడేయడం, పిడిగుద్దులతో, బూట్లతో, బలవంతంగా దాడులు చేయించడం ప్రజాస్వామ్య భారతదేశంలో అత్యంత సిగ్గుచేటు ఘటన అని తీవ్రంగా ఖండించారు.ఢిల్లీలో లాఠీచార్జ్‌లో పాల్గొన్నది




పోలీసులు అనే పేరుతో ఉన్న చట్ట పరిరక్షకులా? లేక అధికార పార్టీకి సేవ చేసే రౌడీ మూకలా? ఆర్ఎస్ఎస్ కార్యకర్తలా? అనే ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.విద్యను హక్కుగా కాకుండా కార్పొరేట్ వ్యాపారంగా మార్చిన విధానాలే నేటి నీట్ కుంభకోణాలకు మూల కారణమని ఆయన విమర్శించారు. ప్రభుత్వ విద్యను బలహీనపరిచి, కార్పొరేట్ విద్యాసంస్థలు, వేల కోట్ల రూపాయల కోచింగ్ సెంటర్ల వ్యాపారాన్ని ప్రోత్సహిస్తూ విద్యార్థులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని అన్నారు. కోచింగ్ మాఫియా, కార్పొరేట్ విద్యా వ్యాపారులు, పరీక్షల నిర్వహణలో ఉన్న అవినీతి వలయాలు కోట్ల రూపాయలు దోచుకుంటుంటే, వాటిని అరికట్టాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషించడం దారుణమన్నారు.

ప్రతి సంవత్సరం నీట్ పరీక్షల పేరుతో పేద, మధ్యతరగతి కుటుంబాలు లక్షల రూపాయలు కోచింగ్ సెంటర్లకు చెల్లిస్తూ అప్పుల పాలవుతున్నా, పరీక్షల పారదర్శకతను కూడా ప్రభుత్వం హామీ ఇవ్వలేకపోవడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ప్రశ్నాపత్రాలు లీక్ అవుతున్నాయి, పరీక్షల విశ్వసనీయత దెబ్బతింటోంది, విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో కూడా బాధ్యత వహించకుండా పదవులకు అతుక్కుపోవడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనన్నారు.దేశ భవిష్యత్తు అయిన విద్యార్థులను లాఠీలతో అణచివేయవచ్చని మోడీ ప్రభుత్వం భావిస్తే అది పెద్ద పొరపాటు. అహంకారంతో, అంధభక్తితో నడుస్తున్న అధికారాన్ని ప్రశ్నించే జెన్-జీ యువత తిరుగుబాటు ప్రారంభానికి "చలో పార్లమెంట్" కార్యక్రమమే నాంది పలికింది. ప్రజల ఆవేదనను లాఠీలతో అణచివేయడం ఏ ప్రభుత్వానికీ శాశ్వతంగా సాధ్యం కాదు.నీట్ పరీక్షలలో జరిగిన అక్రమాలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరపాలి. ఎన్‌టిఏను రద్దు చేసి పారదర్శకమైన జాతీయ పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి. విద్యను కార్పొరేట్ దోపిడీ నుండి కాపాడి, ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించే ప్రజానుకూల విద్యా విధానాన్ని అమలు చేయాలి.ఈ డిమాండ్లు నెరవేరే వరకు సిపిఐ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువత, ప్రజాస్వామ్య శక్తులతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని గాలి చంద్ర హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డి. శివకుమార్ ఏఎస్ఎఫ్, ఏలూరు జిల్లా అధ్యక్షులుఏఐఎస్ఎఫ్ నాయకులు చంటి , మూర్తి, అజయ్, నవీన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రామవరం బాధితులకు తక్షణమే
# పోలవరం రీ-సర్వే నిర్వహించాలి



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

మండలంలోని రామవరం గ్రామానికి చెందిన 104 గిరిజన, కుటుంబాలను ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ఏకపక్షంగా ఆర్ అండ్ ఆర్ ముంపు జాబితా నుండి తొలగించడం దారుణం అని, భూసేకరణ చట్టం-2013, గిరిజన హక్కుల చట్టాలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరించారనీ, తక్షణమే రెవెన్యూ, పోలవరం అధికారులతో ఉమ్మడి రీ-సర్వే నిర్వహించి, బాధితులందరి పేర్లను జాబితాలో చేర్చాలనీ, మండల పరిషత్ అధ్యక్షురాలు కారం లక్ష్మి, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పూనెం ప్రదీప్, కారం సుందరయ్య, పులి బొజ్జి డిమాండ్ చేశారు. స్తానిక రేఖపల్లి వద్ద ఆదివాసి గిరిజన సంఘం నాయకులు విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ పోలవరం బహుళార్థసాధక ప్రాజెక్టు కోసం తమ సమస్తాన్ని త్యాగం చేసిన నిర్వాసితుల పట్ల ప్రభుత్వం, అధికారులు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర అన్యాయకరంగా ఉందని, ఈ నెల 24న ముఖ్యమంత్రి పోలవరం జిల్లా, రంపచోడవరం ప్రాంతానికి వస్తున్న సందర్భంగా, నిర్వాసితుల సుదీర్ఘకాల సమస్యలపై స్పష్టమైన ప్రకటన చేయాలని, పరిష్కార మార్గాలు చూపాలని వారు డిమాండ్ చేశారు. ప్రధానంగా చింతరేగుపల్లి రెవెన్యూ పరిధిలోని (41 కాంటూర్) సున్నంవారిగూడెం, పెద్దమట్టపల్లి, గుర్రంపేట, ఉమ్మడివరం గ్రామాలకు చెందిన గిరిజన రైతుల సాగు భూములకు న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలి. భూములు కోల్పోతున్న ప్రతి గిరిజన రైతుకూ చట్ట ప్రకారం పరిహారం, పునరావాసం అందించాలనీ, 41, 45 కాంటూర్ల పేరుతో నిర్వాసితులను విడదీసి ముంపు పరిహారం అందించడం సరికాదనీ, పునరావాస కాలనీల్లో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా విశ్వ కోయి (గొండి )బాషా దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

మండలంలోని చిన్న మట్టపల్లి పంచాయితీ గుండుగూడెం గ్రామంలో ఆదివాసి నాయకులు నాయకులు పిట్ట రామారావు, కోటం జయరాజు ఆద్వర్యంలో మంగళవారం ఘనంగా విశ్వ కోయి (గొండి )బాషా దినోత్సవంను జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 21న విశ్వ కోయి (గొండి )బాషా దినోత్సవం జరుపుకుంటున్నామని, మన మాతృభాష మన గుర్తింపు మన సంస్కృతి సాంప్రదాయాలు మరువరాదని, తోటి ఆదివాసి లందరికీ విశ్వ కోయ (గోండి) భాష దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తున్నామనీ అన్నారు. ఈ కార్యక్రమం పిసా కమిటి సభ్యులు పాయం సత్యనారాయణ, సవలం దుర్గప్రసాద్, పిట్ట శంకర్, సోడి రవి, కోటం పాండురాజు, సోడి పిట్ట, శోభన్ బాబు, పి శంకర్, కట్టం వినోద్ కుమార్, సోడి విజయకుమార్, సోడి రాముడు, సోడి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో మంత్రి సుభాష్చే ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభం.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలో ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని స్త్రీ శక్తి భవనంలో ఉచిత టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంబాబు, ఎల్ డి ఎం కేశవ వర్మ, ఆర్ ఎస్ ఈ టి ఐ డైరెక్టర్ రమణ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని, వారికి నైపుణ్యాభివృద్ధి ద్వారా స్థిరమైన ఆదాయ వనరులు కల్పించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ సహకారంతో నిర్వహించే ఈ శిక్షణలో ఆధునిక టైలరింగ్ మెళకువలు, కుట్టు యంత్రాల వినియోగం, దుస్తుల తయారీ విధానాలు, స్వయం ఉపాధి అవకాశాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తారని మంత్రి వెల్లడించారు. వృత్తి నైపుణ్య శిక్షణ తీసుకున్న వారికి బ్యాంకు రుణాలు అందించి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పనిచేస్తున్నామన్నారు. అనంతరం మహిళలకు అవసరమైన కిట్లు మంత్రి సుభాష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, కూటమి పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# టి. మామిడాడలో విలేజ్ హెల్త్ క్లినిక్‌కు మంత్రి సుభాష్ శంకుస్థాపన



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.



కాజులూరు మండలం టి.మామిడాడ గ్రామంలో రూ.36 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ భవనానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖం లు శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్య రంగాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. టి.మామిడాడలో నిర్మించనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా గ్రామ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు, తల్లి-శిశు సంక్షేమ సేవలు, వ్యాధి నిరోధక కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అందుబాటులోకి వస్తాయని మంత్రి అన్నారు. ఈకార్యక్రమంలో కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న, కోలంక, జగన్నాధగిరి ,పెనుమమళ్ళ , ఆర్యావటం, సొసైటీల అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, కొండమూరి సత్యనారాయణ, కోట తాతబ్బాయి, కొల్లు వెంకటేశ్వరావు,ఏంపి టి సి గొల్లపల్లి సింహాద్రి, కూటమి నాయకులు వెలుగుబంట్ల శ్రీరామచంద్రమూర్తి,వైద్య శాఖ అధికారులు, స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 10 పరీక్షల్లో జిల్లా టాపర్ కు షైనింగ్ స్టార్ అవార్డు

ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.

మండలంలోని ధర్మతాళ్లగూడెం గ్రామానికి చెందిన ఒక గిరిజన విద్యార్థిని పెనుబల్లి లాస్య ప్రియ మాధురి, పదోతరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో, ఈ ఘనతకు గుర్తింపుగా షైనింగ్ స్టార్ అవార్డును రంపచోడవరం వద్ద మంగళవారం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ లు లాస్యప్రియ మాధురిని అభినందించి, వారి చేతుల మీదుగా అవార్డును అందించారు. జిల్లా టాపర్ గా నిలిచిన ఈ విద్యార్థిని కూనవరం మండలం,



కొత్తులుగుట్ట ఏపీ టీడబ్ల్యూ ఆర్ జెసి నందు చదువుతున్న లాస్యప్రియ మాధురి పది పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను, 561 మార్కులు సాధించి, పోలవరం జిల్లాలో ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్ నుండి జిల్లా టాపర్ గా నిలిచింది. ఒక గిరిజన విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనబరచడం అందరికీ ఆదర్శనీయం, విద్యార్థిని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని, గ్రామ ప్రజలు, మండల ప్రజలు ఆకాంక్షించారు.

## హామీలు అమలులో కూటమి ప్రభుత్వం విఫలం
### -ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి-పులివెందుల

రాష్ట్రంలో వర్షాలు లేక బోర్లలో నీళ్ల అడుగంటుతున్నాయని, కాలవలకు వెంటనే నీళ్ల వదిలి రైతులను ఆదుకోవాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన నివాస ప్రాంగణంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గిట్టుబాటు ధరలు లేక రైతులు కుప్పకూలుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ భృతి కోసం యువత ఎదురుచూస్తున్నారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం లేదు. అన్నదాత ఆర్తనాదాలు పెరిగాయి,వర్షాలు లేక బోర్లు ఎండిపోతున్నాయి. వెంటనే కాలవలకు నీరు వదలాలి, నిరుద్యోగ భృతి అమలు కావడం లేదు, అధికారంలోకి వచ్చి 23 నెలలు అయినా సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన నడుస్తున్నాయిప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పులివెందుల నియోజకవర్గం, ఇతర ప్రాంతాల ప్రజలు అవినాష్ రెడ్డిని కలిసి వినతి పత్రాలు అందజేశారు. కొంతమంది సమస్యలను నేరుగా వివరించారు. వారి సమస్యలను సావధానంగా విన్న ఆయన, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మరికొన్ని సమస్యలపై వెంటనే అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

### మెరిసిన షైనింగ్ స్టార్స్ .
# ఇంటర్ లో రాణించిన విద్యార్థులకు అవార్డులు

- కలెక్టర్ చేత్తులు మీదగా 20వేల రూపాయలు తోపాటు ప్రశంస పత్రం
- అనంతరం కలెక్టర్ తో కలిసి భోజనం
- విద్యార్థులును అభినందించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని ఇంటర్ లో ప్రతిభ చాటిన ముగ్గురు విద్యార్థినిలకు షైనింగ్ స్టార్ అవార్డు వరించింది రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ అవార్డులో మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదివిన షేక్ యశ్విన్ జక్కుల సౌమ్య విద్యార్థినిలకు కోతుల గుట్టలో నీ ఏపీఆర్ పాఠశాలలో చదివిన బండారు వర్షితకు ఈ వార్డు వరించింది మంగళవారం రంపచోడవరంలో కలెక్టర్ కె దినేష్ కుమార్ చేతుల మీదగా ఈ అవార్డు అందుకున్నారు వీరికి 20వేల రూపాయలతో పాటు ప్రశంస పత్రం అందజేశారు అవార్డు ల అనంతరం జిల్లాలో అవార్డులు అందుకున్న 17 మందితో కలిసి కలెక్టర్ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి భోజనం చేశారు

**నిరుపేద కుటుంబం నుండి.....**

మండలంలోని పోచవరం కాలనీకి చెందిన షేక్ యశ్విన్ నిరుపేద కుటుంబంలో పుట్టిన చదువులో మాత్రం ఏ మాత్రం తీసిపోలేదు



చదువులో రాణించడానికి పేదరికం ఏమాత్రం అడ్డు రాదని యస్విన్ నిరూపించింది మొదటినుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఇంటర్ సైతం కూనవరం మండలంలోని టేకులబోరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివింది తండ్రి రసూల్ తల్లి బీబీ జానీ గురువుల ప్రోత్సాహంతో తాను ఈ మార్కులు సాధించానని భవిష్యత్తులో చదువులో రాణించి మంచి ఉద్యోగం కలెక్టర్ చేతులు మీదగా అవార్డు తీసుకోవటమే కాకుండా ఆయనతో భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపింది

# జిఎస్ రావుకి ఘన నివాళి

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షులు, కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే దివంగత జీ.యస్. రావుకి మంగళవారం పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన స్వగ్రామమైన తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో జిఎస్ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన తనయులు, మాజీ ఎమ్మెల్యే జి. శ్రీనివాస నాయుడుని, జి. శ్రీతారాని మనవడు జి. వరుణ్ సాయిని పరామర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్య క్షులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ రాష్ట్ర మాజీ హోం మిస్టర్ తానేటి వనిత రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, మాజీ మంత్రి బెల్లంపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే లు తలారి వెంకటరావు, మల్లాది విష్ణు, విజయవాడ తూర్పు నియోజక వర్గ ఇన్చార్జ్ దేవినేని అవినాష్, రాజానగరం నియోజక వర్గ వైఎస్ ఆర్సిపి పరిశీలకులు తోట రామకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభి రామారావు



(అబ్బులు), తాళ్లపూడి మాజీ ఎంపీపీ కొమ్మిరెడ్డి పరశ రామారావు, ఇంటి వీర్రాజు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# డ్రగ్స్‌తో యువత భవిష్యత్తు నాశనం:ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి-పులివెందుల

మాదక ద్రవ్యాల వాడకంతో యువత భవిష్యత్తు చిత్తవుతోందని, వీటి నిర్మూలన కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం ఆయన నివాస ప్రాంగణంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు సహా సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబాలపై, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల నివారణకు విస్తృత ప్రచారం అవసరమని, యువతను సన్మార్గంలో నడిపించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.మాదక ద్రవ్యాల నిర్మూలనలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని పేర్కొంటూ, ఈ దిశగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మగపల్లె బాబు రెడ్డి,మాజీ చైర్మన్ చిన్నప్ప, మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, కడియాల లక్ష్మినారాయణ, మాజీ చైర్మన్ రసూల్,మాజీ కౌన్సిలర్లు రాజశేఖర్ రెడ్డి, ఖాదర్ బాషా, పురుషోత్తం, జయరాములు,



స్నేహిత అమృత హస్తం సేవాసమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

# వరద సమీక్ష సమావేశమా లేదా సర్వసభ్య సమావేశమా.

### అధికారులు తప్ప ప్రజల వరదలకు సమావేశానికి హాజరు కాలేదు.

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వరద సమీక్షా సమావేశం జరుగుతుందని సోషల్ మీడియా ద్వారా అందరికీ తెలియజేయడం జరిగింది కానీ సమావేశానికి అధికారులు తప్ప ప్రజలు సరిగ్గా స్పందించలేదు రాజకీయ నాయకులు మాత్రం స్పందించడంతో తాసిల్దార్ ధర్మేంద్ర అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది సమావేశం జరుగుతున్న తీరును చూసి అది సర్వసభ్య సమావేశమా లేదా వరద సమీక్ష సమావేశం చాలామంది అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రజలకు అర్థం కాక ఇబ్బందులకు గురయ్యారు అధికారులతో వారి పరిధిలో ఎటువంటి సమస్యలు ఉన్నాయి వాటిని ఎలా సమస్యలు పరిష్కరించాలి ప్రజలు రాజకీయ నాయకులు జోక్యం చేసుకొని వరదలపై సమీక్ష నిర్వహించండి అని తెలియజేయడంతో అందులో సిపిఎం నాయకులు మాట్లాడుతూ వరద ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు మండలంలో వరదల నేపథ్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఏడాది వరదల కారణంగా మండలంలోని పలు గ్రామాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు.వరదల సమయంలో రహదారులు తెగిపోవడం, విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోవడం, రాకపోకలు స్తంభించడం వల్ల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. గతంలో వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలకు ఇప్పటికీ పూర్తి స్థాయిలో నష్టపరిహారం



అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యలను పలుమార్లు జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు శాశ్వత పరిష్కారం లభిం చలేదన్నారు. ఇప్పటికే ముగ్గురు కలెక్టర్లు మారినా ప్రజల సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వరద ముంపు ప్రాంతాల్లో శాశ్వత రహదారుల నిర్మాణం, విద్యుత్ వ్యవస్థ బలోపేతం, వరద నష్టపరిహారం చెల్లింపు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలని మేకల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.అలాగే చిన్నఆర్కూర్ నుండి బొజ్జరాయి గూడెం వరకు ఆర్ అండ్ బీ రోడ్డు మీదుగా విద్యుత్ అందించాలని అన్నారు. అలాగే బురదగూడెం నుండి తుమ్మల వరకు రహదారి నిర్మించాలని అన్నారు. వరదల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దీర్ఘకాలిక ప్రణాళికతో చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ వైస్ ఎంపీపీ బండారు సాంబు. టిడిపి మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు, పోడియం అప్పారావు, జనసేన మండల అధ్యక్షుడు నరేంద్ర, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీమంతుల వెంకటరమణ, సిపిఐ మండల అధ్యక్షుడు లంబు శ్రీను, బిజెపి నాయకులు పాయం వెంకయ్య సంబంధిత శాఖ అధికారులు వరద బాధితులు పాల్గొన్నారు.